Standard - 11 ఫాఠము - 1

# బలులు

**I.** **<u>ముఖ్యమైన వాక్యములు</u>**:

**<u>హెబ్రీయులకు 9:14</u> :-** నిత్యుడగు ఆత్మ ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనసాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.

**<u>హెబ్రీయులకు 13:15</u>:-** కాబట్టి ఆయన ద్వారా మనము ఎల్లపుడు దేవునికి స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించిదము.,

**II.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. పాత నిబంధన కాలములో బలులు దేనికి అర్పించబడెను ?

   1. పాత నిబంధన కాలములో బలులు మూలముగానే మనుష్యుడు దేవునిని సమీపించగలవాడై యుండెను.

   2. బలులు దేవునికిని మనుష్యునికిని మధ్య సమాధానమును తీసికొనివచ్చెను.

2. పాత నిబంధనలో అర్పించబడిన బలులు దేనికి ఛాయగా ఉన్నది ? వాక్యాధారమిమ్ము ?

   పాత నిబంధనలో అర్పించబడిన బలులు క్రొత్త నిబంధన అనుభవములకు ఛాయగా ఉన్నది [హెబ్రీ10:1]

3. బలియొక్క మనస్సు మొదట ఎవరిలో కనబడెను ? దాని కొరకు దేవుడు ఏమిచేసెను ?

   బలియొక్క మనస్సు మొదట దేవవునిలోనే కనబడెను. దానికొరకు దేవుడు త్రిత్వదేవుడుగా తన్నుతానే బయలుపరచుకొనెను.

4. తన్నుతానే మొదటిగా బలిగా అర్పించుకొనినది ఎవరు ?

   నిత్యుడగు ఆత్మ ద్వారా కుమారుడైన యేసుక్రీస్తు తన్నుతానే దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనెను [హెబ్రీ 9:14]

5. జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొర్రెపిల్ల నిర్దోషినిగా అర్పింపబడి యాజకుడుగా క్రియచేసినవాడు ఎవరు ? వాక్యాధారమిమ్ము ?

   పరిశుద్ధాత్మ యాజకుడుగా క్రియచేసెను. .[హెబ్రీ 9:14]

6. బలిపీఠముయొక్క సేవయే ప్రత్యక్షపు గుడారముయుక్క ఇతర సేవ లన్నిటిలోను మొదటిదై

యున్నదని ఏ విధముగా తెలుసుకొనవచ్చును ? వాక్యాధారమిమ్ము? [లేక] ప్రత్యక్షపు గుడారములో ఇత్తడి బలిపీఠము ఎక్కడ ఉంచవలెనని దేవుడు ఆజ్ఞాపించెను ? ఎందుకు ?

దేవుడైన యెహోవా ప్రత్యక్షపు గుడారమునకు చెందిన నియమములను ఇచ్చినప్పుడు, ప్రత్యక్షపు గుడారపు మందిర ద్వారము ఎదుట అనగా బయటి ఆవరణములో, మొదటిగా ఇత్తడి బలిపీఠమును ఉంచవలెనై ఆజ్ఞాపించెను. [నిర్గమ 40:6]. ఇది బలిపీఠము యొక్క సేవయే ప్రత్యక్షపు గుడారముయొక్క ఇతర సేవలన్నిటిలోను మొదటిదైయున్నదని బయలుపరచుచున్నది.

7. పాత నిబంధన బలులు, క్రొత్త నిబంధనలోని ఏ రెండు అనుభవములకు ఛాయగా ఉన్నవి ?

పాత నిబంధన కాలములో అర్పింపబడుచు వచ్చిన బలులన్నియు:-

[i] మొదటిగా, దేవునితో సమాదానపరచుట కొరకు క్రీస్తు తన్ను తానే బలిగా అర్పించుకొనుటకు ఛాయగా ఉన్నది.

[ii] రెండవదిగా, క్రీస్తుయొక్క శరీరమైన సంఘము సంపూర్ణపరచబడుటకొరకు, అర్పింపబడవలసిన ఆత్మీయ బలులను అవి చూపుచున్నవి.

8. క్రీస్తుయొక్క సంపూర్ణతను పొందగోరు ప్రతి దేవుని బిడ్డయు ఏమి చేయవలెను ?

క్రీస్తుయొక్క సంపూర్ణతను పొందగోరు ప్రతి దేవుని బిడ్డయు తన్ను తానే బలిగా సమర్పించుకొనవలెను, అనగా, ఈ బలులు మూలముగా వెల్లడియగు అనుభవములు అతనిలో ఆత్మీయరీతిగా నెరవేర్చబడవలెను.

9. పాత నిబంధన కాలములో మొత్తము ఎన్ని బలులు అర్పింపబడెను ? అని ఏ విధముగా విభజింపబడెను?

పాత నిబంధన కాలములో **పది** బలులు చెల్లించబడెను. అవి **ఐదు** పెద్ద బలులు **ఐదు** చిన్న బలులుగా విభజింపబడెను.

10. ఐదు పెద్ద బలులు ఏవి ?

**1**. దహనబలి **2.** నైవేద్యము **3**. సమాదానబలి **4**. పాపపరిహారబలి **5.** అపరాధపరిహారార్థబలి

11. ఐదు చిన్న బలులు ఏవి ?

**1**. అల్లాడింపబడు అర్పణ **2**. ప్రతిష్టార్పణము **3**. పానీయార్పణము **4.** కృతజ్ఞతాబలి **5.** స్వేచ్ఛార్పణము

12. స్వేచ్ఛాపూర్వకముగాను హృదయపూర్వకముగాను అర్పింపబడవలసిన బలులు ఏవి ?

దహనబలి, నైవేద్యము, సమాదానబలి.

13. స్వేచ్ఛాపూర్వకముగాను హృదయపూర్వకముగాను అర్పించబడిన బలులు ఏ ఉద్ధేశముకొరకు అర్పించబడెను ?

కృతజ్ఞతాస్తుతులకొరకును, దేవుని ఘనపరచుటకొరకును అర్పింపబడెను.

14. పాపమునకు ప్రాయశ్చిత్తము చేయుటకొరకు ఖచ్చితముగా అర్పింపబడవలదసిన బలులు ఏవి ?

పాపపరిహారార్ధబలియు. అపరాధపరిహారార్ధబలి.

15. అతి పరిశుద్ధమైన బలులు ఏవి ?

నైవేద్యబలి, పాపపరిహారార్ధబలి, అపరాధపరిహారార్ధబలి [లేవి 6:14,17]

16. అల్లాడింపబడు అర్పణముయొక్క ఆత్మీయ అర్ధమేమి ?

ఇది, పరిశుద్ధుల మానవాళియొక్క రక్షణకొరకు తమ్మును అప్పగించుకొనుటను చూపుచున్నది, [మార్కు 16:15; అపొ 1:8]

17. ప్రతిష్టార్పణముయొక్క ఆత్మీయ అర్ధమేమి ?

ఇది, పరిశుద్ధులు ప్రభువునకు తమ్మును సమర్పించుకొనుటను చూపుచున్నది. [II తిమోతి 1:12]

18. పానీయార్పణముయొక్క ఆత్మీయ అర్ధమేమి ?

ఇది, పరిశుద్ధుల సేవలో తమ ప్రాణములను ధారపోయుటను చూపుచున్నది. [ఫిలి 2:17;మత్త16:25]

19. కృతజ్ఞతాబలియొక్క ఆత్మీయ భావమును వ్రాయుము ?

ఇది, పరిశుద్ధులు దేవుడు చేసిన మేలులన్నిటిని జ్ఞాపకము చేసుకొని కృతజ్ఞగల హృదయముతో జీవించుటను చూపుచున్నది. [హెబ్రీ 13:15]

20. స్వేచ్ఛార్పణముయొక్క ఆత్మీయ భావమును వ్రాయుము ?

ఇది, దేవుని జనులు తమ హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము దేవునికి ఉత్సాహముగా అర్పణలు అర్పించుటను చూపుచున్నది. [II కొరిధీ 9:7]

21. పరిశుద్ధుల మానవాళియొక్క రక్షణకొరకు తమ్మును అప్పగించుకొని జీవించుటకు ఛాయగా చెప్పబడు అర్పణ ఏది ? వాక్యాధారమిమ్ము ?

అల్లాడింపబడు అర్పణ [లేవీయ 8:29]

22. పరిశుద్ధులు ప్రభువునకు తమ్మును సమర్పించుకొనుటకు ఛాయగా చెప్పబడిన అర్పణ

ఏది ? వాక్యాధారమిమ్ము ?

ప్రతిష్ఠార్పణము [లేవీయ 7:14]

23. పరిశుద్ధుల సేవలో తమ ప్రాణములను ధారపోయుటకు ఛాయగా ఎప్పబడిన అర్పణ ఏది ? వాక్యాధార మిమ్ము ?

పానీయార్పణము [నిర్గమ 29:40]

24. కృతజ్ఞగల హృదయముతో జీవించుటకు ఛాయగా చెప్పబడిన అర్పణ ఏది ? వాక్యాధారమిమ్ము ?

కృతజ్ఞతాబలి [లేవీయ 22:29]

25. దేవునికి ఉత్సాహముగా అర్పణలు అర్పించుటకు ఛాయగా చెప్పబడిన అర్పణ ఏది ? వాక్యాధారమిమ్ము ?

స్వేచ్ఛార్పణము [లేవీయ 7:16]

**III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము:</u>**

1. దేవుడు త్రిత్వదేవుడుగా తన్నుతానే బయలుపరచుటకుగల ఉద్దేశమేమి ?

బలియొక్క మనస్సు మొదట దేవునిలోనే కనబడెను. దానికొరకు దేవుడు త్రిత్వదేవుడుగా తన్నుతానే బయలుపరచుకొనెను. ఏలాగనగా, బలి అర్పింపబడుట అని చెప్పబడినప్పుడు, బలి అర్పించువాడు, బలి వస్తువులు, బలి అంగీకరించువారు కావలెను. అందుచేత తండ్రియైన దేవుడు బలి అర్పించువాడుగాను, యేసుక్రీస్తు బలి వస్తువుగాను నిత్యుడగు ఆత్మయైన పరిశుద్ధాత్మ బలిని అంగీకరించువారుగాను క్రియచేసిరి.

2. పస్కా గొర్రె పిల్లను గూర్చిన నియమమును ఇశ్రాయేలీయులకు దేవుడు ఎందుకు ఇచ్చెను ?

దేవుడు, తాను అబ్రాహాముతో చేసిన నిబంధన ప్రకారము వాగ్దానము చేయబడిన దేశమును అతని సంతానమునకు ఇచ్చుటకు సంకల్పించెను. అయితే వారు ఐగుప్తులో దాసులుగా ఉండిరి. వారిని విమోచించుటకొరకు ఒక బలి అవసరమై యుండెను. ఇందుకొరకు దేవుడు వారికి పస్కా గొర్రె పిల్లను గూర్చిన నియమము నిచ్చెను. ఈ బలి వలన, ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి విమోచింపబడిరి. [నిర్గమ 3:7,8; 12:43-51]

3. పాత నిబంధన కాలములో అర్పింపబడుచు వచ్చిన ఐదు పెద్ద బలులు ఏవి ? వాటిలో హృదయపూర్వకముగా అర్పింపబడు బలులు ఏవి ? ఖచ్చితముగా అర్పింపబడవలసిన బలులు ఏవి ? అతి పరిశుద్ధమైన బలులు ఏవి ?

పాత నిబంధన కాలములో ఐదు పెద్ద బలులు అర్పింపబడుచుండెను. అవేవనగా :-

1. దహనబలి [లేవీయ 1 ; 6:9-13] {

2. నైవేద్యము [లేవీయ 2; 6:14-23] { ఈ మూడు బలులు హృదయపూర్వకముగా

3. సమాదానబలి [లేవీయ అధ్యా. 3] { అర్పింపబడవలసిన బలులు

4. పాపపరిహారార్ధబలి [లేవీయ అధ్యా. 4] { ఈ రెండు బలులు ఖచ్చితముగా

5. అపరాదపరిహారార్ధబలి [లేవీయ అధ్యా. 5 ; 7:1-7] { అర్పింపబడవలసిన బలులు.

ఐదు పెద్ద బలులలో అతిపరిశుద్ధమైన బలులు మూడు కలవు.

1. నైవేద్యము [లేవీయ 2; 6:14-23]
2. పాపపరిహారార్ధబలి [లేవీయ అధ్యా. 4]
3. అపరాదపరిహారార్ధబలి [లేవీయ అధ్యా. 5 ; 7:1-7]

**IV. <u>వివరించి వ్రాయుము:</u>**

1. దేవుడు బలులను ఏర్పరచిన ఉద్ధేశమును తేటగా వ్రాయుము.

పాత నిబంధన కాలములో బలులు మూలముగానే మనుష్యుడు దేవునిని సమీపించగలవాడై యుండెను.బలులు దేవునికిని మనుష్యునికిని మధ్య సమాధానమును తీసికొనివచ్చెను. పాత నిబంధనలో అర్పించబడిన బలులు క్రొత్త నిబంధన అనుభవములకు ఛాయగా అర్పింపబడెను. [హెబ్రీ 10:1].

బలియొక్క మనస్సు మొదట దేవవునిలోనే కనబడెను.ఇందుకొరకు దేవుడు త్రిత్వదేవుడుగా తన్నుతానే బయలుపరచుకొనెను. జగదుత్పత్తి మొదలుకొని వధింపబడి యున్న గొర్రె పిల్ల [ప్రక. 13:8], నిత్యుడగు ఆత్మ ద్వారా [పరిశుద్ధాత్మ - యాజకుడు] తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనెను. [హెబ్రీ 9:14] .

దేవుడు, తాను అబ్రాహాముతో చేసిన నిబంధన ప్రకారము వాగ్ధానము చేయబడిన దేశమును అతని సంతానమునకు ఇచ్చుటకు సంకల్పించెను. అయితే వారు ఐగుప్తులో దాసులుగా ఉండిరి. వారిని విమోచించుటకొరకు ఒక బలి అవసరమై యుండెను. ఇందు కొరకు దేవుడు వారికి పస్కా గొర్రె పిల్లను గూర్చిన నియమము నిచ్చెను. ఈ బలి వలన, ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి విమోచింపబడిరి. [నిర్గమ 3:7,8; 12:43-51]

దేవుడైన యెహోవా ప్రత్యక్షపు గుడారమునకు చెందిన నియమములను ఇచ్చినప్పుడు, ప్రత్యక్షపు గుడారపు మందిర ద్వారము నెదుట అనగా బయటి ఆవరణ ములో, మొదటిగా ఇత్తడి బలిపీఠమును ఉంచవలెనని ఆజ్ఞాపించెను [నిర్గమ 40:6]. ఇది బలిపీఠముయొక్క సేవయే ప్రత్యక్షపు గుడారముయొక్క ఇతర సేవలన్నిటిలోను మొదటిదై యున్నదని బయలుపరచుచున్నది.

పాత నిబంధన కాలములో అర్పింపబడుచు వచ్చిన బలులన్నియు, మొదటిగా, మనుష్యుని దేవునితో సమాదాన పరచుటకొరకు క్రీస్తు తన్నుతానే బలిగా అర్పించుకొనుటకు ఛాయగా ఉన్నది. రెండవదిగా, క్రీస్తుయొక్క శరీరమైన సంఘము సంపూర్ణపరచబడుటకొరకు, అర్పింపబడవలసిన ఆత్మీయ బలులను అవి చూపుచున్నవి.

క్రీస్తుయొక్క సంపూర్ణతను పొందగోరు ప్రతి దేవుని బిడ్డయు తన్నుతానే బలిగా సమర్పించుకొనవలెను, అనగా, ఈ బలులు మూలముగా వెల్లడియగు అనుభవములు అతనిలో ఆత్మీయరీతిగా నెరవేర్చబడవలెను.

పాత నిబంధన కాలములో ఐదు పెద్ద బలులును ఐదు చిన్న బలులును అర్పింపబడుచు వచ్చెను.

2. ఐదు చిన్న బలులు ఏవి ? వాటియొక్క ఆత్మీయ అర్థములను వ్రాయుము.

పాత నిబంధన కాలములో ఐది చిన్న బలులు అర్పించుచువచ్చిరి. అవేవనగా :-

**1**. అల్లాడింపబడు అర్పణ **2**. ప్రతిష్టార్పణము **3**. పానీయార్పణము **4**. కృతజ్ఞతాబలి **5.** స్వేచ్ఛార్పణము.

1. **అల్లాడింపబడు అర్పణ** [లేవీయ 8:29] :- ఇది, పరిశుద్ధుల మానవాళియొక్క రక్షణకొరకు తమ్మును అప్పగించుకొనుటను చూపుచున్నది, [మార్కు 16:15; అపొ 1:8]
2. **ప్రతిష్టార్పణము** [లేవీయ 7:14]:- ఇది, పరిశుద్ధులు ప్రభువునకు తమ్మును సమర్పించుకొనుటను చూపుచున్నది. [II తిమోతి 1:12]
3. **పానీయార్పణము** [నిర్గమ 29:40]:- ఇది, పరిశుద్ధుల సేవలో తమ ప్రాణములను ధారపోయుటను చూపు చున్నది. [ఫిలి 2:17; మత్త 16:25]
4. **కృతజ్ఞతాబలి** [లేవీయ 22:29]:- ఇది, పరిశుద్ధులు దేవుడు చేసిన మేలులన్నిటిని జ్ఞాపకము చేసుకొని కృతజ్ఞగల హృదయముతో జీవించుటను చూపుచున్నది. [హెబ్రీ 13:15]

5. **స్వేచ్ఛార్పణము** [లేవీయ 7:16]:- ఇది, దేవుని జనులు తమ హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము దేవునికి ఉత్సాహముగా అర్పణలు అర్పించుటను చూపుచున్నది.[II కొరిం9:7]

- - - - -

Standard - 11 పాఠము - 2

# పస్కా గొర్రెపిల్ల

I. **ముఖ్యమైన వాక్యములు:**

**I కొరింథీ 5:7** :- మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై మీ పాతదైన పులిపిండిని తీసి పారవేయుడి. ఇంతేకాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను.

**I యోహాను 1:7-9 :-** అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనము వెలుగులో నడచినయెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును.

మనము పాపములేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము మరియు మనలో సత్యముండదు.

మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులునుగా చేయును.

II. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము:**

1. పస్కా గొర్రెపిల్ల వధింపబడుటకు కారణములు వ్రాయుము ?

[i] ఇశ్రాయేలీయుల తొలిపిల్లలందరిని సంహారములో నుండి కాపాడుటకొరకు; మరియు

[ii] ఇశ్రాయేలీయులందరును దాసత్వములో నుండి విడుదల చేయబడుటకొరకు.

2. పస్కాగా మనకొరకు బలిగా అర్పింపబడినవారు ఎవరు ? వాక్యాధారమిమ్ము ?

ప్రభువైన యేసు మన పస్కాగా మనకొరకు బలిగా అర్పింపబడెను. [I కొరింథీ 5:7]

3. పస్కాయైన యేసు మనకొరకు బలిగా అర్పింపబడినందున, మనము పొందు ఆత్మీయ మేలులు ఏవి ?

ప్రభువైన యేసు మన పస్కాగా మనకొరకు బలిగా అర్పింపబడెను. కాబట్టి, ఆయన బలిని మనము విశ్వసించి, మన పాపములను మనోదు:ఖముతో ఒప్పుకొనునప్పుడు మనము పాప క్షమాపణ పొందుచున్నాము. పాపమునుండియు పాపులలో నుండియు విడుదలయగుచున్నాము.

4. పస్కా గొర్రెపిల్ల వధింపబడిన మొదటి నెలలో సంభవించిన రెండు కార్యములు ఏవి ? అవి మనయొక్క ఆత్మీయ అనుభవములో దేనిని చూపుచున్నది ?

[i] వారు ఐగుప్తులోనుండి విడుదలచేయబడిరి, ఇది పాప క్షమాపణయైన రక్షణను

[ii] వారు కానానుకు బయలుదేరిరి, ఇది ఆత్మీయ ఎదుగుదలకు ప్రారంభమును చూపుచున్నది.

5. యూదులు ఎన్ని విధములైన కాలమాన పట్టికలను ఉపయోగించిరి ? అవి ఏవి ?

యూదులు రెండు విధములైన కాలమాన పట్టికలు ఉపయోగించిరి. అవేవనగా:-

[i] సాంఘీక సంబంధమైన కాలమాన పట్టిక

[ii] పునీత కాలమాన పట్టిక

6. సాంఘీక సంబంధమైన కాలమాన పట్టిక ఎప్పుడు ప్రారంభమగుచున్నది ? పునీత కాలమాన పట్టిక ఎప్పుడు ప్రారంభమగుచున్నది ?

[i] సాంఘీక సంబంధమైన సంవత్సరము ఎత్తానిం లేక టీష్రి నెలలో ప్రారంభమగుచున్నది.

[ii] ఇశ్రాయేలీయులు ఐగుప్తుయొక్క దాసత్వములోనుండి విడుదల పొందినప్పుడు వారి పునీత కాలమాన పట్టిక ప్రారంభమయ్యెను.

7. మొదటి నెల దానియొక్క ఆత్మీయ అర్ధమేమి ?

మొదటి నెల ఇశ్రాయేలీయుల పునీత సంవత్సరములో ప్రధమ నెల [నిర్గమ 12:2]. ప్రధమ నెలయైన ఇది మనయొక్క ఆత్మీయ అనుభవముల ప్రారంభమును చూపుచున్నది. అనగా, మనము యేసు ప్రభువును మన సొంత రక్షకుడుగా స్వీకరించు దినమును చూపుచున్నది.

8. మనయొక్క ఆత్మీయ జీవితను ఎప్పుడు ప్రారంభమగుచున్నది ? మన ఆత్మీయ ఎదుగుదల ఎప్పుడునుండి లెక్కింపబడుచున్నది ?

[i] మన ఆత్మీయ జీవితము రక్షణలో అనగా మనము యేసుప్రభువును సొంత రక్షకుడుగా స్వీకరించు దినమున ప్రారంభమగుచున్నది.

[ii] మనము రక్షింపబడు దినమునుండియు మన ఆత్మీయ ఎదుగుదల లెక్కింపబడుచున్నది.

9. పస్కాను ప్రతి సంవత్సరము ఆచరించుట దేనిని సూచించుచున్నది ?

పస్కాను ప్రతి సంవత్సరము ఆచరించుట అనగా, దేవుని సన్నిధిలో మన రక్షణ అనుభవమును జ్ఞాపకము చేసికొనుటను, దానిని నూతనపరచుకొనుటను సూచించు చున్నది. [నిర్గమ 12:14]

10. దశమి లేక పది అనునది దేనిని సూచించుచున్నది ? దాని సమాప్తియందు వచ్చినది ఎవరు ?

దశమి లేక పది అనునది ధర్మశాస్త్రమును సూచించుచున్నది. యేసు ఈ లోకమునకు వచ్చుట ధర్మశాస్త్రకాలముయొక్క సమాప్తిని గుర్తించుచున్నది.[రోమా 10:4].ఆయనే నిజమైన పస్కా గొర్రెపిల్ల [I కొరింథీ 5:7]

11. ధర్మశాస్త్ర కాలముయొక్క సమాప్తిని గుర్తించునది ఏది ?

యేసు ఈ లోకమునకు వచ్చుట ధర్మశాస్త్ర కాలముయొక్క సమాప్తిని గుర్తించుచున్నది. .[రోమా 10:4].

12. ధర్మశాస్త్ర మూలముగా దేనిని తెలుసుకొనుచున్నాము ? మనము ఎప్పుడు యేసుక్రీస్తును ఏర్పరచుకొనుచున్నాము ?

ధర్మశాస్త్రమువలననే పాపమనగా ఎట్టిదో మనము తెలుసుకొనుచున్నాము [రోమా 7:7-9]. దేవుని వాక్యముద్వారా మనము పాపులమని గ్రహింపజేయబడునప్పుడు, పాపములనుండి విడుదల పొందవలెనను మూలుగు మనలో ఏర్పడుచున్నది. అప్పుడే మనము ప్రభువైన యేసుక్రీస్తును ఏర్పరచుకొనుచున్నాము. అనగా ఆయనను మన రక్షకునుగా స్వీకరించుచున్నాము.

13. నిర్గమ 12:3 లో చెప్పబడిన ఇంల్లు అనగా ఏమి ? దాని ఆత్మీయ అర్థమేమి ?

ఇల్లు అనునది మన శరీరమును లేక ఒక వ్యక్తిని చూపుచున్నది [II కొరింథీ 5:1].

14. ప్రతి ఇంటికిని ఒక గొర్రెపిల్ల దాని ఆత్మీయ అర్థమేమి ?

రక్షణ అనునది ప్రతి యొక్కరును వ్యక్తిగతముగా పొందవలసిన అనుభవమై యున్నది [యోహా 1:12,13]. ప్రతిమనుష్యునికొరకును, ప్రతి మనుష్యునియొక్క గత రక్షణకొరకును క్రీస్తు మరణమును రుచిచూచెను [హెబ్రీ 2:9].

15. పస్కా గొర్రెపిల్ల ఎటువంటి గుణములు గలదిగా యుండవలెను ?

పస్కా గొర్రెపిల్ల నిర్దోషమైన యేడాది మగపిల్లను గొర్రెలలోనుండియైనను మేకలలోనుండియైనను తీసికొనవలెను. [నిర్గమ 12:6]

16. పస్కా గొర్రెపిల్ల మగదిగా ఉండవలెను. దాని ఆత్మీయ అర్థమేమి ? దానిని క్రొత్తనిబంధన పస్కాయైన యేసుక్రీస్తుతో ఏ విధముగా పోల్చుదువు ?

మగది అనునది జయజీవితమును చూపుచున్నది. ప్రభువైన యేసుక్రీస్తు లోకము, శరీరము, అహము, పాపము, సాతాను వీటన్నిటిని జయించెను. ఆయన జయించి తన తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము మనమును జయించి ఆయనతో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండవలెనని వాంఛించు చున్నాడు [ప్రక 3:21]

17. పస్కా గొర్రెపిల్ల యేడాది [ఒక్క సంవత్సరము] గలది - దీని ఆత్మీయ అర్థమేమి ?

యేడాది అనునది కళంకములేని స్వభావమును చూపుచున్నది. మన పస్కా గొర్రెపిల్లయైన యేసు కళంకము లేనివాడుగా యుండెను. ఒక చిన్నబిడ్డ పాపము యెరుగని విధముగా, కీడు విషయమై మనము శిశువులముగా ఉండవలెనని దేవుని వాక్యము మనలను హెచ్చరించుచున్నది. దుష్టత్వము విషయములో మనము శిశువులముగా యుండవలెను. [I కొరిధీ 14:20]

18. పస్కా గొర్రెపిల్ల ఎప్పుడు ఏర్పరచుకొనవలెను ? ఎన్ని దినములవరకు ఉంచబడవలెను ?

[i] మొదటి నెల పదియవ దినమిన ఏర్పరచుకొనవలెను.

[ii] పదునాలుగవ దినము వరకు నాలుగు దినములు ఉంచబడవలెను [నిర్గమ 12:7]

19. పస్కా గొర్రెపిల్లయొక్క మాంసము ఉదయకాలమువరకు దానిలోనిదేదియు మిగిలింపకూడదు - ఆత్మీయ అర్థము వ్రాయుము.

సత్యమును గూర్చి [వేకువ వెలుగు] అనుభవజ్ఞానమును పొందిన తరువాత, ఏ పాపమునైనను ఒప్పుకొనకుండ మనము విడిపెట్టకూడదు. సంపూర్ణముగా యేసు రక్తమువలన కడుగబడి, ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడుచుటకు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టవలెను [సామె 28:13; I యోహాను 1:7-9].

III. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. "పస్కా గొర్రెపిల్ల నిర్దోషమైనది. మన పస్కాయైన యేసు కళంకములేనివాడు" అనునది వాక్యాధారముతో ఋజువు పరచుము ?

1. యేసు నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్లగా యుండెను. [I పేతురు 1:19]
2. ఆయన జననము పరిశుద్ధమైనది [లూకా 1:35].
3. ఆయన పాపము చేయలేదు [I పేతురు 2:22]
4. ఆయన పాపమెరుగనివాడు [II కొరింథీ 5:21]
5. ఆయనయందు పాపమేమియు లేదు [I యోహాను 3:5]

2. పస్కా గొర్రెపిల్లను ఎన్నుకొనిన తరువాత నాలుగు దినములు ఉంచి వధింపబడవలెను - ఆత్మీయ అర్థము వ్రాయుము ?

1. వధింపబడుటకు ఏర్పరచబడిన పస్కా గొర్రెపిల్ల నాలుగు దినములు ఉంచబడుటకు గల కారణము - మొదటిగా ఆ పస్కా గొర్రెపిల్ల నిర్దోషమైనదని ఆ దినములందు శోధించి ఋజువుపరచుటకు ఈ విధముగా చేయబడెను

దీనికి ఛాయగా మన పస్కా గొర్రెపిల్లయైన యేసు యొక్క జీవితమును శత్రువులు నాలుగు సంవత్సరములు గూఢముగా పరిశోధించిరి. ఇది ఆయనయొక్క పరిశుద్ధతను ఋజువుపరచు శోధనగా యుండెను. [లూకా 11:53,54; యోహాను 8:46; 18: 37,38].

2. రెండవదిగా నాలుగు దినములు అనునది అజ్ఞానకాలము, మనస్సాక్షి కాలము., ధర్మశాస్త్రకాలము, కృపాకాలము అను మానవ జాతియొక్క నాలుగు కాలములను కూడ చూపుచున్నది. యేసు ఈ నాలుగు కాలములకును చెందిన మానవజాతికొరకు వధింపబడెను అనునది ఆత్మీయఅర్థము.

3. పస్కా గొర్రెపిల్ల సాయంకాలమందు చంపుట [లేక] వధింపబడుట ఆత్మీయ అర్థమేమి ?

సాయంకాలము అనునది ఒక పగటి కాలముయొక్క అంతమును చూపుచున్నది. గొర్రెపిల్ల సాయంకాలమందు చంపబడెను. క్రీస్తు ఈ కడవరి కాలమందు శరీరధారిగా ప్రత్యక్షమై, వదింపబడుటను ఇది సూచించుచున్నది [I పేతురు 1:21,22; ప్రక 5:9,10]. సాయంకాలమనునది, ఒక దినమంతయు మనము ప్రయాసపడి పనిచేసి తరువాత విశ్రాంతిపొందు సమయమును కూడ చూపుచున్నది. [పాపముయొక్క కాడి క్రింద]

ప్రయాసపడి భారము మోసి అలసిపోయిన మనము క్రీస్తుయొక్క మరణమును విశ్వసించుటవలన ఒక విశ్రాంతిలోనికి ప్రవేశించుచున్నాము.

4. రక్తమును చల్లుట - వివరించి వ్రాయుము. [లేక] పస్కా గొర్రెపిల్లయొక్క రక్తము ఎక్కడ చల్లవలెను ? దాని ఆత్మీయ అర్ధమును వాక్యాధారముతో వ్రాయుము.

ఇండ్ల ద్వారబంధపు రెండు నిలువు కమ్ములమీదను, పై కమ్మిమీదను రక్తము చల్లుట [నిర్గమ 12:22] అనునది, మన హృదయములు యేసుక్రీస్తుయొక్క రక్తమువలన పవిత్రబడుటను చూపుచున్నది [హెబ్రీ 9:14; 10:19-22]. రక్తము ప్రోక్షింపబడిన యిండ్లలోనికి సంహారకుడు ప్రవేశించుట లేదు అనునది, పాప క్షమాపణ పొందిన వారికి ఆ పాపము నిమిత్తము శిక్ష లేదనుటను చూపుచున్నది.

**IV. <u>వివరముగాను తేటగాను వాక్యాధారముతో జవాబు వ్రాయుము</u>:**

1. పస్కా గొర్రెపిల్ల ఎన్నుకొనవలసిన విధమును దాని ఆత్మీయ అర్ధమును వాక్యాధారముతో వివరించుము.

**<u>గొర్రెపిల్లను ఎన్నుకొనవలసిన విధము</u>** :

[a] సంవత్సరమునకు మొదటి నెల దశమినాడు అది తీసుకొనవలెను [నిర్గమ 12:2,3].

**<u>మొదటి నెల</u> :-** ఇది ఇశ్రాయేలీయుల "పునీత సంవత్సరములో" ప్రధమ నెల [నిర్గమ 12:2]. ఇది సంవత్సరమునకు మొదటి నెల అని చెప్పబడియున్నది [నిర్గ 12:2].ఆ నెలలో రెండు కార్యములు సంభవించెను. ఒకటి, ఐగుప్తులోనుండి విడుదల పొందిరి. మరియొకటి, వారు కానానుకు బయలుదేరిరి.

.ఇది మన ఆత్మీయ జీవితము రక్షణలో అనగా మనము యేసుప్రభువును సొంత రక్షకుడుగా స్వీకరించు దినమున ప్రారంభమగుచున్నది మనము రక్షింపబడుదినమునుండి మన ఆత్మీయ ఎదుగుదల లెక్కింపబడుట ఇది ఛుపుచున్నది.

<u>**పస్కాను ప్రతి సంవత్సరమును ఆవరించుట** [నిర్గమ 12:14]</u>

దేవుని సన్నిధిలో మన రక్షణ అనుభవమును జ్ఞాపకము చేసికొనుటను, దానిని నూతనపరచు కొనుటను సూచించుచున్నది.

**దశమినాడు :** దశమి లేక పది అనునది ధర్మశాస్త్రమును సూచించుచున్నది. యేసు ఈ లోకమునకు వచ్చుట ధర్మశాస్త్ర కాలముయొక్క సమాప్తిని గుర్తించుచున్నది .[రోమా 10:4]. ఆయనే నిజమైన పస్కా గొర్రెపిల్ల [I కొరింధీ 5:7].

ధర్మశాస్త్రమువలననే పాపమనగా ఎట్టిదో మనము తెలుసుకొనుచున్నాము [రోమా 7:7-9]. దేవుని వాక్యము ద్వారా మనము పాపులమని గ్రహింపజేయబడునప్పుడు, పాపములనుండి విడుదల పొందవలెనను మూలుగు మనలో ఏర్పడుచున్నది. అప్పుడే మనము ప్రభువైన యేసుక్రీస్తును ఏర్పరచుకొనుచున్నాము. అనగా ఆయనను మన రక్షకునుగా స్వీకరించుచున్నాము.

[b] **ప్రతి యింటికి ఒక గొర్రెపిల్ల** [నిర్గమ 12:3]

ఇల్లు అనునది మన శరీరమును లేక ఒక వ్యక్తిని చూపుచున్నది [II కొరింధీ 5:1]. రక్షణ అనునది ప్రతి యొక్కరును వ్యక్తిగతముగా పొందవలసిన అనుభవమైయున్నది [యోహాని 1:12,13]. ప్రతిమనుష్యునికొరకును, ప్రతి మనుష్యునియొక్క గత రక్షణకొరకును క్రీస్తు మరణమును రుచిచూచెను [హెబ్రీ 2:9].

[c] **నిర్దోషమైన యేడాది మగపిల్లను గొర్రెలలోనుండియైనను మేకలలోనుండియైనను తీసికొనవలెను**. [నిర్గమ 12:6]

**నిర్దోషమైనది:**

1. యేసు నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్లగా యుండెను. [I పేతురు 1:19]
2. ఆయన జననము పరిశుద్ధమైనది [లూకా 1:35].
3. ఆయన పాపము చేయలేదు [I పేతురు 2:22]
4. ఆయన పాపమెరుగనివాడు [II కొరింధీ 5:21]
5. ఆయనయందు పాపమేమియు లేదు [I యోహాను 3:5]

**మగది :** ఇది జయజీవితమును చూపుచున్నది. ప్రభువైన యేసుక్రీస్తు లోకము, శరీరము, అహము, పాపము, సాతాను వీటన్నిటిని జయించెను. ఆయన జయించి తన తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము మనమును జయించి ఆయనతో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండవలెనని వాంచించు చున్నాడు [ప్రక 3:21] ఆయన మరణమును పాతాళలోకమును జయించెను [యెషయా 25:8; I కొరింధీ 15:54,55].

**యేడాది :** యేసు కళంకము లేనివాడుగా యుండెను. ఒక చిన్నబిడ్డ పాపము యెరుగని

విధముగా, కీడు విషయమై మనము శిశువులముగా ఉండవలెనని దేవిని వాక్యము మనలను హెచ్చరించుచున్నది. దుష్టత్వము విషయములో మనము శిశువులముగా యుండవలెను. [I కొరిథీ 14:20]

2. పస్కాను తినవలసిన విధమును, దాని ఆత్మీయ అర్థమును వాక్యాధారముతో వ్రాయుము.

[i] **పస్కా గొర్రెపిల్లను అగ్నిచేత కాల్చుట** : [నిర్గమ 12:8,9]

ఇది యేసు మన కొరకు బలి యైయినప్పుడు, ఆయన మనకొరకు సహించవలసి యుండిన శ్రమలను చూపు చున్నది [యెషయా 53:5].

అగ్నిచేత కాల్చబడిన మాంసమును తినుట అనునది రక్షణలో యేసు సిలువమీద సహించిన శ్రమలద్వారా మనము పొందు ఆశీర్వాదములను సూచించిచున్నది.

[ii] **పొంగని [పులియని] రొట్టెలతోను చేదుకూరతోను తినుట** : [నిర్గమ 12:8]

పులుపు అనునది దుర్మార్గతయు, దుష్టత్వమును చూపుచున్నది. మనమువీటిని విడిచి నిష్కాపట్యమును సత్యము గలవారముగా జీవించవలెను [I కొరింథీ 5:8].

చేదుకూరలు అనునవి విరిగి నలిగిన హృదయమును చూపుచున్నవి [II కొరింథీ 7:10; కీర్త 51:17].

[iii] **దానిలో ఉడికి ఉడకనిదైనను నీళ్లతో వండబడనిదైనను తిననే తినకూడదు** [నిర్గమ 12:10]

అక్షరానుసారమైన సిలువ ఒక విషయము కాదు. రక్షణ అనుభవము,సిలువయొక్క [క్రీస్తుయొక్క శ్రమలును, మరణమును] ఆత్మీయార్ధమును గ్రహించుకొనుట ద్వారా కలుగ వలెను. ఏ విధముగానైనను మనము సత్యముయొక్క ఆత్మీయార్ధముయొక్క సారమును తగ్గించకూడదు.

[iv] **దాని తలను, దాని కాళ్లను, దాని ఆంత్రములను తినవలెను** [నిర్గమ 12:9]

ఇది, క్రీస్తు మరణము నొందునంతగా తన ప్రాణమును ధారపోసి, మన జీవితము లలో దేవును జ్ఞానమును దేవుని శక్తియునగుటను చూపుచున్నది [I కొరింథీ 1:24]. [తల - జ్ఞానము; కాళ్లు - శక్తి]

[v] **నడుము కట్టుకొని, చెప్పులు తొడుగుకొని, కర్రలు చేత పట్టుకొని త్వరపడుచు దాని తినవలెను** [నిర్గమ 12:11]

**నడుము కట్టుకొనుట** : ఇది సత్యముతో మన మనస్సు అను నడుము కట్టుకొనుటను మరియు పరమ కానాను వైపునకు మన ప్రయాణమును స్థిరమైన

తీర్మానముతో ప్రారంభించుటను చూపుచున్నది [I పేతురు 1:13; సామె 16:32; ఎఫేసీ 6:14].

**చెప్పులు తొడుగుకొనుట** : ఇది, మన ఆత్మీయ ప్రయాణపు ప్రారంభమునుండి దేవుని వాక్యమునకు విధేయతను కనుపరచుటకు సిద్ధముగా యుండుటను చూపుచున్నది [ఎఫేసి 6:15]

**కర్రలు చేత పట్టుకునుట** : దురాశలను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు దేవుని వాగ్దాన ములను స్థిరముగా పట్టుకొనుటను ఇది చూపుచున్నది .[II పేతురు 1:4] .

**త్వరపడుచు తినుట :** రాక్షణానుభవము పొందుటకు మనము ఆలశ్యము చేయకూడదు [II కొరింథీ 6:2] మాంద్యులుగా యుండకూడదు [రోమా 12:11]

\- - - - - -

Standard - 11 పాఠము -3

## దహనబలి [లేవీయ. అధ్యా. 1; 6:9-13]

**I. ముఖ్యమైన వచనములు:**

**ఎఫెసీయులకు 5:2 :-** క్రీస్తు మిమ్మును ప్రేమించి పరిమళ సువాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను. ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి.

**రోమా 12:1 :-** కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

**II. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. మన పాపములకొరకు దహనబలియైనది ఎవరు ? ఏ విధముగా ? వాక్యాధారము ఇమ్ము ?

ప్రభువైన యేసు మన పాపములను భరించి, మనకొరకు పాపమై, దహనబలి ఆయెను.[ఎఫె5:2]

2. దహనబలి దేనిని చూపుచున్నది? ఈ అనుభవమును మనము ఎప్పుడుపొందుచున్నాము ?

మన శరీరముయొక్క అవయవములను దేవునికి సజీవయాగముగా సమర్పించు కొనుటను దహనబలి చూపుచున్నది.[రోమా 12:1] పరిశుద్ధాత్మ బాప్తీస్మము ద్వార మనము ఈ అనుభవమును పొందుచున్నాము.

3. దహనబలి అని పేరు వచ్చుటకు గల కారణమేమి ?

తీసుకొని రాబడిన బలి పశువు సంపూర్ణముగా దహింపబడుటవలన ఈ బలికి దహనబలి అని పేరు.

4. దహనబలియొక్క బలి వస్తువులు ఏవి ?

కోడె, గొర్రె, మేక, తెల్లగువ్వ లేక పావురపు పిల్ల.

5. బలి వస్తువులు సహజముగా దేనిని బయలుపరచుచున్నవి ?

బలి వస్తువులు సహజముగా పడిపోయిన మనుష్యునియొక్క స్వభావములను బయలుపరచుచున్నవి.

6. దహన బలిలో **కోడె** దేనిని బయలుపరచుచున్నది ?

**కోడె**, లోకసంబంధమైన మనస్సుతో జీవించి, లోకసంబంధమైన కార్యములకొరకే ప్రయాసపడి, లోక సంబంధమైన సుఖబోగములను అనుభవించుచున్న మనుష్యునియొక్క శరీరసంబంధమైన స్వభావమును బయలుపరచు చున్నవి.

7. దహన బలిలో **గొర్రె** దేనిని చూపుచున్నది ?

**గొర్రె,** మందలు మందలుగా జీవించుఒక జంతువు. తన జాతిని, బంధువులను విడిచి ప్రత్యేకముగా ఉండక దేశాభిమానమునకు మరియు భాషాభిమానమునకు బానిసలై, భూసంబంధమైన కార్యములలో ఏకమై "ఒక మంద"గా గుంపు గుంపుగా జీవించు మనుష్యులను ఇది చూపుచున్నది.

8. దహన బలిలో **మేక** దేనిని చూపుచున్నది ?

**మేక**, కాపరియొక్క అదుపులో యుండక ఇటు అటు పరుగెత్తుకొనుపోవు ఒక జంతువు. ఇది మనుష్యునిలో యుండు అవిధేయత స్వభావమును బయలుపరచుచున్నది.

9. దహన బలిలో **పావురము** దేనిని చూపుచున్నది ?

**పావురము,** స్వేచ్ఛగా ఎగురు పక్షి. ఇది కొందరిలో కనబడు స్వతంత్రపు ఆత్మను బయలుపరచుచున్నది.

10. దహన బలిలో - **బలిపశువు తలమీద చెయ్యి నుంచుట**, ఆత్మీయ అర్థమును వ్రాయుము.

**బలిపశువు తలమీద చెయ్యి నుంచుట** అనగా మన కొరకు పాపముగా చేయబడిన యేసుమీద మన పాపములు మోపబడుటను చూపుచున్నది [యెషయా 53:6] .

11. దహన బలిలో **పశువు వధించబడుట** - దాని ఆత్మీయ అర్థమేమి ?

**పశువు వధింపబడుట** - పాపికి బదులుగా పశువు వధింపబడుచున్నది. పాపమునలన వచ్చు జీతము మరణమైనందున [రోమా 6:23], ఇది ప్రతి మనుష్యునికొరకు మరణము రుచిచూచిన యేసును గూర్చి చెప్పుచున్నది. [హెబ్రీ 2:9]

12. దహన బలిలో **రక్తము ప్రోక్షింపబడుట** - దీని ఆత్మీయ అర్థమును వ్రాయుము.

బలిపీఠముచుట్టు **రక్తము ప్రోక్షింపబడుట** అనునది, సర్వలోకములోయున్న దేవుని జనులు పరిశుద్ధపరచబడుటకొరకు చిందించబడిన యేసుయొక్క రక్తమునుచూపుచున్నది. [హెబ్రీ 13:12]

13. దహన బలిలో **పశుచర్మమును ఒలుచుట** - దాని ఆత్మీయ అర్థమును వ్రాయుము.

ఒక పశువుయొక్క చర్మమును ఒలిచిన తరువాత, ఆ పశువుయొక్క రంగును మనము కనుగొనలేము. ఇది, కులము, రంగు దేశము, భాష మొదలగు బేధము లన్నియు తొలగింపబడుటను చూపుచున్నది.[I కొరింథీ 12:13]

14. దహన బలిలో **"అవయవములను విడదీయుట"** దీని ఆత్మీయ అర్థమేమి ?

**"అవయవములను విడదీయుట"** ఇది, మన శరీరముయొక్క ప్రతి అవయవమును ప్రతిష్టచేయుటను చూపుచున్నది. ఇందుమూలముగా, మనము సిలువలో వ్రేలాడిన యేసువలె సురూపమైనను సొగసైనను లేనివారమగుచున్నాము [యెషయా 53:2]

15. దహన బలిలో "ఆంత్రములను కాళ్లను కడుగుట" - దీని ఆత్మీయ అర్థమేమి ?

**"ఆంత్రములను కాళ్లను కడుగుట"** అనగా దేవుని మార్గములలో నడుచుటకు ఆంతరంగిక తీర్మానముతో మన స్వంత తలంపులను, స్వంత మార్గములను విసర్జించిటవలన కలుగు శుద్ధీకరణను ఇది చూపుచున్నది. [యెషయా 55:7,8]

16 దహన బలియందు **"అగ్ని ఉంచుట"** ఆత్మీయ అర్థము వ్రాయుము.

ఇది పరిశుద్ధాత్మయొక్క పరిశుద్ధపరచు అగ్నిని చూపుచున్నది [రోమా 15:15-16]

17. దహన బలియందు "తల మరియు క్రొవ్వు" దాని ఆత్మీయ అర్థము ఏమి ?

**"తల"** లోకజ్ఞానముయొక్క ఆసనముగా యున్నది. **"క్రొవ్వు"** సుఖబోగజీవితమును బయలుపరచుచున్నది..

18. **అగ్నిమీద కట్టెలను చక్కగా పెట్టుట** .ఆత్మీయ అర్ధమేమి ?

**కట్టె** ఉపదేశమును చూపుచున్నది. అగ్నిమీద కట్టెలను చక్కగా పేర్చవలెను. ఈ కట్టెలపైన తలను, అవయములను, క్రొవ్వును, ఆంత్రములను, కాళ్లను చక్కగా పేర్చి దహింపవలెను. పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము పొందిన మనుష్యునియొక్క జీవితము ఉపదేశక్రమములోనికి లేక క్రమశిక్షణలోనికి తీసుకొని రాబడినప్పుడు మాత్రమే, అతడు పరిశుద్ధాత్మయొక్క అగ్నిచేత సంపూర్ణముగా పరిశుద్ధపరచబడుటను ఇది చూపుచున్నది.

19. తెల్లగువ్వ లేక పావురపు పిల్ల అర్పింపబడునప్పుడు, పావురపు **తలను త్రుంచుట** దీని ఆత్మీయ అర్ధమేమి ?

ఇది, స్వచిత్తము మరియు స్వతంత్రపు అత్మ మొదలైనవి తొలగింపబడుటను చూపుచున్నది.

20. దహన బలియందు **రెక్కల సందున దాని చీల్చుట** ఆత్మీయ అర్ధము వ్రాయుము

ఇది, దేవుని వాక్యమువలన  మనము హృదయములో నొచ్చుకొనబడినవారమై మన జీవితములు దాచబడక దేవుని యెదుట తెరచియుంచబడుటను చూపుచున్నది. [హెబ్రీ 4:12,13]

21. దహనబలి, బలిపీఠము మీద రాత్రి  అంతయు ఉదయమువరకు దహించుచుడవలెను. ఆత్మీయ అర్ధమేమి ?

దహనబలి ప్రతిదినము ఉదయము అర్పింపబడి, బలిపీఠముమీద రాత్రి అంతయు ఉదయమువరకు అర్పింపబడి దహించుచుండవలెను [లేవీయ 6:9]. **ఉదయము** అనునది ప్రభువుయొక్క రహస్య రాకడను సూచించుచున్నది.[ప్రక 22:12,16]. **ఉదయమువరకు రాత్రి అంతయు**. అగ్ని దహించుచుండుట అనునది, ప్రభువుయొక్క రహస్య రాకడకొరకు, శోధన మధ్యలోకూడ, పరిశుద్ధాత్మతో నిండిన జీవితము మరియు పరిశుద్ధపరచబడి జీవితము కాపాడుకొనుటను చూపుచున్నది.

22. బలిపీఠములోని **బూడిదె** దేనిని చూపుచున్నది **?**  దానిని ఎచ్చట పోయవలెను?దాని ఆత్మీయ అర్ధమేమి?

**బూడిదె** - సాక్షపు జీవితమును చూపుచున్నది.

**బూడిదెను బలిపీఠమునొద్ద పోయుట -** సంఘములో సాక్షిగా యుండుట చూపుచున్నది.

**పాళెము వెలుపల** -బాహ్య ప్రపంచములో సాక్షిగా యుండు చూపుచున్నది.[హెబ్రీ13:10.13].

23. పరిశుద్ధాత్మ అభిషేకములేకుండ బలియొక్క జీవితములేదనుట మనము ఏ విధముగా గ్రహించగలము?

దహనబలియే బలిపీఠముమీద మొదటిగా ఉంచబడవలసిన బలి. ఇతర బలులన్నియు దహనబలిమీదనే ఉంచబడి దహింపబడుచున్నది. పరిశుద్ధాత్మ అభిషేకము లేకుండ బలియొక్క జీవితము లేదనుటను ఇందునుండి మనము గ్రహించుచున్నాము.

24. దహన బలిలో బలి వస్తువు అగ్నితో పూర్తిగా దహింపబడి బూడిదెయగుచున్నది. దీని ఆత్మీయ అర్ధమేమి?

దహన బలిలో బలి వస్తువు అగ్నితో పూర్తిగా దహింపబడి బూడిదెయగుచున్నది. అదే విధముగా, పరిశుద్ధాత్మయొక్క అభిషేకము మూలముగా మన ఆత్మ, జీవము, శరీరము సంపూర్ణముగా పరిశుద్ధపరచబడవలెను.

## III. <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u> :

1. దహన బలిలో అర్పింపబడు బలి వస్తువులు బయలుపరచు పడిపోయిన మనుష్యుని యొక్క స్వభావములను వ్రాయుము ? ఈ స్వభావములు దేనివలన దహింపబడవలెను ?

దహన బలిలో అర్పింపబడు బలి వస్తువులు కోడె, గొర్రె, మేక, తెల్లగువ్వ లేక పావురపు పిల్ల. ఇవి పడిపోయిన మనుష్యునియొక్క స్వభావములను బయలుపరచు చున్నవి

<u>**కోడె,**</u> - లోకసంబంధమైన మనస్సుతో జీవించి, లోకసంబంధమైన కార్యములకొరకే ప్రయాసపడి, లోకసంబంధమైన సుఖబోగములను అనుభవించుచున్న మనుష్యునియొక్క శరీరసంబంధమైన స్వభావమును బయలుపరచుచున్నవి.

<u>**గొర్రె,**</u> :- మందలు మందలుగా జీవించుఒక జంతువు. తన జాతిని, బందువులను విడిచి ప్రత్యేకముగా ఉండక దేశాభిమానమునకు మరియు భాషాభిమానమునకు బానిసలై, భూసంబంధమైన కార్యములలో ఏకమై "ఒక మంద"గా గుంపు గుంపుగా జీవించు మనుష్య లను ఇది చూపుచున్నది.

**<u>మేక</u>** - కాపరియొక్క అదుపులో యుండక ఇటు అటు పరుగెత్తుకొనుపోవు ఒక జంతువు. ఇది మనుష్యునిలో యుండు అవిధేయత స్వభావమును బయలుపరచుచున్నది.

**<u>పావురము</u>** - స్వేచ్ఛగా ఎగురు పక్షి. ఇది కొందరిలో కనబడు స్వతంత్రపు ఆత్మను బయలుపరచుచున్నది. ఈ స్వభావములు పరిశుద్ధాత్మాగ్నిచేత దహింపబడవలెను.

2. దహన బలిని గూర్చిన విధియు దాని ఆత్మీయ అర్ధమును వ్రాయుము ?

**<u>దహన బలిని గూర్చిన విధి</u> :** ఈ దహనబలి ప్రతిదినము ఉదయము అర్పింపబడి, బలిపీఠముమీద రాత్రి అంతయు ఉదయమువరకు అర్పింపబడి దహించుచుండవలెను [లేవీయ 6:9].

**ఉదయము** అనునది ప్రభువుయొక్క రహస్య రాకడను సూచించుచున్నది.[ప్రక 22:12,16].

**ఉదయమువరకు రాత్రి అంతయు.** అగ్ని దహించుచుండుట అనునది, ప్రభువుయొక్క రహస్య రాకడకొరకు, శోధన మధ్యలోకూడ, పరిశుద్ధాత్మతో నిండిన జీవితము మరియు పరిశుద్ధపరచబడి జీవితము కాపాడుకొనుటను చూపుచున్నది.

3. బూడిదెను గూర్చిన విధియు దాని ఆత్మీయ అర్ధమును వ్రాయుము.

బూడిదెను గూర్చిన విధి:- యాజకుడు దహనబలి బూడిదెను ఎత్తి బలిపీఠమునొద్ద పోయవలెను. తర్వాత అతడు తన వస్త్రములను తీసి వేరు వస్త్రములను ధరించుకొని, పాళెము వెలుపలనున్న పవిత్రస్థలమునకు ఆ బూడిదెను తీసుకొనిపోవలెను.[లేవీయ 6:10,11]. ఇక్కడ "బలిపీఠమునొద్ద" అనగా సంఘమును, "పాళెము వెలుపల" అనగా బాహ్య ప్రపంచమును [హెబ్రీ 13:10,13] చూపుచున్నది.

తనను బలిగా అర్పించుకొను మనుష్యుడు ఈ రెండు స్థలములలోను ప్రభువునకు సాక్షిగా యుండవలెను. "దహింపబడి బూడిదెయగుట" పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడి, స్వార్ధరహితమైన స్థితిని పొందుటను చూపుచున్నది.

**IV. <u>వివరముగాను తేటగాను వాక్యాధారముతో జవాబు వ్రాయుము.</u>**

1. దహన బలిలో కోడె, గొర్రె, మేక, తెల్లగువ్వ లేక పావురపు పిల్ల బలిగా అర్పింపబడు విధమును వాటి ఆత్మీయ అర్ధమును వాక్యాధారముతో వ్రాయుము.

[a] <u>కోడె, గొర్రె, మేక, తెల్లగువ్వ లేక పావురపు పిల్ల బలిగా అర్పింపబడు విధమును, వాటి ఆత్మీయ అర్ధము</u>.

**బలిపశువు తలమీద చెయ్యి నుంచుట** అనగా, ఇది మన కొరకు పాపముగా చేయబడిన యేసుమీద మన పాపములు మోపబడుటను చూపుచున్నది [యెషయా 53:6] .

**పశువు వధింపబడుట** - పాపికి బదులుగా పశువు వధింపబడుచున్నది. పాపమునలన వచ్చు జీతము మరణమైనందున [రోమా 6:23], ఇది ప్రతి మనుష్యునికొరకు మరణము రుచిచూచిన యేసును గూర్చి చెప్పుచున్నది. [హెబ్రీ 2:9]

**రక్తము ప్రోక్షింపబడుట** అనునది, సర్వలోకములోయున్న దేవుని జనులు పరిశుద్ధ పరచబడుటకొరకు చిందించబడిన యేసుయొక్క రక్తమును చూపుచున్నది. [హెబ్రీ 13:12]

**పశుచర్మమును ఒలుచుట -** ఒక పశువుయొక్క చర్మమును ఒలిచిన తరువాత, ఆ పశువుయొక్క రంగును మనము కనుగొనలేము. ఇది, కులము, రంగు దేశము, భాష మొదలగు బేధములన్నియు తొలగింపబడుటను చూపుచున్నది.[I కొరింధీ 12:13]

**"అవయవములను విడదీయుట"** ఇది, మన శరీరముయొక్క ప్రతి అవయవమును ప్రతిష్టచేయుటను చూపుచున్నది. ఇందుమూలముగా, మనము సిలువలో వ్రేలాడిన యేసువలె సురూపమైనను సొగసైనను లేని వారమగుచున్నాము [యెషయా 53:2]

**"ఆంత్రములను కాళ్లను కడుగుట"** అనగా దేవుని మార్గములలో నడుచుటకు ఆంత రంగిక తీర్మానముతో మన స్వంత తలంపులను, స్వంత మార్గములను విసర్జించిటవలన కలుగు శుద్ధీకరణను ఇది చూపుచున్నది. [యెషయా 55:7,8]

**"అగ్ని ఉంచుట"** ఇది పరిశుద్ధాత్మయొక్క పరిశుద్ధపరచు అగ్నిని చూపుచున్నది [రోమా 5:15-16]

**"తల మరియు క్రొవ్వు" - "తల"** లోకజ్ఞానముయొక్క ఆసనముగా యున్నది. **"క్రొవ్వు"** సుఖబోగ జీవితమును బయలుపరచుచున్నది..

**అగ్నిమీద కట్టెలను చక్కగా పెట్టుట -** కట్టె ఉపదేశమును చూపుచున్నది. అగ్నిమీద కట్టెలను చక్కగా పేర్చవలెను. ఈ కట్టెలపైన తలను, అవయములను, క్రొవ్వును, ఆంత్రము లను, కాళ్లను చక్కగా పేర్చి దహింపవలెను. పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మము పొందిన మనుష్యునియొక్క జీవితము ఉపదేశక్రమములోనికి లేక క్రమశిక్షణలోనికి తీసుకొని రాబడినప్పుడు మాత్రమే, అతడు పరిశుద్ధాత్మయొక్క అగ్నిచేత సంపూర్ణముగా పరిశుద్ధ పరచబడుటను ఇది చూపుచున్నది.

[b] <u>తెల్లగువ్వ లేక పావురపు పిల్ల అర్పింపబడు విధము దాని ఆత్మీయ అర్థములు</u> :-

**పావురముయొక్క తలను త్రుంచుట** : ఇది, స్వచిత్తము మరియు స్వతంత్రపు ఆత్మ మొదలైనవి తొలగింపబడుటను చూపుచున్నది.

**రెక్కల సందున దాని చీల్చుట** : ఇది, దేవుని వాక్యమువలన మనము హృదయములో నొచ్చుకొనబడినవారమై మన జీవితములు దాచబడక దేవుని యెదుట తెరచి యుంచబడుటను చూపుచున్నది. [హెబ్రీ 4:12,13]

\- - - - - -

Standard - 11 పాఠము - 4

# నైవేద్యము

[లేవీయ అధ్యా. 2; 6:14-23]

**I.** **<u>ముఖ్యమైన వచనము</u>:**

**<u>I కొరింధీ. 5:8</u> :-** గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో పండుగ ఆచరింతము.

**<u>కొలొస్సయులకు 4:6</u> :-** ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలుసుకొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్లు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి. **<u>మార్కు 9:50</u> :-** ఉప్పు మంచిదేగాని ఉప్పు నిసారమైనయెడల దేనివలన మీరు దానికి సారము కలుగజేతురు? మీలో మీరు ఉప్పుసారముగలవారైయుండి యొకరితో ఒకడు సమాదానముగా ఉండుడని చెప్పెను.

**II.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. ఏది తనకు ఆహారమని యేసు చెప్పెను ? వాక్యాధారమిమ్ము ?

   తన తండ్రి చిత్తము నెరవేర్చుటయే తనకు ఆహారమని యేసు చెప్పెను [యోహాను 4:31; హెబ్రీ 10:7-9].

2. ఎవరు నైవేద్యమగుచున్నారు ? ఏ విధముగా ?

   పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన దేవుని బిడ్డలు దేవుని చిత్తము చేయుటవలన నైవేద్యమగుచున్నారు. ఏలాగనగా, వారు దేవుని చిత్తము చేయుటకు తమ్మును అప్పగించుకొనుటవలన నైవేద్యముగా మార్చబడుచున్నారు. [సిలబస్]

3. దేవుని చిత్తము చేసి నైవేద్యముగా మార్చబడుటకు అవసరమేమి ?

దేవుని చిత్తము చేయుటవలన మాత్రమే మనము ప్రభువుయొక్క రహస్య రాకడలో కొనిపోగలము [మత్త 7:21-27].

4. నైవేద్యమునుండి మనము నేర్చుకొను సత్యమేమి ?

మనము పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందియున్నను, దేవుని చిత్తముచేయు జీవితము మూలముగా ఏకమగుటవలననే ప్రభువుయొక్క ఉద్దేశము సంపూర్ణముగా మనయందు నెరవేరుననుటను సత్యమును నైవేద్యమునుండి మనము నేర్చుకొను చున్నాము.

5. నైవేద్యముయొక్క బలివస్తువులు ఏవి ? వాక్యాధారమిమ్ము ?

**1**. గోదుమ పిండి **2**. నూనె **3**. సాంబ్రాణితో తన చేరతో చేరడు [లేవీయ 2:1,2] **4..**ఉప్పు [లేవీయ2:13] మొదలగునవి నైవేద్యముయొక్క బలివస్తువులు.

6. నైవేద్యము అర్పించు విధమును వ్రాయుము ?

ఒకడు నైవేద్యమును కానుకగా యెహోవాకు అర్పించవలెననిన యెడల :-

1. గోదుమపిండి మెత్తని పిండిగా ఉండవలెను
2. మెత్తని పిండిపై నూనె చేర్చవలెను,
3. సాంబ్రాని తన చేరతో చేరెడు చేర్చవలెను.
4. అందులో ఉప్పు చేర్చవలెను
5. దానిని యాజకులు, అహరోను కుమారుల యొద్దకు తేవలెను.యాజకుడు ఆ పిండిలోను, నూనెలోను, సాబ్రాని తన చేరతో చేరెడు, ఉప్పు వీటన్నిటిని తీసి బలిపీఠముపైన జ్ఞాపకార్థముగా దహించవలెను.

ఇది యెహోవాకు ఇంపైన సువాసనయైన దహనబలి. [లేవీయ 2:1,2,13]

7. ధాన్యము మెత్తని పిండియగువరకు దంచబడవలెను దీని ఆత్మీయ అర్థమేమి ?

గోదుమలు దంచబడునప్పుడు, గింజలన్నియు ఏకమై మెత్తని పిండియగునట్లు, దేవుని చిత్తము చేయువారు, తమ స్వచిత్తము బద్దలగుటకు చోటిచ్చి, ఏకముగా శ్రమలు అనుభవించి [హెబ్రీ 11:24-26], సణుగులును సంశయములును మాని [ఫిలిప్పీ 2:14,15], వాటిని ఓర్పుతో సహించుచున్నారు.

8. నైవేద్యములో :"**నూనె**" దాని ఆత్మీయ అర్థమేమి ?

:**"నూనె"** - మెత్తని పిండితో నూనె చేర్చబడునప్పుడు అది పిసికిన పిండిగా ఒకే ముద్ద అగునట్లు, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన పరిశుద్ధులు, దేవుని చిత్తము చేయుటకు తమ జీవితములు ప్రతిష్టించు కొనుటద్వారా ఏకమగుచున్నారు.

9. నైవేద్యము, "సాంబ్రాణితో తన చేరతో ఛేరెడు యెహోవాకు అర్పించుట" దీని ఆత్మీయ అర్థమేమి ?

సాంబ్రాణి అనునది మన హృదయముయొక్క ఆంతర్యములోనుండి కలుగు కృతజ్ఞతను చూపుచున్నది. తన చేరతో చేరెడు ననునది పూర్ణహృదయముతో అనగా ఒకడు ఎంత అర్పించగలడో అంతగా అర్పించుటను చూపుచున్నది. ఒకని హృదయముయొక్క పరిమాణము అతని పిడికిడియొక్క పరిమాణముకు సమానమని చెప్పబడుచున్నది.

10. బలిపీఠముమీద దహించుట అనునది, దేనిని చూపుచున్నది ?

బలిపీఠముమీద దహించుట అనునది, మనము మన స్వచిత్తమును బలిగా అర్పించుటను చూపుచున్నది.

11. నైవేద్యము "పులుపులేనిదిగా చేయబడవలెను" దాని ఆత్మీయ అర్థమేమి ?

నైవేద్యము పులుపులేనిదిగా చేయబడవలెను [లేవీయ 2:11]. ఇది దేవుని చిత్తము చేయుటలో, దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండియైనను, దుర్బోధ అను పులిపిండియైనను కనబడకూడదు [I కొరింథీ 5:8; మత్త 16:12].

12. నైవేద్యములో తేనె చేర్చకూడదు దీని ఆత్మీయ అర్థమేమి ?

నైవేద్యములో తేనె చేర్చకూడదు [లేవీయ 2:11]. దానితో తీపి చేర్చకూడదనగా, దేవుని చిత్తము చేయునప్పుడు ఒకడు తననుగాని, ఇతరులనుగాని సంతోషపరచలేడు యనుటను చూపుచున్నది.

13. నైవేద్యములో ఉప్పు చేర్చబడవలెను. దీని ఆత్మీయ అర్థమేమి ?

నైవేద్యములో ఉప్పు చేర్చబడవలెననునది [లేవీయ 2:13], ప్రభువుతోను పరిశుద్ధులతోను మన సమాదానమును సహవాసమును కాపాడుకొని, దేవుని కృపవలన దేవుని చిత్తము చేయుటను చూపుచున్నది [మార్కు 9:50; కొలొస్స. 4:6].

14. వెవ్వేరు విధములుగా అర్పింపబడు నైవేద్యములను వాక్యాధారముతో వ్రాయుము ? వాటియొక్క ఆత్మీయ అర్థములను వ్రాయుము ?

1. పొయ్యిలో కాల్చిన నైవేద్యము [లేవీయ 2:4]
2. పెనముమీద కాల్చిన నైవేద్యము [లేవీయ 2:5]

3. కుండలో వండిన నైవేద్యము [లేవీయ 2:7]

ఇవి దేవుని చిత్తము చేయువారికి వచ్చు పలువిధములైన శ్రమలను, అగ్నివంటి పరీక్షలను చూపుచున్నవి.

15. అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించుటకు మనము ఏమి చేయవలెను ?

నైవేద్యము అతిపరిశుద్ధమైనది [లేవీయ 6:14,17]. మనము అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించుటకు దేవుని చిత్తము చేసి సంపూర్ణపరచబడవలెను.

**III. క్లుప్తముగా జవాబులు వ్రాయుము :.**

1. నైవేద్యము పులుపులేనిదిగా చేయబడవలెను, నైవేద్యములో తేనె చేర్చకూడదు, నైవేద్యములో ఉప్పు చేర్చబడవలెను - వీటి ఆత్మీయ అర్ధములు వ్రాయుము.

[a] నైవేద్యము పులుపులేనిదిగా చేయబడవలెను [లేవీయ 2:11] : - ఇది దేవుని చిత్తము చేయుటలో, దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండియైనను, దుర్బోధ అను పులిపిండియైనను కనబడకూడదు [I కొరింథీ 5:8; మత్త 16:12].

[b] తేనె చేర్చకూడదు [లేవీయ 2:11] :- దానితో తీపి చేర్చబడకూడదనగా దేవుని చిత్తము చేయునప్పుడు, ఒకడు తననుగాని, ఇతరులనుగాని సంతోషపరచలేడు యనుటను చూపుచున్నది.

[c] ఉప్పు చేర్చబడవలెను [లేవీయ 2:13] :- ప్రభువుతోను పరిశుద్ధులతోను మన సమాదానమును సహవాసమును కాపాడుకొని, దేవుని కృపవలన దేవుని చిత్తము చేయుటను చూపుచున్నది [మార్కు 9:50; కొలొస్స 4:6]

**IV. వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము :**

1. నైవేద్యము అర్పించు విధమును, నైవేద్యము వెవ్వేరు విధములలో అర్పింపబడుటయు ఆత్మీయ అర్ధముతో వ్రాయుము.

నైవేద్యము అర్పించు విధము లేవీయకాండము 2:1.2 లో చెప్పబడియున్నది.

ఒకడు నైవేద్యమును కానుకగా యెహోవాకు అర్పించవలెననిన, అతడు అర్పించబడవలసిన కానుక మెత్తని పిండిగా యుండవలెను. అతడు దానిపై నూనె పోసి , దానిపై సాంబ్రాణి పోసి, దానిని అహరోను కుమారుడైన యాజకుల యొద్దకు తీసుకరావలెను. అప్పుడు యాజకులు ఆ పిండిలోను, నూనెలోను ఒక చేరతో చేరెడు సాంబ్రాణిని అన్నిటిలో నుండి ఎత్తి దానిని బలిపీఠముమీద జ్ఞాపకార్ధముగా దహించవలెను.. నైవేద్యములో ఉప్పు చేర్చబడవలెను. అది యెహోవాకు ఇంపైన సువాసనయైన దహనబలి.

<u>నైవేద్యముయొక్క ఆత్మీయ అర్థము</u> :

[i] **ధాన్యము మెత్తని పిండియగువరకు దంచబడవలెను :-**

గోదుమలు దంచబడునప్పుడు, గింజలన్నియు ఏకమై మెత్తని పిండియగునట్లు, దేవుని చిత్తము చేయువారు, తమ స్వచిత్తము బద్దలగుటకు చోటిచ్చి, ఏకముగా శ్రమలు అనుభవించి [హెబ్రీ 11:24-26], సణుగులును సంశయములును మాని [ఫిలిప్పీ 2:14,15], వాటిని ఓర్పుతో సహించుచున్నారు.

[ii] **నూనె -** మెత్తని పిండితో నూనె చేర్చబడునప్పుడు అది పిసికిన పిండిగా ఒకే ముద్ద అగునట్లు, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన పరిశుద్ధులు, దేవుని చిత్తము చేయుటకు తమ జీవితములు ప్రతిష్టించుకొనుటద్వారా ఏకమగుచున్నారు.

[iii] **సాంబ్రాణితో తన చేరతో ఛేరెడు యెహోవాకు అర్పించుట :-** సాంబ్రాణి అనునది మన హృదయముయొక్క ఆంతర్యములోనుండి కలుగు కృతజ్ఞతనుచూపుచున్నది. తన చేరతో చేరెడు ననునది పూర్ణహృదయముతో అనగా ఒకడు ఎంత అర్పించగలడో అంతగా అర్పించుటను చూపుచున్నది. ఒకని హృదయముయొక్క పరిమాణము అతని పిడికిడియొక్క పరిమాణముకు సమానమని చెప్పబడుచున్నది.

<u>నైవేద్యము వెవ్వేరు విధములుగా అర్పింపబడుచున్నది. అవేవనగా :-</u>

1. పొయ్యిలో కాల్చిన నైవేద్యము [లేవీయ 2:4]
2. పెనముమీద కాల్చిన నైవేద్యము [లేవీయ 2:5]
3. కుండలో వండిన నైవేద్యము [లేవీయ 2:7]

ఇవి దేవుని చిత్తము చేయువారికి వచ్చు పలువిధములైన శ్రమలను, అగ్నివంటి పరీక్షలను చూపుచున్నవి.

- - - - -

Standard - 11 పాఠము - 5

## **సమాదానబలి** [లేవీయ. అద్యా. 3]

**I.** **<u>ముఖ్యమైన వచనములు</u>:**

**<u>కొలొస్సయులకు 1:20,21</u> :-** ఆయన సిలువరక్తముచేత సందిచేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటన్నిటిని ఆయన ద్వారా తనతో సమాదానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టయాయెను.

మరియు గతకాలమందు దేవునికి దూరస్థులును, మీ దుష్ క్రియలవలన మీ మనస్సులో విరోధభావము గలవారునై యుండిన మిమ్మును కూడ.

II. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. సమాదానబలి దేనిని బయలుపరచుచున్నది ?

ప్రభువుయొక్క రహస్య రాకడలో ఆయన సన్నిధిలో సమాదానముతో కనబడుటకు మనమేమి చేయవలెననునది సమాదానబలి బయలుపరచుచున్నది [II పేతురు 3:14].

2. సమాదానముబలి వస్తువులు ఏవి ? వాక్యాధారమిమ్ము ?

సమాదానముయొక్క బలి వస్తువులు :-

1. గోవులలోనిది మగదేగాని ఆడదేగాని [లేవీయ 3:1]
2. గొర్రెపిల్ల [లేవీయ 3:7]
3. మేక [లేవీయ 3:12]

3. యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము ఏది ? వాక్యాదారమిమ్ము ?

యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము సమాదానబలి [లేవీయ 3:1,5,6].

4. సమాదానబలిలో పశువు తలమీద చెయ్యి ఉంచుట దేనిని చూపుచున్నది ?

పశువు తలమీద చెయ్యి ఉంచుట : మన సమాధానార్థమైన శిక్ష యేసుమీద మోపబడుటను ఇది చూపుచున్నది [యెషయా 53:5].

5. సమాధానబలిలో పశువును వధించి బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షించుట దేనిని చూపుచున్నది ?

సమాధానబలిలో పశువును వధించి బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షించుట, ఇది, దేవుడు, యేసుక్రీస్తు ద్వారా సమస్తమును తనతో సమాధానపరచు కొనుటను చూపుచున్నది. యేసుక్రీస్తు, తన సిలువ రక్తముచేత సంధిచేసి,

తన మాంసయుక్తమైన దేహమందు పొందిన మరణమువలన మనలను దేవునితో సమాధానపరచిరి. [కొలొస్స 1:19-22]

6. సమాధానబలిలో ఆంత్రముల లోపలి క్రొవ్వు దేనిని చూపుచున్నది ?

ఆంత్రముల లోపలి క్రొవ్వు : "ఆంత్రములు" లేక "ప్రేగులు" కనికరమును చూపు చున్నవి [యెషయా 16:11]. ఇక్కడ "ఆంత్రములు" ఇతరులమీదగల కనికరమును కాదు గాని, తన కొరకు ఇతరులు చింతించుటలేదు అను తలంపుతో తన యెడల తాను సానుభూతి చూపించుకొని, సమాధానమును పోగొట్టుకొనుటను చూపుచున్నది. ఒక

మనుష్యునియొక్క సమాధానము కాపాడబడవలెనని నయెడల, ఇది అతనియొద్దనుండి పూర్తిగా తొలగింపబడవలెను.

7. సమాధానబలిలో ఆంత్రములమీది క్రొవ్వు దేనిని చూపుచున్నది ?

ఆంత్రములమీది క్రొవ్వు : ఇది, ఒకడు తన హృదయాంతరంగములో సౌకర్యమైన, సుఖభోగమైన జీవితము చేయవలెనను కోరికను చూపుచున్నది. ఇది మనలోనుండి తొలగింపబడవలెను. [సిలబస్]

8. సమాధానబలిలో రెండు మూత్రగ్రంధులు దేనిని చూపుచున్నవి ?

రెండు మూత్రగ్రంధులు, మనుష్యునియొక్క రహస్య జీవితముయొక్క లోతును చూపుచున్నవి. ఒక మనుష్యుడు తనలో లోతైన సమాధానమును అనుభవించవలెననిన యెడల, అతడు తన హృదయాంతరంగములో మరుగైయున్న రహస్యములను బలిపీఠము మీద ఉంచవలెను.

9. మూత్రగ్రంధులమీదను డొక్కలమీదనున్న క్రొవ్వు దేనిని చూపుచున్నది ?

మూత్రగ్రంధులమీదను డొక్కలమీదనున్న క్రొవ్వు : ఇది, ఒకడు తన్నుతానే గొప్పవాడనని యెంచుకొని, తన సొంత పదవిని, స్థితిని కాపాడుకొనుటకు ప్రయాసపడుటను చూపుచున్నది. అన్ని పరిస్థితులలోను, మనము అవమానపరచబడునప్పుడు కూడా, మన సమాధానమును కాపాడుకొనవలెననినయెడల, ఈ మనోభావము మనలోనుండి తొలగిపోవలెను.

10. సమాధానబలిలో కాలేజముమీదను మూత్రగ్రంధులమీదనున్న వప దేనిని చూపుచున్నదో ఒక వచనము వ్రాసి వివరించుము.

కాలేజముమీదను మూత్రగ్రంధులమీదనున్న వప : ఇది, ఒకడు తన సొంత ప్రాణమును కాపాడుకొన ప్రయాసపడుటను చూపుచున్నది. " తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును" [మత్త 16:25] అని యేసు చెప్పెను. ఈ స్వభావము మనలో ఉన్నయెడల, మనము మన సమాధానమును పోగొట్టుకొందుము. కావట్టి, ఈ స్వభావము దహింపబడవలెను.

## III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. ప్రభువును ఎదుర్కొనుటకు మనము కాపాడుకొనవలసిన సమాధానముయొక్క నాలుగు అనుభవములను వాక్యాధారముతో వ్రాయుము.

ప్రభువును సమాధానముతో ఎదుర్కొనుటకు మనము సమాధానముయొక్క నాలుగు అనుభవములను కాపాడుకొనవలెను :-

1. మనకును దేవునికిని మధ్య సమాధానము [రోమా 5:1]
2. మనలో సమాధానము [కొలొస్స 3:15]
3. [సంఘములో] ఒకరితో ఒకరు సమాధానము [మార్కు 9:50]
4. సమస్త మనుష్యులతో సమాధానము [రోమా 12:18]

2. సమాధానబలిని అర్పించు విధమును వ్రాయుము.

<u>సమాధానబలిని అర్పించు విధము [లేవీయ 3:2-5]</u>

[a] సమాధానబలిని యెహోవా సన్నిధిలో అర్పించువాడు తన బలి పశువుమీద తన చేతిని ఉంచి ప్రత్యక్షపు గుడారము యెదుట దానిని వధించవలెను.

[b] అప్పుడు యాజకుడు దానిని వధించి బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షించవలెను.

[c] తరువాత సమాధానబలియందు :-

ఆంత్రముల లోపలి క్రొవ్వు,
ఆంత్రములమీది క్రొవ్వును
రెండు మూత్రగ్రంధులును
మూత్రగ్రంధులమీదను డొక్కలమీదనున్న క్రొవ్వు

కాలేజముమీదను మూత్రగ్రంధులమీద వపను తీసి యెహోవా ఇంపైన సువాసనగల హోమముగా అర్పింపవలెను. దానిని అహరోను కుమారులు బలిపీఠముమీద, అనగా అగ్నిమీద కట్టెలపైనున్న దహనబలి ద్రవ్యముపైని దానిని దహింపవలెను.

[d] ఇది, యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము.

3. సమాధానబలియందు ఆంత్రములమీది క్రొవ్వు. దాని ఆత్మీయ అర్థమేమి?

[i] **ఆంత్రములమీది క్రొవ్వు** : ఇది, ఒకడు తన హృదయాంతరంగములో సౌకర్యమైన, సుఖభోగమైన జీవితము చేయవలెనను కోరికను చూపుచున్నది. ఇది మనలోనుండి తొలగింపబడవలెను. దీనినే పరి. పౌలు తిమోతికి వ్రాయునప్పుడు, "సుఖభోగములయందు ప్రవర్తించునది బ్రతుకుచుండియు చచ్చినదైయుండును". అని I తిమోతి 5:6 లో హెచ్చరించుచున్నాడు. కాబట్టి, మనము సుఖభోగజీవితము చేయ వలెనను వాంచను దహించవలెను.

[ii] లేనియెడల నా శాంతినే మీకిచ్చుచున్నాను. లోకమిచ్చునట్టుగా నేను మీకు అనుగ్రహించుటలేదు [యోహాను 14:27] అని యేసు చెప్పిన ఆ సంపూర్ణ సమాధానమును మనము పొందలేము.

[iii] ఇంకను ఆయన, తనయందు మనకు సమాధానము కలుగుననియు; అయితే లోకములో మనకు శ్రమ కలుగుననియు చెప్పెను [యోహాను 16:33].

**IV. విపరముగాను తేటగాను జవాబులు వ్రాయుము :**

1. సమాధానబలి అర్పించు విధములో ఇమిడియున్న ఆత్మీయ అర్ధములను వాక్యాధారముతో వ్రాయుము

. సమాధానబలి అర్పించు విధములో ఇమిడియున్న ఆత్మీయ అర్ధములు

i. **సమాదానబలిలో పశువు తలమీద చెయ్యి ఉంచుట**

ఆత్మీయ రీతిగా మన సమాధానార్ధమైన శిక్ష యేసుమీద మోపబడుటను ఇది చూపుచున్నది [యెషయా 53:5].

ii. **బలి పశువును వధించి బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షించుట**: .

ఇది, దేవుడు, యేసుక్రీస్తు ద్వారా సమస్తమును తనతో సమాధానపరచుకొనుటను చూపుచున్నది. యేసుక్రీస్తు , తన సిలువ రక్తముచేత సందిచేసి, తన మాంసయుక్తమైన దేహమందు పొందిన మరణమువలన మనలను దేవునితో సమాధానపరచిరి. [కొలొస్స 1:19-22].

iii. **ఆంత్రముల లోపలి క్రొవ్వు :**

ఆంత్రముల లోపలి క్రొవ్వు : "ఆంత్రములు" లేక "ప్రేగులు" కనికరమును చూపుచున్నవి [యెషయా 16:11]. ఇక్కడ "ఆంత్రములు" ఇతరులమీదగల కనికరమును కాదు గాని, తన కొరకు ఇతరులు చింతించుట లేదు అను తలంపుతో తన యెడల తాను సానుభూతి చూపించుకొని, సమాధానమును పోగొట్టుకొనుటను చూపుచున్నది. ఒక మనుష్యునియొక్క సమాధానముకాపాడబడవలెననినయెడల, ఇది అతని యొద్దనుండి పూర్తిగా తొలగింపబడవలెను.

iv. **.ఆంత్రములమీది క్రొవ్వు** :

ఆంత్రములమీది క్రొవ్వు : ఇది, ఒకడు తన హృదయాంతరంగములో సౌకర్యమైన, సుఖబోగమైన జీవితము చేయవలెనను కోరికను చూపుచున్నది.

ఇది మనలోనుండి తొలగింపబడవలెను. దీనినే పరి. పౌలు తిమోతికి వ్రాయునప్పుడు, "సుఖభోగములయందు ప్రవర్తించునది బ్రతుకుచుండియు చచ్చిన దైయుండును". అని I తిమోతీ 5:6 లో హెచ్చరించుచున్నాడు. కాబట్టి, మనము సుఖభోగజీవితము చేయవలెనను వాంచను దహించవలెను. లేనియెడల నా శాంతినే మీకిచ్చుచున్నాను. లోకమిచ్చునట్టుగా నేను మీకు అనుగ్రహించుట లేదు [యోహాను 14:27] అని యేసు చెప్పిన ఆ సంపూర్ణ సమాధానమును మనము పొందలేము. ఇంకను ఆయన, తనయందు మనకు సమాధానము కలుగుననియు; అయితే లోకములో మనకు శ్రమ కలుగుననియు చెప్పెను [యోహాను 16:33]

v. **.రెండు మూత్రగ్రంధులు** :

రెండు మూత్రగ్రంధులు, మనుష్యునియొక్క రహస్య జీవితముయొక్క లోతును చూపుచున్నవి. ఒక మనుష్యుడు తనలో లోతైన సమాధానమును అనుభవించవలెనని నయెడల, అతడు తన హృదయాంతరంగములో మరుగైయున్న రహస్యములను బలిపీఠముమీద ఉంచవలెను.

vi. **మూత్రగ్రంధులమీదను డొక్కలమీదనున్న క్రొవ్వు** :

మూత్రగ్రంధులమీదను డొక్కలమీదనున్న క్రొవ్వు : ఇది, ఒకడు తన్నుతానే గొప్పవాడనని యెంచుకొని, తన సొంత పదవిని, స్థితిని కాపాడుకొనుటకు ప్రయాసపడుటను చూపుచున్నది. అన్ని పరిస్థితులలోను, మనము అవమానపరచబడునప్పుడు కూడా, మన సమాధానమును కాపాడుకొనవలెనని నయెడల,మనోభావము మనలోనుండి తొలగిపోవలెను.

vii. **కాలేజముమీదను మూత్రగ్రంధులమీదనున్న వప :**

కాలేజముమీదను మూత్రగ్రంధులమీదనున్న వప : ఇది, ఒకడు తన సొంత ప్రాణమును కాపాడుకొన ప్రయాసపడుటను చూపుచున్నది. "తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దాని పోగొట్టుకొనును" [మత్త 16:25] అని యేసు చెప్పెను. ఈ స్వభావము మనలో ఉన్నయెడల, మనము మన సమాధానమును పోగొట్టుకొందుము. కావట్టి, ఈ స్వభావము దహింపబడవలెను.

క్రీస్తుయొక్క రహస్య రాకడయందు సమాధానముతో [శాంతముతో] ఆయన యెదుట కనబడునట్లు మనము జాగ్రత్తగా నుండవలెననుటను సమాధానబలి బయలుపరచుచున్నది [II పేతురు 3:14]

\- - - - - -

Standard - 11 పాఠము - 6

## **పాపపరిహారార్థబలి** [లేవీయ. అధ్యా. 4]

**I. ముఖ్యమైన వచనము :**

**హెబ్రీయులకు 10:26,27 :-** మనము సత్యమును గూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి ఇకను ఉండదు. గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోదులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును.

**II. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. పాపపరిహారార్థబలి దేనిని సూచించుచున్నది ?

   మనము క్రీస్తుయందు దేవుని నీతిఅగునట్లు పాపమెరుగని క్రీస్తు మన కోసము పాపపరిహారార్థబలి యగుటను పాపపరిహారార్థబలి సూచించుచున్నది [II కొరింథీ 5:21]. ఈ దేవుని నీతి అనునది పాపమెరుగని స్థితియై యున్నది.

2. ఎవరు చేయు పాపములకు పరిహారము ఉండదు ? [లేక] క్షమాపన లేదు ?

   పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన తరువాత, దేవుని బిడ్డలు బుద్ధి పూర్వకముగా పాపము చేయుటలేదు. అట్టి పాపములకు పరిహారము ఉండదు [హెబ్రీ 10:26, 27].

3. ఏఏ పాపములు కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు పాపపరిహారార్థబలి అర్పింపబడవలెను ?

   దేవుని బిడ్డలు తమ అజ్ఞానముచేత చేసిన పాపములకొరకు, తమ మానసిక వ్యవస్థను గెలుచు పాపముల కొరకును [కొలొస్స 3:5], తమ అలవాటులలొ చేయు పాపములకొరకు [రోమా 8:13] ప్రాయశ్చిత్తము చేయుటకు పాపపరిహారార్థబలి అర్పింపబడు చున్నది.

4. ఒకయాజకుని పాపము దేనికి సమానముగాయున్నది? దానిని దేనివలన గ్రహించగలము
?

ఒక యాజకుడు చేయు పాపము సమాజమంతయు చేయు పాపమునకు సమముగా యున్నది. ఇది వారు అర్పించు బలి మూలముగా మనము తెలుసుకొన గలము. ఏలయనగా, ఒక యాజకుడు పాపము చేసినయెడల అతడు ఒక నిర్దోషమైన కోడెదూడను తీసుకొనిరావలెను [లేవీయ 4:3]. అదే విధముగా సంఘమంతయు పాపము చేసిన యెడల ఒక నిర్దోషమైన కోడెదూడను తీసుకొనిరావలెను [లేవీయ 4:13,14].

5. యాజకుడు, సమాజము - వీరియొక్క పాపమువలన ప్రత్యక్షపు గుడారములో అపవిత్రపర్చబడు స్థలములు ఎన్ని ? అవి ఏవి ?

యాజకుడు, సమాజము - వీరియొక్క పాపమువలన ప్రత్యక్షపు గుడారములో మూడు స్థలములు అపవిత్రపరచబడుచున్నవి.[లేవీయ 4:6,7,17.18]. అవేవనగా :-

**1**. అడ్డుతెర **2**. దూపవేదిక **3**. ఇత్తడి బలిపీఠము

6. అడ్డుతెర దేనిని సూచించుచున్నది ? అది ఏ విధముగా అపవిత్రమగుచున్నది ?

అడ్డుతెర క్రీస్తుయొక్క శరీరమును సూచించుచున్నది. ఒక యాజకుడు లేక సమాజము పాపము చేసినయెడల సంఘము అపవిత్రపరచబడుచున్నది.

7. అడ్డుతెర యెదుట రక్తము ఎన్ని మారులు ప్రోక్షింపబడవలెను ? దాని ఆత్మీయ అర్ధమేమి ?

అడ్డుతెర యెదుట రక్తము యేడు మారులు ప్రోక్షింపబడవలెను [లేవీయ 4:6,17]. యేడు సంపూర్ణమును చూపుచున్నది. సంఘము పరిశుద్ధతయొక్క సంపూర్ణమైన స్థితికి తీసికొనిరాబడువరకు.రక్తము చేత పరిశుద్ధ పరచబడుచుండవలెను. [హెబ్రీ 10:19,20]

8. ధూపవేదిక దేనిని చూపుచున్నది ?

ధూపవేదిక కృతజ్ఞతగల హృదయమును, ఒకడు ప్రార్ధనలో తన ప్రాణమును కుమ్మరించు అనుభవమును చూపుచున్నది.

9. సంఘములో ఒక మనుష్యుని పాపమువలన ధూపవేదిక యొక్క ఏ అనుభవములు నష్టపడుచున్నవి ?

సంఘములో ఒక మనుష్యుని పాపమువలన ధూపవేదిక యొక్క కృతజ్ఞతగల హృదయమును, ప్రార్ధనా జీవితము నష్టమగుచున్నవి. [సిలబస్]

10. ధూపవేదిక కొమ్ములు దేనిని చూపుచున్నవి ? వాటిమీద రక్తము చమురుట దేనిని చూపుచున్నది ?

ధూపవేదిక కొమ్ములు, ఇట్టి కృతజ్ఞతగల జీవితమువలనను, ప్రార్ధనా జీవితము వలనను మనము పొందు "బలమును" చూపుచున్నవి. ధూపవేదిక కొమ్ములమీద రక్తము చమురుట [లేవీయ 4:3], పరిశుద్ధపరచబడుట ద్వారా సంఘమును తన శక్తిని మరల పొందుటను చూపుచున్నది.

11. ఇత్తడి బలిపీఠము దేనిని చూపుచున్నది ? అది ఎప్పుడు అపవిత్రపడుచున్నది ?

ఇత్తడి బలిపీఠము అనునది క్రీస్తును, సంఘమును సూచించుచున్నది. మనము పరిశుద్ధాత్మ అభిషేకము పొందునప్పుడు [I కొరింధీ 12:13,27] మనము క్రీస్తుయొక్క శరీరమైన సంఘములో ఒక అవయవమగుచున్నాము. సంఘములో అవయవము అయిన మనము పాపము చేసినప్పుడు సంఘమైన ఇత్తడి బలిపీఠము అపవిత్రపడుచున్నది.

12. పాపమువలన అపవిత్రపరచబడిన బలిపీఠమైన సంఘము అనునది మొదటి స్థితికి మరల తీసుకొనిరావలెననిన ఏమి చేయవలెను ?

పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన ఒక వ్యక్తియొక్క పాపమువలన, పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధపరచబడి దేవునికి ప్రీతికరమైన బలి అవ్వవలసిన అన్యజనులు అను అర్పణ [సంఘము], అపవిత్రపరచబడుచున్నది. పశువుయొక్క రక్తమంతయు బలిపీఠము అడుగున పోయబడునట్లుగా [లేవీయ 4:18], సంఘము అనునది మొదటి స్థితికి మరల తీసుకొనిరాబడవలెనని, అక్రమమును భరించు పరిశుద్ధులు సమస్తమును, తమ రక్తమంతటినికూడ వ్యయము చేయవలెను.

13. పాపపరిహ్రారార్ధ బలియందు కోడెలో దహింపబడవలసిన అవయవములు ఏవి ?

పాపపరిహ్రారార్ధబలియందు కోడెలో క్రింద చెప్పబడిన లోపలి అవయములు దహింపబడవలెను.

1. ఆత్రములలోని క్రొవ్వు
2. ఆత్రములమీది క్రొవ్వు
3. రెండు మూత్రగ్రంధులు
4. వాటిమీది డొక్కలపైనున్న క్రొవ్వు
5. మూత్రగ్రంధులపైనున్న కాలేజముమీది వప

14. పాపపరిహారార్ధ బలిలో దహింపబడు కోడె లోపలి అవయములును శరీరము కాల్చివేయబడవలెను. దీని ఆత్మీయ అర్ధమేమి ?

మన శరీరము, ఆత్మ, జీవము పాపమునుండి విడిపింపబడవలె ననుటను చూపుటకొరకు కోడెయొక్క లోపలి అవయవములును, శరీరమును కాల్చివేయబడు చున్నవి.

15. పాపపరిహారార్థ బలిలో దహింపబడు కోడెలో ఏవి పాళెముపెలుపల కాల్చివేయవలెను ? దాని ఆత్మీయ అర్థమేమి ?

కోడెయొక్క శరీరమును, దాని చర్మమును, దాని శేషమంతయు పాళెము పెలుపల కాల్చివేయవలెను అనునది [లేవీ 4:11,12], మనము క్రీస్తుతోపాటు నిందలను, శ్రమలను అనుభవించుటను చూపుచున్నది [హెబ్రీ 13:12,13].

## III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. ఎవరి పాపములకు ప్రాయశ్చిత్తము [క్షమాపణ] లేదు ? వివరించుము.

పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన తరువాత, దేవుని బిడ్డలు బుద్ధి పూర్వకముగా పాపము చేయుటలేదు. అట్టి పాపములకు పరిహారము ఉండదు.ఎందుకనగా దేవుని బిడ్డలు తమ అజ్ఞానముచేత చేసిన పాపముల కొరకు, తమ మానసిక వ్యవస్థను గెలుచు పాపముల కొరకును [కొలొస్స 3:5], తమ అలవాటులలొ చేయు పాపములకొరకు [రోమా 8:13] ప్రాయశ్చిత్తము చేయుటకు పాపపరిహారార్థబలి అర్పింపబడుచున్నది. ఈ విధముగా దండింపబడి గ్రహింపజేయబడి, సత్యములోనికి నడిపింపబడు దేవుని పిల్లలు దురభిమానముగా [బుద్ధిపూర్వకముగా] పాపము చేయుటలేదు. అయితే కొందరు హృదయమును కఠినపరచుకొని దేవునియొక్క మాటలకు, పరిశుద్ధాత్మయుక్క ఆలోచ నలకు లోబడక బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల అట్టి పాపములకు పరిహారము లేక క్షమాపణ ఉండదు. ఉదా: అభిషేకించబడిన యాజకుడైన ఏలీని చెప్పవచ్చును. అతనిని దేవుడు హెచ్చరించినప్పటికిని అతడు తన కుమారులను దండించి అదుపుచేయలేక పోయెను [I సమూ 3:16].

అభిషేకించబడిన యాజకులైన అతని కుమారులు దురభిమానముగా పాపము చేయుచు వచ్చిరి. దానినిబట్టి ఏలీ కుటుంభికులు చేయు అతిక్రమములు ఎన్నటికిని బలిద్వారాను, లేక కానుకల ద్వారాను పరిహారము లేదు అని దేవుడు చెప్పెను. దీనిని బట్టి పరిశుద్ధాత్మ అభిషేకము పొందిన దేవుని బిడ్డలు బుద్ధిపూర్వకముగాను దురభిమానము గాను పాపము చేసిన యెడల వారియొక్క పాపములు క్షమించబడవు అని గ్రహించుకొను చున్నాము.

2. పాపపరిహారార్థ బలి అర్పించుటకు ఎవరెవరు ఎటువంటి బలి వస్తువులు అర్పింపవలెను ?. .

. పాపముచేయు వ్యాక్తి వారు అర్పింపవలసిన బలి వస్తువులు :-

1. యాజకుడు [లేవీ 4:3] - నిర్దోషమైన ఒక కోడెదూడ
2. సమాజము [లేవీ 4:13,14] - నిర్దోషమైన ఒక కోడెదూడ
3. అధికారి [లేవీ 4:22,23] - నిర్దోషమైన ఒక మేక పిల్ల
4. సామాన్య జనులలో [దేశస్థులలో] ఒకడు - నిర్దోషమైన ఆడు మేక పిల్లను

**IV. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :**

1. యాజకుడు, సమాజము -వీరియొక్క పాపమువలన ప్రత్యక్షపు గుడారములో అపవిత్రపరచబడు స్థలములు ఏన్ని? అవి ఏవి ? మరల వాటియొక్క సంపూర్ణ పరిశుద్ధత స్థితికి తెచ్చుటకు ఏమి చేయవలెను ?

యాజకుడు, సమాజము - వీరియొక్క పాపమువలన ప్రత్యక్షపు గుడారములో మూడు స్థలములు అపవిత్రపరచబడుచున్నవి.[లేవీయ 4:6,7,17.18]. అవేవనగా :-

**1**. అడ్డుతెర **2**. దూపవేదిక **3**. ఇత్తడి బలిపీఠము

**అడ్డుతెర** - క్రీస్తుయొక్క శరీరమును సూచించుచున్నది. ఒక యాజకుడు లేక సమాజము పాపము చేసిన యెడల సంఘము అపవిత్రపరచబడుచున్నది. అడ్డుతెర యెదుట రక్తము యేడు మారులు ప్రోక్షింపబడవలెను [లేవీయ 4:6,17] యేడు సంపూర్ణమును చూపు చున్నది. సంఘము పరిశుద్ధతయొక్క సంపూర్ణమైన స్థితికి తీసికొనిరాబడువరకు.రక్తము చేత పరిశుద్ధపరచబడుచుండవలెను. [హెబ్రీ 10:19,20]

**దూపవేదిక :** దూపవేదిక కొమ్ముల‌మీద రక్తము చమరబడెను. ధూపవేదిక కృతజ్ఞతగల హృదయమును, ఒకడు ప్రార్థనలో తన ప్రాణమును కుమ్మరించు అనుభవమును చూపు చున్నది. సంఘములో ఒక మనుష్యుని పాపము వలన ధూపవేదిక యొక్క కృతజ్ఞతగల హృదయమును, ప్రార్థనా జీవితము నష్టమగుచున్నవి .ధూపవేదిక కొమ్ములు, ఇట్టి కృతజ్ఞతగల జీవితమువలనను, ప్రార్థనా జీవితమువలనను మనము పొందు "బలమును" చూపుచున్నవి. ధూపవేదిక కొమ్ములమీద రక్తము చమురుట [లేవీయ 4:3], పరిశుద్ధ పరచబడుటద్వారా సంఘమును తన శక్తిని మరల పొందుటను చూపుచున్నది.

**ఇత్తడి బలిపీటము :** పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన ఒక వ్యక్తియొక్క పాపము వలన, పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధపరచబడి దేవునికి ప్రీతికరమైన బలి అవ్వవలసిన అన్యజనులు అను అర్పణ [సంఘము], అపవిత్రపరచబడుచున్నది.పశువుయొక్క

రక్తమంతయు బలిపీఠము అడుగున పోయబడునట్లుగా [లేవీయ 4:18], సంఘము అనునది మొదటి స్థితికి మరల తీసుకొనిరాబడవలెనని, అక్రమమును భరించు పరిశుద్ధులు సమస్తమును, తమ రక్తమంతటినికూడ వ్యయము చేయవలెను.

Standard - 11 పాఠము - 7

## అపరాధపరిహారార్ధ బలి [లేవీ. అధ్యా. 5; 7:1-7]

**I. <u>ముఖ్యమైన వచనములు</u>**

**<u>యెషయా 53:5,6 :-</u>** మన యతిక్రమములనుబట్టి అతడు గాయపరచబడెను. మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్ధమైన శిక్ష ఆయన మీద పడెను. మనమందరము గొర్రెలవలె త్రోవతప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను.

**II. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :</u>**

1. అపరాధపరిహారార్ధబలి అనగా ఏమి ? లేక అపరాధపరిహారార్ధబలి ఎప్పుడు అర్పించవలెను ?

అపరాధపరిహారార్ధబలి యనునది, ఒక మనుష్యుడు అజ్ఞానముచేత చేసిన ఒక కార్యమును, తన జ్ఞానాభివృద్ధికి తగిన విధముగా దేవునికి విరోధమైన నేరము లేక అపరాధమని తదుపరి గ్రహించుకొనినయెడల, దానికొరకు అతడు అర్పించు బలి యగును.

2. పాత నిబంధనలో హద్దు మీరి క్రియచేసి నేరమునకు లోనైనవారు ఎవరు ? వారి పేర్లను వ్రాయుము ?

పాత నిబంధనలో హద్దు మీరి క్రియచేసి నేరమునకు లోనైనవారు మిర్యాము. అహరోను, దావీదు [సంఖ్యా12:1,2, II సమూ 24:1-10]

3. ఎప్పుడు హద్దు మీరుట అను పాపను కలుగుచున్నది ?

అపరాధపరిహారార్ధబలిని ఆంగ్లములో "Trespass Ojjering" అని చెప్పబడియున్నది. "Trespass" అను పదమునకు "హద్దు మీరుట" అని అర్ధము. పరిశుద్ధులు తమ హద్దుకు మీరి క్రియచేయుటవలన "హద్దు మీరుట" అను పాపము కలుగుచున్నది..

4. క్రొత్త నిబంధనలో దేవునికి సేవచేయువాడు ఏ విధముగా హద్దు మీరుచున్నాడు ?

క్రొత్తనిబంధనలో ప్రతియొక్కరును తాము పిలువబడిన స్థితిలో తమ సేవను చేయవలెను. లేనియెడల వారు హద్దు మీరుటకు లోనగుదురు.

5. అపరాధపరిహారార్థబలి వస్తువులు ఏవి? వాక్యాధారమిమ్ము ?

i. ధనవంతుడు - మందలోనుండి ఆడు గొఱ్ఱెపిల్ల లేక ఆడు మేక పిల్ల

2. పేదవాడు - రెండు తెల్ల గువ్వలు లేక రెండు పావురపు పిల్లలు

3. నిరు పేదవాడు - తూమెడు గోదుమపిండిలో పదియవ వంతు [లేవీయ 5:6, 7, 11]

6. పాపము [అపరాధము లేక అతిక్రమము] ఒకే పరిమాణముగా యున్నను అర్పించబడ వలసిన బలి ఎటివంటిదిగా యుండవలెను ?

పాపము [అపరాధము లేక అతిక్రమము] ఒకే పరిమాణముగా యున్నను అర్పించబడవలసిన బలి ప్రతివానియొక్క స్తోమతకొలదిగా యుండవలెను.

**III. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. ఎప్పుడు హద్దు మీరుట అను పాపము కలుగుచున్నది ? పాత నిబంధనలో హద్దు మీరి క్రియచేసి నేరమునకు లోనైనవారు ఎవరు ? పేర్లు వ్రాసి, వాక్యాధారమిమ్ము ?

అపరాధపరిహారార్థబలిని ఆంగ్లములో "Trespass Ojjering" అని చెప్పబడి యున్నది. "Trespass" అను పదమునకు "హద్దు మీరుట" అని అర్థము. పరిశుద్ధులు తమ హద్దుకు మీరి క్రియచేయుటవలన "హద్దు మీరుట" అను పాపము కలుగుచున్నది.. పాత నిబంధనలో హద్దు మీరి క్రియచేసి నేరమునకు లోనైనవారు **మిర్యాము. అహరోను దావీదు** [సంఖ్యా 12:1,2] , [II సమూ 24:1-10]

2. క్రొత్తనిబంధనలో ప్రతియొక్కరును తాము పిలువబడిన స్థితిలో తమ సేవను చేయవలెను అనునది పాత నిబంధనలో ఏ విధముగా వివరించభడియున్నది ?

క్రొత్తనిబంధనలో ప్రతియొక్కరును తాము పిలువబడిన స్థితిలో తమ సేవను చేయవలెను అనునది పాత నిబంధనలో పలు సందర్భములలో వివరించబడియున్నది. దండు ప్రయాణమైనప్పుడు, అహరోను అతని కుమారులును వచ్చి కప్పుతెరను దించి, దానితో సాక్ష్యపు మందసమును కప్పవలెను. వారు సేవ సంబంధమైన ఉపకరణములన్నిటిని కప్పుట ముగించిన తరువాత కహాతీయులు వచ్చి వాటిని మోయవలెను. అవి కప్పబడుచు న్నప్పుడు కహాతీయులు వాటిని చూచినయెడల, అది ఒక అతిక్రమము లేక అపరాధ మగును [సంఖ్యా 4:15,20]. దీనినిబట్టి క్రొత్తనిబంధనలో ప్రతి యొక్కరును తాము పిలువ

బడిన స్థితిలో తమ సేవను చేయవలెను అని గ్రహింపజేయబడుచున్నాము.

3. మనము ఏ విధముగా గొర్రెలవలె త్రోవ తప్పి తిరుగువారమగుచున్నాము ? ఈ అతిక్రమములనుండి మనము ఏ విధముగా శుద్ధీకరించుకొని అతి పరిశుద్ధస్థలములోనికి ప్రవేశించుటకు అర్హులముగా మార్చబడుచున్నాము ?

గొర్రె, మందను వెంబడించు గుణము గలది. మనముకూడ గుంపుతో చేరి యుండుటవలనను, ఇతరులయొక్క పాపములలో అజ్ఞానముచేత చిక్కుకొనుట వలనను అతిక్రమమునకు లోనగువారముగా యున్నాము. మనము ఈ విధముగా గొర్రెలవలె త్రోవతప్పి తిరుగువారమగుదుము. మనలను పరిశుద్ధపరచుటకు అపరాధ పరిహారార్థబలియైన యేసుమీద ఇట్టి అతిక్రమములన్నియు మోపబడెను. [యెషయా 53:6]. మన అపరాధములను ఒప్పుకొని మనలము పరిశుద్ధపరచుకొని, మన స్వంత జీవితమును కాపాడుకొనుటవలన అతిపరిశుద్ధస్థలములోనికి ప్రవేశించుటకు మనము అర్హులముగా మార్చబడుదుము.

4. లేవీయకాండము 5:1-4 లో, ఏయే అపరాధములకొరకు బలి అర్పించబడవలెనని మనము చదువుచున్నాము ?

లేవీయకాండము 5:1-4 లో, చెప్పబడిన క్రింది అపరాధములకొరకు బలి అర్పించబడవలెను.

[i]. ఒకడు ఒట్టుపెట్టుకొనినవాడై తాను చూచినదానిగూర్చిగాని తనకు తెలిసిన దానిగూర్చిగాని సాక్షియైయుండి దానిని తెలియజేయక అతడు పాపము చేసినయెడల అతడు తన దోషశిక్షను భరించును.

[ii]. ఒకడు ఏ అపవిత్ర వస్తువునైనను ముట్టినయెడల, అది అపవిత్రమృగ కళేబరమేగాని అపవిత్ర పశువు కళేవరమేగాని అపవిత్రమైన ప్రాకెడు జంతువు కళేబరమే గాని అది అపవిత్రమని తనకు తెలియకపోయినను అతడు అపవిత్రుడై అపరాధియగును.

[iii]. మనుష్యులకు తగులు పవిత్రతలలో ఏదైనను ఒకనికి తెలియకుండ అంటిన యెడల, అనగా ఒకనికి అపవిత్రత కలిగినయెడల ఆ సంఘతి తెలిసినతరువాత వాడు అపరాధియగును.

[iv]. మరియు కీడైనను మేలైనను, మనుష్యులు వ్యార్థముగా ఒట్టుపెట్టుకొని చేసెదమని పలుకు మాటలలో మరి దేనినైనను యోచింపక చేసెదనని యొకడు పెదవులతో ఒకడు వ్యర్థముగా ఒట్టుపెట్టుకొనినయెడల, అది తెలిసిన తరువాత వాదు అపరాధియగును

- - - - -

Standard - 11 పాఠము - 8

# కాల నియమములు [యుగములు] [భాగము - I]

**I. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. కాల నియమము అనగా ఏమి ?

   కాల నియమము అనునది, దేవుడు తన జనులతో ఒక గుర్తింపబడిన నియమము లేక కట్టడ మూలముగా వ్యవహరించి, వారిని ఆ నియమముచేత తీర్పు తీర్చు ఒక గుర్తింప బడిన కాల పరిమితియగును. ఆ యా కాలనియమములో జీవించిన జనులు ఆ యా కాలమందున్న నియమమును గైకొనవలసి యుండెను.

2. మత్తయి 28:20 లో చెప్పబడిన యుగము అనునది దేనిని చూపుచున్నది ?

   మత్తయి 28:20 లో చెప్పబడిన "యుగము" [యుగసమాప్తి] అనునది ఒక గుర్తింపబడిన కాలముయొక్క అంతమును చూపుచున్నది.

3. దేవుడు దూతలను ఎప్పుడు సృష్టించను ? వాక్యాధారమిమ్ము ?

   నరుని సిష్టించుటకు ముందు దేవుడు, దూతలను సృష్టించెను [యోబు 38: 4:7]

4. దూతలు సేవకులైన ఆత్మలు అని ఎందుకు పిలువబడుచున్నారు ?

   దూతలు దేవునికి సేవ చేయుటవలనను, రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి సేవకులైన ఆత్మలుగాయుండుటకు సృష్టించబడినందున [హెబ్రీ 1:14] ఆ విధముగా పిలువబడిరి.

5. దూతలు సంపూర్ణతను మెట్టుమెట్టుగా పొందవలసిన ఆవశ్యకత ఎందుకు లేకుండెను ?

   దూతలు తమకు నియమించబడిన సంపూర్ణతతో సృష్టించబడిరి. అందువలన సంపూర్ణతను మెట్టుమెట్టుగా పొందవలసిన ఆవశ్యకత వారికి లేకుండెను [యెహే 28:14,15]

6. దేవదూతల పరిపాలనలోయున్న నాలుగు విభాగములు ఏవి ?

**1**. సింహాసనములు **2**, ప్రభుత్వములు **3**. ప్రధానులు **4**. అధికారములు [కొలొ1:16; ఎఫే 1:20-21]

7. దూతలయొక్క శోధన కాలములో వారికి ఏమి సంభవించెను ?

దూతలకు ఒక శోధన కాలముండెను. అందులో నమ్మకముగాయుండి జయము పొందినవారు పరిశుద్ధ దూతలుగా నేటికిని ఉన్నారు. ఇతరులైతే శోధనలో పడిపోయి అపవాధిగాను, వాని సైన్యములుగాను మారిపోయిరి.

[యెషయా 14:12-15; యెహె 28:12-17; II పేతురు 2:4].

8. దూతలు పడిపోవుటవలన భూమికి ఏమి సంభవించెను ? పడిపోయిన దూతలకు నిత్యమందు ఏది సిద్ధపరచబడి యున్నది ?

దూతలు పడిపోవుటవలన భూమి నిరాకారముగాను శూన్యముగాను మారిపోయెను. [ఆది1:2]. పడిపోయిన దూతలకు నిత్యాగ్ని సిద్ధపరచబడియున్నది. [మత్తయి 25:41].

9. కాల నియమములు ఎన్ని? అవి ఏవి? కాలనియమములు ఎప్పటినుండి ఎంతవరకున్న కాలమును చూపుచున్నది ?

కాలనియమములు **నాలుగు** - **1**. దూతల కాల నియమము **2**. అజ్ఞాన కాల నియమము **3**. మనస్సాక్షి కాల నియమము **4**. ధర్మశాస్త్ర కాల నియమము,

1. **దూతల కాల నియమము** అనునది మనుష్యని సృష్టించుటకుముందే దేవుడు దూతలను సృష్టించిన కాలము మొదలుకొని, దూతలు పడిపోవువరకున్న కాలము..

2. **అజ్ఞాన కాల నియమము** అనునది, దూతలు పడిపోయిన కాలము మొదలుకొని మనుష్యుడు పడిపోయిన వరకున్న కాలము..

3. **మనసాక్షి కాల నియమము** ఇది మనుష్యుడు పడిపోయినది మొదలుకొని మోషె వరకుగల కాలము [రోమా 5:12,14].

4. **ధర్మశాస్త్ర కాల నియమము** ఇది, మోషె మొదలుకొని బాప్తీస్మమిచ్చు యోహాను వరకుగల కాలము [లూకా 16:16].

10. మనుష్యుడు ఏ విధముగా ఎట్లు ఎదుగవలెనని దేవుడు కోరెను ?

మనుష్యుడు జీవవృక్ష ఫలమును తిని దేవునియొక్క సంపూర్ణతకు ఎదుగవలెనని దేవుడు కోరెను.[సిలబస్].

11. మనుష్యుడు ఎప్పుడు ఆత్మీయ మరణమును పొందెను ? [లేక] మనుష్యుడు ఏ విధముగా తాను పొందిన ఆశీర్వాదములను పోగొట్టుకొనెను ?

దేవునిచేత నిషేదించబడిన వృక్షఫలములను తిని ఆత్మీయ మరణమును పొందెను. అతడు తాను పొందిన ఆశీర్వాదములన్నిటిని పోగొట్టుకొనెను. [సిలబస్]

12. మనసాక్షి కాలములో జీవించిన జనులు ఏ విధముగా తీర్పు తీర్చబడిరి ?

మనస్సాక్షి కాలములో జీవించిన జనులు వారి మనసస్సాక్షియే వారికి ధర్మశాస్త్రముగా యుండెను. ఆ కాలములోవారి మనస్సాక్షి సాక్షమిచ్చుచుండగ, వారి తలంపులు ఒక దానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండెను. [రోమా 2:15].

13. .మనస్సాక్షి కాలములో జీవించిన నీతిమంతుల పేర్లను వ్రాయుము ?

హేబేలు, హానోకు, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేబు మొదలైనవారు మనసాక్షి కాలములో జీవించిన నీతిమంతులు. [సిలబస్].

14. మనుష్యుని ఎప్పుడు పాపమరణములు ఏలెను ?

మనుష్యుడు తన మనస్సాక్షికి విరోధముగా సాహసించి పాపము చేసినందున అతనిని పాపమరణము ఏలెను.

15. ధర్మశాస్త్రము ఎందుకు ఇవ్వబడెను ?

మనుష్యునియొక్క హృదయకాఠిన్యమునుబట్టి ధర్మశాస్త్రమివ్వబడెను. [మత్తయి 19:8]

16. ధర్మశాస్త్రము ఎవరికి ఇవ్వబడెను ?

ధర్మశాస్త్రము ధర్మవిరోధులకును, అవిధేయులకును నియమింపబడెను [I తిమో 1:6-11]. . ఇది, ఇశ్రాయేలీయులకు మాత్రమే ఇవ్వబడెను [ద్వితీ 4:8].

17. పాపమునకు ఎప్పుడు జీవము వచ్చెను ?

ఆజ్ఞ వచ్చినప్పుడు పాపమునకు మరల జీవము వచ్చెను [రోమా 7:9].

18. [a] ధర్మశాస్త్రము వలన మనుష్యుడు సంపూర్ణసిద్ధి పొందగలిగెనా ?

[b] ధర్మశాస్త్రమునకు సమాప్తి ఎవరు ?

[a] లేదు. ఏ మనుష్యుడును ధర్మశాస్త్రము వలన సంపూర్ణసిద్ధి పొందలేదు [హెబ్రీ 7:18,19].

[b] క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు [రోమా 10:4]

19. కాల నియమములు మొత్తము ఎన్ని ? అవి ఏవి ?

కాల నియమములు పది [10] అవేవనగా :-

| | |
|---|---|
| 1. దూతల కాల నియమము | 6. కృపా కాల నియమము |
| 2. అజ్ఞాన కాల నియమము | 7. శ్రమల కాల నియమము |
| 3. మనస్సాక్షి కాల నియమము | 8. మహా శ్రమల కాలనియమము |
| 4. ధర్మశాస్త్ర కాల నియమము | 9. వెయ్యి సంవత్సరముల పరిపాలన |
| 5. మధ్య కాల నియమము | 10. నిత్యము |

## II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. దూతలయొక్క లక్షణములు వ్రాయుము ?

   1. దూతలు తమకు నియమించబడిన సంపూర్ణతతో సృష్టించబడిరి. అందువలన సంపూర్ణతను మెట్టుమెట్టుగా పొందవలసిన ఆవశ్యకత వారికి లేకుండెను [యెహె 28:14,15]
   2. దూతలు బలశూరులుగా సృష్టించబడిరి [కీర్త 103:20]. ఒకే రాత్రిలో 1,85,000 మంది అష్షూరీయులను ఒకే దూత హతము చేసెను [II రాజు 19:35].
   3. దూతలు పూర్ణ జ్ఞానముగలవారు [యెహె 28:12]
   4. దూతలు సంపూర్ణ సౌందర్యముగలవారుగా యుండిరి. అమూల్యమైన రత్నములతో అలంకరింపబడి యుండిరి. [యెహె28:12.13]. ఒక దూతయొక్క మహిమ భూమియంతయు ప్రకాశించెను[ప్రక18:1].
   5. దూతలకు ఒక స్వతంత్రమైన చిత్తము యుండెను [యెషయా 14:13,14].
   6. దూతలు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి సేవకులైన ఆత్మలుగా యుండుటకు సృష్టించబడిరి [హెబ్రీ 1:14].

2. మనసస్సాక్షి కాల నియమమును గురించి వ్రాయుము.

   మనుష్యుడు పడిపోయినది మొదలుకొని మోషె వరకుగల కాలము మనసస్సాక్షి కాలమగును. [రోమా 5:12,14]. ఆ కాలములో వారి మనసాక్షి సాక్షమిచ్చుచుండగ, వారి తలంపులు ఒక దానిమీద వకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండెను హేబేలు, హానోకు, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేబు మొదలైనవారు మనస్సాక్షి కాలములో జీవించిన నీతిమంతులు తమ మనస్సాక్షి తమకు ఆజ్ఞాపించిన

ప్రకారము జీవించిరి. వారి మనసస్సాక్షియే వారికి ధర్మశాస్త్రముగా యుండెను. మనుష్యుడు తన మనస్సాక్షికి విరోధముగా సాహసించి పాపము చేసినందున అతనిని పాపమరణము ఏలెను.

3. ధర్మశాస్త్ర కాల నియమమును గురించి వ్రాయుము.

ధర్మశాస్త్ర కాల నియమము, ఇది మోషె మొదలుకొని బాప్తీస్మమిచ్చు యోహాను వరకుగల కాలము [లూకా 16:16]. ఈ కాలమందు మనుష్యుడు ధర్మశాస్త్ర ప్రకారము నీతిమంతుడు లేక అనీతిమంతుడు అని తీర్పు తీర్చబడెను.. మనుష్యునియొక్క హృదయ కాఠిన్యమునుబట్టి ధర్మశాస్త్రమివ్వబడెను. [మత్తయి 19:8] .ధర్మశాస్త్రము ధర్మవిరోధు లకును, అవిధేయులకును నియమింపబడెను [I తిమో 1:6-11]. . ఇది, ఇశ్రాయేలీయులకు మాత్రమే ఇవ్వబడెను [ద్వితీ 4:8]. ఆజ్ఞ వచ్చినప్పుడు పాపమునకు మరల జీవము వచ్చెను [రోమా 7:9]. ఏ మనుష్యుడును ధర్మశాస్త్రము వలన సంపూర్ణసిద్ధి పొందలేదు
[హెబ్రీ 7:18,19]. క్రీస్తు ప్రత్యక్షమగువరకు ఇది ఇయ్యబడెను [గలతీ 3:18,19]. క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు [రోమా 10:4].

4. అజ్ఞాన కాలములో జీవించిన మనుష్యునికి కలిగిన 7 ఆశీర్వాదములను గురించి వ్రాయుము.

**మనుష్యునికి కలిగిన ఏడు ఆశీర్వాదములు** :-

1. **నిత్యజీవము** - మనుష్యుడు జీవ వృక్షముయొక్క ఫలమును తిని జీవములో ఎదుగవలెను
2. **దేవుని స్వరూపము** - . దేవుడు తన ప్రేమాస్వరూపమందు నరుని సృజించెను [ఆది 1:26,27].
3. **దేవునితో గల సహవాసము** - చల్లపూటను దేవుడు తోటలో సంచరించెను [ఆది 3:8]. మనుష్యుడు దేవునితో సహవాసము కలిగియుండెను.
4. **ఏలుబడి** - దేవుడు మనుష్యునితో సమస్తమును ఏలుమని చెప్పెను {ఆది 1:26,28].
5. **దేవుని మహిమ** - దేవుని మహిమ మనుష్యుని కమ్ముకొని యుండుటవలన అతడు దిగంబరిగా నుండినను సిగ్గు ఎరుగక యుండెను [ఆది 2:25].

6. **అమర్త్యత** - అతనికి వ్యాధియైనను, బలహీనతయైనను,వృద్ధాప్యమైనను, మరణమైనను లేకుండెను [ఆది 1:28].
7. **స్వాస్థ్యము** - సమస్తమును మనుష్యునికి స్వాస్థ్యముగా ఇవ్వబడెను [ఆది 1:28].

**III. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :**

1. దూతల కాల నియమము గురించి వ్రాయుము.
   1. నరుని సిష్టించుటకు ముందు దేవుడు, దూతలను సృష్టించెను [యోబు 38: 4:7]
   2. దూతలు తమకు నియమించబడిన సంపూర్ణతతో సృష్టించబడిరి. అందువలన సంపూర్ణతను మెట్టుమెట్టుగా పొందవలసిన ఆవశ్యకత వారికి లేకుండెను [యెహే 28:14,15]
   3. దూతలు బలశూరులుగా సృష్టించబడిరి [కీర్త 103:20]. ఒకే రాత్రిలో 1,85,000 మంది అష్షూరీయులను ఒకే దూత హతము చేసెను [II రాజు 19:35].
   4. దూతలు పూర్ణ జ్ఞానముగలవారు [యెహె 28:12]
   5. దూతలు సంపూర్ణ సౌందర్యముగలవారుగా యుండిరి. అమూల్యమైన రత్నములతో అలంకరింపబడి యుండిరి.[యెహె28:12.13]. ఒక దూతయొక్క మహిమ భూమియంతయు ప్రకాశించెను [ప్రక18:1].
   6. దూతలకు ఒక స్వతంత్రమైన చిత్తము యుండెను [యెషయా 14:13,14].
   7. దూతలు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి సేవకులైన ఆత్మలుగా యుండుటకు సృష్టించబడిరి [హెబ్రీ 1:14].

   దేవదూతల పరిపాలనలో నాలుగు విభాగములు ఉన్నవి :-

1. సింహాసనములు 2. ప్రభుత్వములు 3. ప్రధానులు 4. అధికారములు [కొలొస్స1:16; ఎఫేసి1-20,21].

దూతలకు ఒక శోధన కాలముండెను. అందులో నమ్మకముగాయుండి జయము పొందినవారు పరిశుద్ధ దూతలుగా నేటికిని ఉన్నారు. ఇతరులైతే శోధనలో పడిపోయి అపవాధిగాను, వాని సైన్యములుగాను మారిపోయిరి.[యెషయా 14:12-15; యెహె 28:12-17; II పేతురు 2:4].

దూతలు పడిపోవుటవలన భూమి నిరాకారముగాను శూన్యముగాను మారిపోయెను.[ఆది1:2]. పడిపోయిన దూతలకు నిత్యాగ్ని సిద్ధపరచబడియున్నది. [మత్తయి 25:41].

2. అజ్ఞాన కాల నియమమును గురించి వ్రాయుము.

1. దూతల కాల నియమము అనునది మనుష్యుని సృష్టించుటకు ముందే దేవుడు దూతలను సృష్టించిన కాలము మొదలుకొని, దూతలు పడిపోవువరకున్న కాలము..

2. దూతలు పడిపోవుటవలన నిరాకారముగాను శూన్యముగాను మారిపోయిన ఈ భూమిని దేవుడు పురోభివృద్ధిచేసి, నూతనపరచటను గురించి ఆదికాండము 1,2 అధ్యాయములలో మనము చూచుచున్నాము.

3. ఆరవ దినమున దేవుని స్వరూపమందు, పోలికెచొప్పున నరుడు సృష్టింపబడెను.

4. అతనికి కలిగిన యేడు ఆశీర్వాదములు :-

    1. **నిత్యజీవము** - మనుష్యుడు జీవ వృక్షముయొక్క ఫలమును తిని జీవములో ఎదుగవలెను

    2. **దేవుని స్వరూపము** -దేవుడు తన ప్రేమాస్వరూపమందు నరుని సృజించెను[ఆది1:26,27].

    3. **దేవునితో గల సహవాసము** - చల్లపూటను దేవుడు తోటలో సంచరించెను [ఆది 3:8]. మనుష్యుడు దేవునితో సహవాసము కలిగియుండెను.

    4. **ఏలుబడి** - దేవుడు మనుష్యునితో సమస్తమును ఏలుమని చెప్పెను {ఆది 1:26,28].

    5. **దేవుని మహిమ** - దేవుని మహిమ మనుష్యుని కమ్ముకొని యుండుటవలన అతడు దిగంబరిగా నుండినను సిగ్గు ఎరుగక యుండెను [ఆది 2:25].

    6. **అమర్త్యత** - అతనికి వ్యాధియైనను, బలహీనతయైనను, వృద్ధాప్యమైనను, మరణమైనను లేకుండెను [ఆది 1:28].

    7. **స్వాస్థ్యము** - సమస్తమును మనుష్యునికి స్వాస్థ్యముగా ఇవ్వబడెను [ఆది 1:28].

5. మనుష్యుడు జీవవృక్ష ఫలమును తిని దేవునియొక్క సంపూర్ణతకు ఎదుగవలెనని దేవుడు కోరెను.

6. అందుకు బదులుగా అతడు దేవునిచేత నిషేదించబడిన వృక్షఫలములను తిని

ఆత్మీయ మరణమును పొందెను. అతడు తాను పొందిన ఆశీర్వాదములన్నిటిని పోగొట్టుకొనెను.

\- - - - - -

Standard - 11 పాఠము - 9

## కాల నియమములు [యుగములు]

[భాగము II]

**I. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. యేసు ఏ కాల నియమములో జీవించెను ? యేసు ఏ సంతతిలో పుట్టెను ?

   యేసు మధ్య కాల నియమములో జీవించెను. యేసు అబ్రాహాము సంతతిలో పుట్టెను.[గలతీ 3:18,19].

2. క్రీస్తుయొక్క శరీరమైన సంఘము ఎప్పుడు రూపింపబడెను ?

   మొట్టమొదటిగా పరిశుద్ధాత్మ దిగివచ్చెనో [అపొ 2:1-4] ఆ దినముననే క్రీస్తుయొక్క శరీరమైన సంఘము రూపింపబడెను [I కొరింధీ 12:13].

3. పరిశుద్ధాత్మ పొందినవారు వేటియందు ఎడతెగక యుండవలెనని అపొ. 2:42 లో చెప్పబడియున్నది ?

   అపొ. 2:42 లో పరిశుద్ధాత్మ పొందినవారు అపొస్తలుల బోధయందును, రొట్టె విరుచుటయందును, ప్రార్ధన చేయుటయందును ఎడతెగక యుండవలెనని చెప్పబడి యున్నది.

4. సంఘము, సంపూర్ణ పురుషులగుటకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలుగుటకు దేవుడు సంఘములో ఏర్పరచిన సేవలు, ఉద్యోగములు, కృపావరములు ఎన్ని ?

   సంఘము, సంపూర్ణ పురుషులగుటకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలుగుటకు దేవుడు సంఘములో **ఎనిమిది సేవలను** [I కొరింధీ 12:28], **అయిదు ఉద్యోగములను** [ఎఫేసీ 4:13] **తొమ్మిది కృపావరములును** [I కొరింధీ 12:7-10] నియమించెను.

5. దేవుడు ఏర్పరచిన సేవలు, ఉద్యోగములు, కృపావరముల ద్వారా క్రీస్తు శరీరమైన సంఘము ఏ విధముగా ఎదుగుదల పొందుచున్నది ?

దేవుడు ఏర్పరచిన సేవలు, ఉద్యోగములు, కృపావరముల ద్వారా క్రీస్తు శరీరమైన సంఘము సంపూర్ణపరచబడి జయము పొందిన సంఘముగా మారి, సింహాసనమునొద్దకు కొనిపోబడును [ప్రక 12:1-5].

6. అపవాదియు వాని దూతలును ఎప్పుడు భూమిమీద పడద్రోయబడెదరు ?

యేసుయొక్క రహస్య రాకడలో **మగశిశువు** లేక సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు ఎత్తబడిన తరువాత అపవాదియు వాని దూతలును భూమిమీద పడద్రోయబడెదరు [ప్రక 12:5-9]. దాని తరువాత శ్రమ కాలము ప్రారంభమగును.

7. క్రీస్తువిరోధి లేక అంత్యక్రీస్తు అనువాడు ఎవరు ?

అపవాది తన సింహాసనమును, బలమును, అధికారమును ఒక మనుష్యునికి [క్రీస్తువిరోధి లేక అంత్యక్రీస్తు] ఘోరమైన మృగమువంటి స్వభావముగల [II దెస్స 2:9] ఒక మనుష్యునికి ఇచ్చును. ఆ మనుష్యుడే క్రీస్తువిరోధి లేక అంత్యక్రీస్తు [ప్రక 13:1,2].

8. అంత్యక్రీస్తు ఎవరికి హింసలు కలుగజేయును ? ఇది ఎన్ని సంవత్సరముల కాలము కొనసాగును ?

స్త్రీ అనగా సంఘములో విడిచిపెట్టబడిన వారికి, క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] మూలముగా హింసలను కలుగజేయును [ప్రక 12:13]. ఇది, శ్రమల కాలముయొక్క నియమముయొక్క ప్రారంభము. ఇది మూడున్నర సంవత్సరముల కాలము కొనసాగును [ప్రక 12:6,14].

9. క్రీస్తువిరోధి ఎవరిని హతము చేయును ?

మృగముయొక్క ప్రతిమకు నమస్కారము చేయనివారిని హతము చేయును.[ప్రక13:15-17].

10. క్రీసువిరోధి కాలములో క్రయవిక్రయములు చేయుటకు ఏమి చేయవలెను ?

మృగముయొక్క [క్రీస్తువిరోధియొక్క] ముద్రయైనను, దాని నామమైనను, దాని నామముయొక్క సంఖ్యయైనను [666]  [ప్రక 13:16-18] వేయించుకొనవలెను.

11. క్రీస్తువిరోధియైన మృగమునకు ఎవరు నమస్కారము చేయుదురు ?

భూనివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొర్రెపిల్లయొక్క జీవగ్రంధమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు. [ప్రక 13:8].

12. శ్రమల కాలములో రక్షణకుగల ఏకైక మార్గము ఏది ?

సంఘములో విడిచిపెట్టబడినవారి మధ్యలో క్రీస్తువిరోధియొక్క ముద్ర వేయించుకొనక ప్రతిమకు నమస్కారము చేయనివారు హతసాక్షులుగా మరణించుటయే రక్షణకుగల ఏకైక మార్గము.

13. శ్రమల కాలములో క్రీస్తువిరోధికి యూదులకు ఏర్పడు నిబంధన ఏమి ?

[i] క్రీస్తువిరోధి యూదులతో ఏ విధముగానైనను ఒక అబద్ధపు నిబంధన చేసి, యెరుషలేములో, వారియొక్క దేవాలయము మరల కట్టబడుటకు వారికి సహాయము చేయును [దాని 9:25].

[ii] యూదులు ఇతడే వాగ్ధానము చేయబడిన మెస్సీయా అని తలంచెదరు.[యోహా 5:43].

14. శ్రమల కాలమందు యూదులు క్రీస్తువిరోధితో చేసిన నిబంధనను ఎప్పుడు, ఎందుకు రద్దుచేయుదురు ?

1. శ్రమల కాలముమందు మొదటి మూడున్నర సంవత్సరములయొక్క అంతమందు. క్రీస్తవిరోధి దేవుని ఆలయములో ప్రవేశించి, అక్కడ దేవునివలే కూర్చుండి, తాను దేవుడనని తన్ను కనుపరచుకొనును [II దెస్స 2:4].

2. తరువాత వాడు దేవాలయమును అపవిత్రపరచి, బలిని నైవేధ్యమును నిలిపివేయును [దాని 9:27; మత్తయి 24:15]. అప్పుడు యూదులు అతనితో తమకున్న నిబంధనను రద్దుపరచి, వానిని ఎధిరించెదరు.

15. మొదటి మూడున్నర సంవత్సరములయొక్క అంతమందు ఏమి సంభవించును ?

మొదటి మూడున్నర సంవత్సరములయొక్క అంతమందు యేసు ఆకాశమేఘురూఢుడై ప్రత్యక్షమై, శ్రమలకాలపు హతసాక్షులను పోగుచేయుటకు, తన దూతలను పంపును. [మత్తయి 24:29-31].

16. మరణమును రుచిచూడకుండ పరలోకమునకు ఎత్తబడిన హానోకు ఏలీయాయు ఏ కాల నియమములో మరల భూమికి వచ్చెదరు ? వారికి ఏమి సంభవించును ?

మరణమును రుచిచూడకుండ పరలోకమునకు ఎత్తబడిన హానోకు ఏలీయాయు మహా శ్రమల కాల నియమములో వచ్చి యూదులకు పరిచర్యచేసి, క్రీస్తువిరోధిచేత చంప బడి, దేవునివలన జీవింపజేయబడి, పరలోకమునకు ఆరోహణమయ్యెదరు [ప్రక. 11:3-12].

17. మహా శ్రమల కాలమందు ఎంతమంది యూదులు ముద్రింపబడుదురు ? దేనికొరకు మద్రింపబడుదురు ?

దేవుడు 1,44,000 మంది యూదులను కాపాడుటకొరకు వారిని ముద్రించును [ప్రక 7:3-8]. వారు వెయ్యేండ్ల పరిపాలనలో పాలుపొందుదురు.

18. క్రింద చెప్పబడిన సంభవములు ఏ కాల నియమమునకు చెందినవి ?

[a]. స్త్రీ అరణ్యమునకు పారిపోవును.

[b]. సిలువలో యేసుయొక్క మరణము

[c] పరిశుద్ధాత్మ అభిషేకము కుమ్మరించబడుట

[d] హార్ మెగిద్దోను యుద్ధము

[a]. స్త్రీ అరణ్యమునకు పారిపోవును [ప్రక. 12:6] - శ్రమల కాల నియమము

[b]. సిలువలో యేసుయొక్క మరణము [మార్కు 15:24] - మధ్య కాల నియమము

[c] పరిశుద్ధాత్మ అభిషేకము కుమ్మరించబడుట [అపొ 2:1-4] - కృపా కాల నియమము

[d] హార్ మెగిద్దోను యుద్ధము [ప్రక 16:16] - మహా శ్రమల కాల నియమము

19. హార్ మెగిద్దోను అను స్థలమందు ఎవరెవరికి యుద్ధము జరుగును ?

హార్ మెగిద్దోను అను స్థలమందు క్రీస్తు ఆయన పరిశుద్ధులు క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] అతని సైన్యముతోను యుద్ధము చేయుదురు [ప్రక 16:16] .

20. హార్ మెగిద్దోను యుద్ధము అంతమందు ఎవరు అగ్ని గుండములో వేయబడుదురు ?

మృగము [క్రీస్తువిరోధి] అబద్ధప్రవక్తయు అగ్ని గుండములో ప్రాణముతోనే పడవేయబడుదురు.[ప్రక19:20]

21. హార్ మెగిద్దోను యుద్ధమునకు తరువాత ఎవరు ? ఎన్ని సంవత్సరములు అగాధములో పడవేయబడుదురు ?

సాతాను వెయ్యి సంవత్సరములు బంధింపబడి అగాధములో పడవేయబడును [ప్రక. 20:1,2].

22. హానోకు ఏలీయా జీవముతో ఎత్తబడినప్పుడు యెరుషలేములో ఏమి సంభవించెను ?

1. హానోకు ఏలీయా జీవముతో ఎత్తబడినప్పుడు యెరుషలేములో గొప్ప భూకంపము కలిగెను.

2. ఆ పట్టణములో పదియవ భాగము కూలిపోయెను.

3. ఆ భూకంపమువలన యేడువేలమంది చచ్చిరి

4. మిగిలిన వారు భయాక్రాంతులై పరలోకపు దేవుని మహిమపరచిరి. [ప్రక. 11:13].

**II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. క్రింది ఇవ్వబడిన కాల నియమములు ఎప్పటినుండి ఎప్పటివరకున్న కాల నియమములను చూపుచున్నది ?

   1.మధ్య కాల నియమము 2.కృపా కాల నియమము 3.శ్రమల కాల నియమము 4.మహా శ్రమల కాలనియమము

   1. **మధ్య కాల నియమము** బాప్తీస్మమిచ్చు యోహాను కాలము మొదలుకొని సంఘము స్థాపింపబడువరకుగల కాలము.
   2. **కృపా కాల నియమము** అనునది పరిశుద్ధాత్మ భూమిమీద కుమ్మరింపబడి సంఘము స్థాపింపబడిన దినమునుండి, ప్రభుపైన యేసుక్రీస్తుయొక్క రహస్య రాకడ వరకుగల కాలము.
   3. **శ్రమల కాల నియమము** అనునది ప్రభుపైన యేసుక్రీస్తుయొక్క రహస్య రాకడలో **మగశిశువు** సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు [సంఘము] ఎత్తబడునప్పటినుండి విడువబడిన సంఘములో హతసాక్షులుగా మరణించినవారిని చేర్చువరకున్న మొదటి మూడున్నర సంవత్సరముల కాలము.
   4. **మహా శ్రమల కాల నియమము** అనునది, శ్రమల కాలములోని హతసాక్షులను మనుష్య కుమారుడు చేర్చు కాలమునుండి మహా శ్రమల కాలము అంతములో యేసుయొక్క బహిరంగ రాకడ వరకున్నకాలము.

2 మధ్య కాల నియమములో పాతనిబంధన క్రొత్తనిబంధనలోని బేదములను వ్రాయుము.

| **పాతనిబంధన** | **క్రొత్తనిబంధన**. |
|---|---|
| 1. పాతనిబంధన ధర్మశాస్త్రము బోధింపబడెను | 1. క్రొత్తనిబంధన ప్రమాణము బోధింపబడెను. |
| 2. పస్కా గొర్రెపిల్ల వధింపబడెను | 2. మన పస్కాయైన యేసుక్రీస్తు కూడా వధింపబడెను. |
| 3. సున్నతి యుండెను. [లూకా 2:21] | 3. జనులు మారుమనస్సు పొందుచుండిరి. |
| 4. యాజకులు గంగాళములో చేతులు కడుగుకొనిరి. | 4. నీటి బాప్తీస్మము ఇవ్వబడెను. |

5. బలులు అర్పింపబడెను. | 5. ప్రభువైన యేసుక్రీస్తు కూడా బలియాయెను.

6. విశ్రాంతి దినము ఆచరించబడెను | 6. జనులు ఆత్మీయ విశ్రాంతిని పొందుచుండిరి. .

3. మహాశ్రమల కాల ప్రారంభమందు యూదులకు ఏమి సంభవించును ?

ఈ కాలముయొక్క ప్రారంభములో, శ్రమల కాలపు హతసాక్షులను పోగుచేయుటకు మనుష్యకుమారుడు మేఘరూఢుడై వచ్చుట యూదులు చూచి, ఆయనే తాము పొడిచినవాడని గుర్తుపట్టి, సకల గోత్రములవారు రొమ్ము కొట్టుకొందురు [మత్తయి 24:30]. ఆయన వారిమీద కరుణ నొందించు ఆత్మను, విజ్ఞాపన చేయు ఆత్మను కుమ్మరించును [జెక12:10]. ఈ కాలమందు [తాము అతనితో చేసిన నిబంధను రద్దుపరచుటవలన] క్రీస్తువిరోధి యూదులను హింసించుటకు ప్రారంభించును.

4. మహాశ్రమల కాలములో హానోకు ఏలీయాకు ఇవ్వబడిన సేవను అధికారమును గురించి వ్రాయుము ?

<u>మహాశ్రమల కాలములో హానోకు ఏలీయాకు ఇవ్వబడిన సేవ</u> :- క్రీస్తువిరోధితో నిబంధన బద్ధలు చేసిన యూదులు మహాశ్రమల మార్గములద్వారా వెళ్లినప్పుడు, దేవునియొక్క ఇద్దరు సాక్షులైన హానోకు ఏలీయా గోనెపట్ట కట్టుకొని వారిమధ్య సేవ చేయుటకు మరల భూమి మీదికి పంపబడుదురు. వారిమధ్య దేవుని మాటలను ధైర్యముగా ప్రవచనముగా ప్రకటించి యూదులను ధైర్యపరచుదురు [ప్రక 11:3].

<u>హానోకు ఏలీయాకు ఇవ్వబడిన అధికారములు [ప్రక 11:5,6].</u>

1. ఎవడైనను వారికి హానిచేయ నుద్దేశించినయెడల వారినోటినుండి అగ్ని బయలువెడలి వారి శత్రువులను దహింపజేయును.
2. వర్షము కురవకుండ ఆకాశమును మూయుటకు వారికి అధికారము కలదు.
3. నీళ్లు రక్తముగా చేయుటకును, నానా విధములైన తెగుళ్లతో భూమిని బాధించుటకును వారికి అధికారము కలదు..

5. హెర్మెగిద్దోను యుద్ధమును గురించి వ్రాయుము.

<u>హెర్మెగిద్దోను యుద్ధము [ప్రక. 16:15,16; 19:17-21]</u>

హెర్మెగిద్దోను అను స్థలమందు ఈ యుద్ధము జరుగును. క్రీస్తు ఆయన పరిశుద్ధులును, క్రీస్తువిరోధి [అంత్యక్రీస్తు] సైన్యములను జయించి వారిని నశింపజేసెదరు. మృగమును [క్రీస్తువిరోధియు] అబద్ధప్రవక్తయు అగ్ని గుండములో ప్రాణముతోనే పడవేయబడెదరు [ప్రక

19:20]. సాతాను వెయ్యి సంవత్సరములు బంధింపబడి అగాధములో పడవేయబడును [ప్రక. 20:1,2].

**III. వివరముగా జవాబులు వ్రాయుము:**

1. కృపా కాలములో ఉండిన క్రీస్తుయొక్క శరీరమైన సంఘమునకు ఉండవలసిన నియమములు ఏవి ?

   కృపా కాలములో ఉండిన క్రీస్తుయొక్క శరీరమైన సంఘమునకు ఉండవలసిన నియమములు -

   1. అందరు మారుమనస్సు పొందవలెను [అపొ 17:30; I తిమోతీ 2:4].
   2. సమస్త జనులను శిశ్యులుగా చేయబడి బాప్తీస్మము పొందవలెను [మత్తయి 28:19].
   3. సర్వజనులమీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడవలెను [యోవేలు 2:28,29; అపొ 2:17].
   4. అన్యజనులు సువార్తవలన పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మముద్వారా ఒక శరీరమందలి సాటి అవయవములుగా ఉండవలెను [ఎఫేసీ 3:6; I కొరింథీ 12:13].
   5. పరిశుద్ధాత్మ అభిషేకమును పొందినవారు అపొస్తలుల బోధయందును, సహవాస మందును ఎడతెగక ఉండవలెను. [అపొ 2:42]
   6. సంఘముయొక్క సంపూర్ణతను పొందవలెను [కొలొస్స 1:28]. సంఘము, సంపూర్ణ పురుషులగుటకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణ తకలవారగుటకు, దేవుడు సంఘములో **ఎనిమిది సేవలను** [I కొరింథీ 12:28], **అయిదు ఉద్యోగములను** [ఎఫేసీ 4:13]. **తొమ్మిది కృపావరములును** [I కొరింథీ 12:7-10] నియమించెను. ఈ విధముగా సంపూర్ణపరచబడి జయము పొందిన సంఘము, సింహాసనమునొద్దకు కొనిపోబడును [ప్రక 12:1-5].

2. సంఘము సంపూర్ణ పురుషులగుటకు దేవుడు సంఘములో ఏర్పరచిన సేవలు, ఉద్యోగ ములు, కృపా వరములు ఎన్ని ? వాటిని వరుస క్రమముగా వ్రాయుము.

   .సంఘము సంపూర్ణ పురుషులగుటకు దేవుడు ఏర్పరచినవి :-

   1. సేవలు - ఎనిమిది [I కొరింథీ 12:28],
   2. ఉద్యోగములు - అయిదు [ఎఫేసీ 4:13].
   3. కృపా వరములు - తొమ్మిది [I కొరింథీ 12:7-10]

**ఎనిమిది సేవలను** [I కొరింథీ 12:28],

1. అపొస్తలులు
2. ప్రవక్తలు
3. బోధకులు
4. అద్భుతములు
5. స్వస్థపరచు కృపా వరము
6. ఉపకారములు
7. ప్రభుత్వములు
8. నానా బాషలు

**అయిదు ఉద్యోగములు** [ఎఫేసీ 4:13]

1.అపొస్తలులు 2. ప్రవక్తలు 3. సువార్తికులు 4. కాపరులు 5. ఉపదేశకులు

**తొమ్మిది కృపావరములును** [I కొరింథీ 12:7-10]

1. ఆత్మ మూలముగా బుద్ధి వాక్యము
2. ఆత్మ ననుసరించిన జ్ఞాన వాక్యము
3. ఆత్మవలననే విశ్వాసము
4. ఆత్మవలననే స్వస్థపరచు వరము
5. అద్భుతకార్యములు చేయు శక్తి
6. ప్రవచన వరము
7. ఆత్మల వివేచన
8. నానా బాషలు
9. బాషలు అర్థము చెప్పు శక్తి

3. శ్రమల కాలనియమమును వివరించి వ్రాయుము.

<u>**శ్రమల కాలనియమము** [ప్రక అ. 6, 7 : 9-17; 12: 6-17]</u> :- యేసుక్రీస్తుయొక్క రహస్య రాకడలో **మగశిశువు** లేక సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు కొనిపోబడుటతో కృపా కాల నియమము ముగియుచున్నది. అపవాదియు వాని దూతలును భూమిమీద పడద్రోయబడెదురు [ప్రక 12:5-9]. అటుతరువాత అపవాది తన సింహాసనమును, బలమును, అధికారమును ఒక మనుష్యునికి [క్రీస్తువిరోధి లేక అంత్యక్రీస్తు] ఇచ్చి [ప్రక 13:1,2], స్త్రీ కి అనగా సంఘములో విడిచిపెట్టబడినవారికి, క్రీస్తువిరోధి మూలముగా హింసలను కలుగజేయును [ప్రక 12:13]. ఇదే శ్రమల కాల నియమముయొక్క ప్రారంభము. ఇది మూడున్నర సంవత్సరముల కాలము కొనసాగును [ప్రక 12: [ప్రక 14]. మృగముయొక్క [క్రీస్తువిరోధియొక్క] ముద్ర వేయించుకొనుటకు నిరాకరించువారు క్రయ విక్రయములు చేయలేరు. ఆ మృగముయొక్క ప్రతిమకు నమస్కారము చేయనివారు హతము చేయబడెదరు [ప్రక 13:15-17]. ఈ సమయమందు సంఘములో విడిచిపెట్టబడిన వారిమధ్యలో అనేకులు హతసాక్షులుగా మరణించెదరు. ఎందుకనగా ఆ కాలములో హటసాక్షులు మరణించుటయే రక్షణకుగల ఏకైక మార్గము.

క్రీస్తువిరోధి యూదులతో ఏ విధముగానైనను ఒక అబద్ధపు నిబంధన చేసి, యెరుషలేములో, వారి యొక్క దేవాలయము మరల కట్టబడుటకు వారికి సహాయము చేయును [దాని 9:25]. యూదులు ఇతడే వాగ్ధానము చేయబడిన మెస్సీయా అని తలంచెదరు.[యోహా 5:43]. మొదటి మూడున్నర సంవత్సరములయొక్క  అంతమందు. క్రీస్తువిరోధి దేవునిఆలయములో ప్రవేశించి, అక్కడ దేవునివలే కూర్చుండి, తాను దేవుడనని తన్ను కనుపరచుకొనును [II దెస్స 2:4]. వాడు దేవాలయమును అపవిత్రపరచి, బలిని నైవేధ్యమును నిలిపివేయును [దాని 9:27;మత్తయి 24:15]. అప్పుడు యూదులు అతనితో తమకున్న నిబంధనను రద్దుపరచి, వానిని ఎధిరించెదరు.

యేసు ఆకాశమేఘరూఢుడై ప్రత్యక్షమై, శ్రమల కాలపు హతసాక్షులను పోగుచేయుటకు, తన దూతలను పంపును. ఇది, శ్రమల కాల నియమముయొక్క అంతమును సూచించుచున్నది [మత్త 24:29-31].

4. మహాశ్రమల కాల నియమమును గురించి వ్రాయుము.

.

<u>మహాశ్రమల కాల నియమము [ప్రక 7:1-8; అధ్యా. 8;  9;  10;  11:1-14; 16]</u>

ఈ కాలముయొక్క ప్రారంభములో, శ్రమల కాలపు హతసాక్షులను పోగుచేయుటకు మనుష్యకుమారుడు మేఘరూఢుడై వచ్చుట యూదులు చూచి, ఆయనే తాము పొడిచినవాడని గుర్తుపట్టి, సకల గోత్రములవారు రొమ్ముకొట్టుకొందురు [మత్తయి 24:30]. ఆయన వారిమీద కరుణ నొందించు ఆత్మను, విజ్ఞాపన చేయు ఆత్మను కుమ్మరించును [జెక 12:10]. ఈ కాలమందు [తాము అతనితో చేసిన నిబంధను రద్దుపరచుటవలన] క్రీస్తువిరోధి యూదులను హింసించుటకు ప్రారంభించును.

హానోకు ఏలీయా ఈ కాలమందు వచ్చి యూదులకు పరిచర్యచేసి, క్రీస్తువిరోధిచేత చంపబడి, దేవునివలన జీవింపజేయబడి, పరలోకమునకు ఆరోహణమయ్యెదరు [ప్రక.11:3-12]. దేవుడు 1,44,000 మంది యూదులను కాపాడుటకొరకు వారిని ముద్రించును [ప్రక 7:3-8]. దేవుని ఉగ్రత ఈ భూమిమీద కుమ్మరింపబడును. లోకారంభమునుండి ఇప్పటి వరకును కలుగనట్టి మహాశ్రమ అప్పుడు కలుగును [మత్త 24:21]. మహాశ్రమల కాలము యొక్క అంతమందు యేసు బహిరంగముగా వచ్చెదరు [జెక 14:4,5; యూదా 14,15]

5. మహాశ్రమల కాలము యొక్క అంతములో తమ సాక్ష్యము చెప్పి ముగించిన తరువాత హానోకు ఏలీయాకు ఏమి సంభవించెను ?

మహాశ్రమల కాలము యొక్క అంతములో హానోకు ఏలీయా తమ సాక్ష్యము చెప్పి ముగించిన తరువాత  సంభవించినది [ప్రక 11:7-13] -

1. అగాధములోనుండి వచ్చు క్రూరమృగము వారితో యుద్ధము చేసి జయించి వారిని చంపును.
2. వారి శవములు ఆ మహాపట్టణపు సంతవీదిలో పడియుండును.
3. ప్రజలకును, వంశములకును, ఆ యా భాషలు మాటలాడువారికిని, జనములకును సంబంధించినవారు మూడు దినములున్నర వారి శవములను చూచెదరు.
4. వారి శవములను సమాధిలో పెట్టనియ్యరు..
5. ఆ ఇద్దరు ప్రవక్తలు భూనివాసులను భాదించినందున, భూనివాసులు వారి గతి చూచి సంతషించుచు, ఉత్సహించుచు, ఒకనికొకడు కట్నములు పుచ్చుకొందురు.
6. మూడు దినములున్నరయైన పిమ్మట దేవునియొద్దనుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించెను గనుక వారు పాదములు ఊని నిలిచిరి.
7. అప్పుడు, ఇక్కడికి ఎక్కిరండని పరలోకమునుండి గొప్ప స్వరము తమతో చెప్పుట వారు విని, మేఘరూఢులై పరలోకమునకు ఆరోహణమైరి.

**IV. <u>వివరముగాను తేటగాను వాక్యాధారముతో జవాబు వ్రాయుము:</u>**

1. శ్రమల కాల నియమము మహాశ్రమల కాల నియమమును గురించి వ్రాయుము.

<u>శ్రమల కాల నియమము [ప్రక 6:7; 9-17; 12:6-17; అధ్యా. 13;  14:6-16].</u>

యేసుక్రీస్తుయొక్క రహస్య రాకడలో **మగశిశువు** లేక సంపూర్ణపరచబడిన పరిశుద్ధులు కొనిపోబడుటతో కృపా కాల నియమము ముగియుచున్నది. అపవాదియు వాని దూతలును భూమిమీద పడద్రోయబడెదురు [ప్రక 12:5-9].

అటుతరువాత అపవాది తన సింహాసనమును, బలమును, అధికారమును ఒక మనుష్యునికి  [క్రీస్తువిరోధి లేక అంత్యక్రీస్తు] ఇచ్చి [ప్రక 13:1,2],  **స్త్రీ** కి అనగా సంఘములో విడిచిపెట్టబడినవారికి, క్రీస్తువిరోధి మూలముగా హింసలను కలుగజేయును [ప్రక 12:13]. ఇదే శ్రమల కాల నియమముయొక్క ప్రారంభము. ఇది మూడున్నర సంవత్సరముల కాలము కొనసాగును [ప్రక 12:6,14]. మృగముయొక్క [క్రీస్తువిరోధియొక్క] ముద్ర వేయించుకొనుటకు నిరాకరించువారు క్రయవిక్రయములు చేయలేరు. ఆ మృగముయొక్క ప్రతిమకు నమస్కారము చేయని వారు హతము చేయబడెదరు [ప్రక 13:15-17].

ఈ సమయమందు సంఘములో విడిచిపెట్టబడిన వారిమధ్యలో అనేకులు హతసాక్షులుగా మరణించెదరు. ఎందుకనగా ఆ కాలములో హటసాక్షులు మరణించుటయే రక్షణకుగల ఏకైక మార్గము.

క్రీస్తువిరోధి యూదులతో ఏ విధముగానైనను ఒక అబద్ధపు నిబంధన చేసి, యెరుషలేములో, వారి యొక్క దేవాలయము మరల కట్టబడుటకు వారికి సహాయము చేయును [దాని 9:25]. యూదులు ఇతడే వాగ్ధానము చేయబడిన మెస్సీయా అని తలంచెదరు. [యోహా 5:43]. మొదటి మూడున్నర సంవత్సరములయొక్క అంతమందు. క్రీస్తువిరోధి దేవునిఆలయములో ప్రవేశించి, అక్కడ దేవునివలే కూర్చుండి, తాను దేవుడనని తన్ను కనుపరచుకొనును [II దెస్స 2:4]. వాడు దేవాలయమును అపవిత్రపరచి, బలిని నైవేద్యమును నిలిపివేయును [దాని 9:27; మత్తయి 24:15]. అప్పుడు యూదులు అతనితో తమకున్న నిబంధనను రద్దుపరచి, వానిని ఎధిరించెదరు.

యేసు ఆకాశమేఘరూఢుడై ప్రత్యక్షమై, శ్రమల కాలపు హతసాక్షులను పోగుచేయుటకు, తన దూతలను పంపును. ఇది, శ్రమల కాల నియమముయొక్క అంతమును సూచించుచున్నది [మత్త 24:29-31].

<u>మహాశ్రమల కాల నియమము [ప్రక 7:1-8; అధ్యా. 8; 9; 10; 11:1-14; 16]</u>
ఈ కాలముయొక్క ప్రారంభములో, శ్రమల కాలపు హతసాక్షులను పోగుచేయుటకు మనుష్యకుమారుడు మేఘరూఢుడై వచ్చుట యూదులు చూచి, ఆయనే తాము పొడిచినవాడని గుర్తుపట్టి, సకల గోత్రములవారు రొమ్ముకొట్టుకొందురు [మత్తయి 24:30]. ఆయన వారిమీద కరుణ నొందించు ఆత్మను, విజ్ఞాపన చేయు ఆత్మను కుమ్మరించును [జెక 12:10]. ఈ కాలమందు [తాము అతనితో చేసిన నిబంధను రద్దుపరచుటవలన] క్రీస్తువిరోధి యూదులను హింసించుటకు ప్రారంభించును.

హానోకు ఏలీయా ఈ కాలమందు వచ్చి యూదులకు పరిచర్యచేసి, క్రీస్తువిరోధిచేత చంపబడి, దేవునివలన జీవింపజేయబడి, పరలోకమునకు ఆరోహణమయ్యెదరు [ప్రక. 11:3-12]. దేవుడు 1,44,000 మంది యూదులను కాపాడుటకొరకు వారిని ముద్రించును [ప్రక 7:3-8]. దేవుని ఉగ్రత ఈ భూమిమీద కుమ్మరింపబడును. లోకారంభమునుండి ఇప్పటి వరకును కలుగనట్టి మహాశ్రమ అప్పుడు కలుగును [మత్త 24:21]. మహాశ్రమల కాలము యొక్క అంతమందు యేసు బహిరంగముగా వచ్చెదరు [జెక 14:4,5; యూదా 14,15]

- - - - - -

Standard - 11 పాఠము - 10

## కాల నియమములు [భాగము - III]

**I. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. వెయ్యి సంవత్సరముల పరిపాలనయందు ఈ లోక రాజ్యములకు ఏమి సంభవించును ?

వెయ్యి సంవత్సరముల పరిపాలనయందు ఈ లోక రాజ్యములన్నియు మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యమును అగును [ప్రక 11:15].

2. వెయ్యి సంవత్సరముల పరిపాలనయందు ఎవరు రాజులకు రాజుగాను పరిపాలన చేయుదురు ? ఎవరు అధిపతులుగాను, యాజకులుగాను యుండెదరు ?

వెయ్యి సంవత్సరముల పరిపాలనయందు యేసు రాజులకు రాజుగాను, మొదటి పునరుత్థానములో పాలుగలవారు [పెండ్లికుమార్తె సంఘము, శ్రమల కాలపు హతసాక్షులు, పాత నిబంధన పరిశుద్ధులు, సాదారణ హతసాక్షులు] ఈ భూమిమీద అధిపతులుగాను, యాజకులుగాను యుండెదరు [కీర్త. 45:16; యెషయా 32:1; దాని 7:21-27; ప్రక 5:9,10; 20:4-6].

3. మనుష్యుడు పోగొట్టుకొనిన ఏదోను స్థితి ఎప్పుడు మరల పొందును ? భూమియు ఆకాశము ఏ విధముగా ఏదోనుయొక్క స్థితిని మరల పొందును ?

మనుష్యుడు తాను ఏదోను తోటలో పోగొట్టుకొనిన ఏలుబడిని, ఆశీర్వాదములను పొందును. ఈ భూమియు ఈ ఆకాశమును నూతనపరచబడి అవి ఏదోను యొక్క స్థితిని మరల పొందును.

4. వెయ్యి సంవత్సరముల పరిపాలనలో యెరుషలేముయొక్క శ్రేష్టత ఏమి ?

యెరుషలేము రాజధానిగాను, లోకమంతట ప్రసిద్ధిచెందినదిగాను యుండును [మత్త 5:35; యెషయా 62:7;యిర్మి 3:17; జెక 6:13]. సీయోనులోనుండి ధర్మశాస్త్రమును, యెరుషలేమునుండి యెహోవా వాక్కును బయలు వెళ్లును [యెషయా 2:3; మికా 4:2].

5. వెయ్యి సంవత్సరముల పరిపాలన ఎందుకు నీతిగల రాజ్యమని పిలువబడుచున్నది ?

వెయ్యి సంవత్సరముల పరిపాలనలో యేసును, పరిశుద్ధులును పరిపాలన చేయుటవలన, ఈ రాజ్యములో దుర్నీతి కనబడకుండ - అన్ని స్థలములలోను

న్యాయమును నీతియు ఉండును [యెషయా 11:3-5; యిర్మి 23:5,6;33:15]. పాపమునకు కారకుడైన సాతాను ఈ లోకములో బంధింపబడి, వెయ్యి సంవత్సరములు అగాధములో పడద్రోయబడి, మూసివేయబడును. కాబట్టి, ఈ కాలమందు పాపులు ఉన్నప్పటికిని వారు పాపము చేయుటకు ప్రేరేపింపబడక యుందురు. అందుచేత వెయ్యి సంవత్సరముల పరిపాలన నీతిగల రాజ్యము అని పిలువబడుచున్నది.

6. వెయ్యి సంవత్సరముల పరిపాలన శాపములేని రాజ్యము అని వాక్యాధారముతో వివరించుము.

మనుష్యునియొక్క పాపము నిమిత్తముగా ఈ భూమియు, సృష్టి యావత్తును శాపమునకులోనై ఇప్పుడు మూలుగుచున్నవి. .వెయ్యి సంవత్సరముల పరిపాలనలో సాతాను బంధింపబడి యుండుటవలన సృష్టి యావత్తు శాపమునుండి విడిపింపబడి తాము పొందు మహిమగల స్వాతంత్ర్యమునందు సంతోషించును [యెషయా 55:12,13; రోమా 8:19-22]. ఈ విధముగా వెయ్యి సంవత్సరముల పరిపాలన శాపములేని రాజ్యముగా ఉండును.

7. వెయ్యి సంవత్సరముల పరిపాలన క్షేమముగల రాజ్యమని పిలువబడుటకు కారణమేమి ?

వెయ్యి సంవత్సరముల పరిపాలనలో ఇప్పుడున్న ఆకలి, పస్తు, దాహము, నిరుద్యోగము, రోగములు మొదలైనవి ఉండక, అన్నియు వర్ధిల్లుచు సమృద్ధిగా, ఆరోగ్యముగా, విస్తారముగా, ధారాళముగా యుండును [యెషయా 33:24; అధ్యా 35.].

8. వెయ్యి సంవత్సరముల పరిపాలనలో మనుష్యులయొక్క ఆయుష్యము ఎంత ? సీతోష్ణస్థితి ఏ విధముగా యుండును ?

వృక్షాయుష్యమువలె జనులు దీర్ఘాయుష్యముగలవారుగా జీవించెదరు [యెషయా 65:20-22]. సీతోష్ణస్థితి మనుష్యునియొక్క సుఖజీవితమునకు తగినట్లుగా యుండును [యెషయా 4:6].

9. వెయ్యి సంవత్సరముల పరిపాలన యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండు రాజ్యము అనుటకు వాక్యాధారముతో వ్రాయుము ?

వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములో లోకమందున్న జనులందరును యేసును ఆరాధించి సేవించెదరు ఆయనకు మ్రొక్కుటకు వారు యెరుషలేమునకు వెళ్లెదరు [యెషయా 11:9; హబ 2:14; జెక 14:16].

10. పరిశుద్ధ గ్రంథములో చెప్పబడిన ఆఖరి యుద్ధము ఏది ? అది ఎవరెవరి మధ్య జరుగును ?.

పరిశుద్ధ గ్రంథములో చెప్పబడిన ఆఖరి యుద్ధము గోగు మాగోగు యుద్ధము. ఈ యుద్ధమందు సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును. భూమి నలుదిశల యందుండు జనులను తనతో సాతాను పోగుచేసుకొని. దేవునికిని పరిశుద్ధులకును విరోధముగా యుద్ధము చేయుటకు బయలుదేరును. [ప్రక 20:7,8]

11. గోగు మాగోగు యుద్ధము అంతమందు ఏమి సంభవించును ?

గోగు మాగోగు యుద్ధమందు , యేసు మరియు ఆయనయొక్క పరిశుద్ధులును సాతానుమీద జయము పొందుదురు. వాడు అగ్ని గంధకముగల గుండములో పడవేయ బడును. [ప్రక 20:7,8]

## II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ఇవ్వబడిన పలువిధములైన పేర్లు ఏవి ? వాక్యాధారమిమ్ము ?

    1. నీతిగల రాజ్యము [యెషయా 11:3-5; యిర్మి 23:5,6; 33:15].
    2. సమాధాన రాజ్యము [జెక 6:13; యెష 2:4; మికా 4:3; జెక 9:10; యెష11: 6-8; 65:25].
    3. శాపములేని రాజ్యము [యెషయా 55:12,13; రోమా 8:19-22].
    4. క్షేమముగల రాజ్యము [యెషయా 33:24; అధ్యా. 35]
    5. జనులు దీర్ఘాయుష్యముగలవారుగా నివసించు రాజ్యము [యెషయా 65:20-22; 4:6]
    6. యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండు రాజ్యము [యెష 11:9; హబ 2:14; జెక 14:16] అని పలువిధములైన పేర్లతో వెయ్యి సంవత్సరముల పరిపాలన పిలువబడుచున్నది.

2. వెయ్యి సంవత్సరముల పరిపాలన ఏ విధముగా సమాధాన రాజ్యముగా ఉండును ?

వెయ్యి సంవత్సరముల పరిపాలన కాలములో సమాధాన కర్తయగు యేసు, రాజులకు రాజుగా ఉండుటవలన లోకమంతయు సమాధానముతో నిండియుండును [జెక 6:13].

1. మనుష్యునుకి మనుష్యునికి మధ్యగల శత్రుత్వము తొలగింపబడును. యుద్ధాయుధములన్నియు వ్యయసాయ సంబంధమైన  పనిముట్లుగా మార్చబడును [యెషయా 2:4; మికా 4:3; జెక 9:10].

2. మనుష్యునికిని మృగమునకును మధ్యగల శత్రుత్వము తొలగింపబడును. [యెషయా 11:8]

3. మృగమునకు మృగమునకు మధ్యగల శత్రుత్వము తొలగింపబడును [యెషయా 11:6,7; 65:25].

3. గోగు మాగోగు యుద్ధమును గురించియు తదుపరి జరుగు సంభవమును గురించుయు వ్రాయుము ?

వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను తానున్న చెరలోనుండి విడిపింపబడును. భూమి నలుదిశలయందుండు జనులను తనతో సాతాను పోగుచేసుకొని. దేవునికిని పరిశుద్ధులకును విరోధముగా యుద్ధము చేయుటకు బయలుదేరును. [ప్రక 20:7,8].

గోగు మాగోగు యుద్ధమందు , యేసు మరియు ఆయనయొక్క పరిశుద్ధులును సాతానుమీద జయము పొందుదురు. వాడు అగ్ని గంధకముగల గుండములో పడవేయబడును. [ప్రక 20:7,8].

4. దవళమైన మహా సింహాసన న్యాయ తీర్పు గురించి వ్రాయుము.

అపవాది అగ్ని గుండములో పడవేయబడిన తరువాత ఈ ఆకాశము భూమియు గతించిపోవును. దేవుడు తన సింహాసనమునందు ఆసీనుడై యుండును. అప్పుడు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆయన యెదుటకు వచ్చెదరు. గ్రంథములు విప్పబడును. దేవుడు వారికి తీర్పు తీర్చును. నీతిమంతులు క్రొత్తభూమిని స్వతంత్రించుటకు
వెళ్లుదురు, దుష్టులు అగ్ని గుండములో పడవేయబడుదురు. అటుతరువాత నిత్యము ప్రారంభమగును. [ప్రక 20:11-13]

## III. <u>వివరముగాను తేటగాను వాక్యాధారముతో వ్రాయుము :</u>

1. వెయ్యి సంవత్సరముల పరిపాలనయొక్క లక్షణములు ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము.

1. **నీతిగల రాజ్యము :-** యేసును, పరిశుద్ధులును పరిపాలన చేయుటవలన, ఈరాజ్యములో దుర్నీతి కనబడకుండ - అన్ని స్థలములలోను న్యాయమును నీతియు ఉండును [యెషయా 11:3-5; యిర్మీ 23:5,6; 33:15]. పాపమునకు కారకుడైన సాతాను ఈ లోకములో బంధింపబడి, వెయ్యి సంవత్సరములు అగాధములో పడద్రోయబడి, మూసి వేయబడును. కాబట్టి, ఈ కాలమందు పాపులు ఉన్నప్పటికిని వారు పాపము చేయుటకు ప్రేరేపింపబడక యుందురు.

2. **సమాధాన రాజ్యము :-** సమాధాన కర్తయగు యేసు, రాజులకు రాజుగా ఉండుటవలన లోకమంతయు సమాధానముతో నిండియుండును [జెక 6:13].

[i]. మనుష్యునుకి మనుష్యునికి మధ్యగల శత్రుత్వము తొలగింపబడును. యుద్ధాయుధములన్నియు వ్యయసాయ సంబంధమైన పనిముట్లుగా మార్చబడును [యెషయా 2:4; మికా 4:3; జెక 9:10].

[ii] మనుష్యునికిని మృగమునకును మధ్యగల శత్రుత్వము తొలగింపబడును. [యెష11:8]

[iii] మృగమునకు మృగమునకు మధ్యగల శత్రుత్వము తొలగింపబడును [యెష 11:6,7; 65:25].

3. **శాపములేని రాజ్యము :-** మనుష్యునియొక్క పాపము నిమిత్తముగా ఈ భూమియు, సృష్టి యావత్తును శాపమునకులోనై ఇప్పుడు మూలుగుచున్నవి. .వెయ్యి సంవత్సరముల పరిపాలనలో సాతాను బంధింపబడి యుండుటవలన సృష్టి యావత్తు శాపమునుండి విడిపింపబడి తాము పొందు మహిమగల స్వాతంత్ర్యమునందు సంతో షించును [యెషయా 55:12,13;రోమా 8:19-22].

4. **క్షేమముగల రాజ్యము :-** వెయ్యి సంవత్సరముల పరిపాలనలో ఇప్పుడున్న ఆకలి, పస్తు, దాహము, నిరుద్యోగము, రోగములు మొదలైనవి ఉండక, అన్నియు వర్ధిల్లుచు సమృద్ధిగా, ఆరోగ్యముగా, విస్తారముగా, ధారాళముగా యుండును [యెషయా 33:24; అధ్యా 35.].

5. **జనులు దీర్ఘాయుష్యముగలవారుగా నివసించు రాజ్యము :-** వృక్షాయుష్యమువలె జనులు దీర్ఘాయుష్యముగలవారుగా జీవించెదరు [యెషయా 65:20-22]. సీతోష్ణస్థితి మనుష్యునియొక్క సుఖజీవితమునకు తగినట్లుగా యుండును [యెషయా 4:6].

6. **యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండు రాజ్యము :-** లోకమందున్న జనులందరును యేసును ఆరాధించి సేవించెదరు. ఆయనకు మ్రొక్కుటకు వారు యెరుషలేమునకు వెళ్లెదరు [యెషయా 11:9; హబ 2:14; జెక 14:16]. ఇవియే వెయ్యి సంవత్సరముల పరిపాలనయొక్క లక్షణములు.

- - - - -

Standard - 11 పాఠము - 11

## కాల నియమములు [యుగములు] [భాగము IV]

**I. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**

1. నిత్యము అనగా ఏమి ?

నిత్యము అనగా, దేవుడును దేవుని జనులును కలిసి నిత్యముగా నివాసము చేయుదురు [II పేతిరు 3:11-13; ప్రక 14:1-5; 21:1,2].అపవాదియు వాని దూతలును నిత్యాగ్నిలోనికి పోవుదురు [దాని 12:2; మత్త 25:41; ప్రక 20:10,14].

2. నీతిమంతులయొక్క నిత్య నివాసస్థలములు ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము ?

[i] క్రొత్తభూమి [ప్రక 21:24] [iii] నూతన యెరుషలేము [ప్రక 21:9,10]

[ii] క్రొత్త ఆకాశము [ప్రక 7:9-15; 11:18,19] [iv] సీయోను [ప్రక 14:1-5]

3. క్రొత్త భూమియందుండువారు ఎవరు ?

అన్ని కాల నియమములకును చెందినవారిలో రక్షింపబడినవారు ఇక్కడ యుండెదరు [ప్రక 21:24].

4. క్రొత్త ఆకాశములో ఎవరు యుండెదరు ?

పాత నిబంధన పరిశుద్ధులును, సాదారణమైన హతసాక్షులును, శ్రమల కాలపు హతసాక్షులును ఇక్కడ యుండెదరు [ప్రక 7:9-15; 11:18,19].

5. నూతన యెరుషలేములో ఎవరు యుండెదరు ?

పెండ్లికుమార్తె [ప్రక 21:9,10]. అనగా, గొర్రెపిల్లయొక్క జీవగ్రంథమందు పేరు వ్రాయబడి [ప్రక 21:27] క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతను పొంది [ఎఫేసీ 4:11-13], సింహాసనమునొద్దకు కొనిపోబడినవారు [ప్రక 12:1-5] ఇక్కడ యుండెదరు.

6. ఎవరు సీయోనును స్వతంత్రించుకొందురు ?

నూతన యెరుషలేమందున్న ఉన్నతమైన స్థలము - దేవుడు నివాసముచేయు స్థలము [కీర్త 132:13,14]. పరలోకరాజ్యము నిమిత్తము తమ్మును తామే నపుంసకులనుగా చేసికొనిన ప్రతిష్టయు, త్యాగముగల, నమ్మకమైన దేవుని సేవకులకు చెందిన స్థలము ఇదియే [యెషయా 56:4,5; మత్త 19:12; ప్రక 14:1-5].

7. అగ్ని గుండమునకు ఇవ్వబడిన మరొకపేరేమి ? దానియొక్క లక్షణములు ఏవి ?

అగ్ని గుండమునకు ఇవ్వబడిన మరొకపేరు రెండవ మరణము అని పిలువబడుచున్నది [ప్రక 21:8].

అగ్ని గుండముయొక్క లక్షణములు :-

1. ఈ అగ్ని గుండము అగ్ని గంధకములతో మండు గుండమైయున్నది.
2. అక్కడ పురుగు చావదు అగ్ని ఆరదు [మార్కు 9:43:48].

8. సాతాను [క్రీస్తువిరోధి, అబద్ధప్రవక్త] ఎప్పుడు అగ్ని గుండములో పడవేయబడును ?

సాతాను గోగు మాగోగు యుద్ధము అంతములో పట్టబడి దవళమైన సింహాసన న్యాయతీర్పు ముందుగానే అగ్ని గుండములో పడవేయబడును [ప్రక 19:20, 20:10].

9. నీతిమంతులు మరణించిన తరువాత ఎచ్చటికి కొనిపోబడుదురు ?

నీతిమంతులు మరణించిన తరువాత విశ్రాంతిగల స్థలమునకు కొనిపోబడుదురు [యెష 57:2; దాని 12:13].

## II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>

1. అగ్నిగుండములో పాలుపొందువారు భూమియొక్క ఏ యే క్రింది భాగములనుండి వచ్చెదరు ? వాక్యాధారమిమ్ము?

   1. అగాధము [యెషయా 14:12-15].
   2. పాతాళము [లూకా 16:23,24]
   3. వెలుపటి చీకటి [మత్త 22:13] అను మూడు స్థలములనుండి వచ్చెదరు.

2. అగ్నిగుండములో ఎవరెవరు వేయబడుదురు ?

[i] క్రీస్తువిరోధియు అబద్ధప్రవక్తయు హెర్ మెగిద్దోను యుద్ధముయొక్క అంతమందు [వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ముందుగా] ప్రాణముతోనే అగ్ని గుండములో పడవేయబడుదురు.

[ii] అటుతరువాత జనములను మోసపరచిన అపవాది గోగు మాగోగు యుద్ధముయొక్క అంతమందు [దవళమైన సింహాసన న్యాయతీర్పుకు ముందుగా] అగ్నిగుండములో పడవేయబడును.

[iii] ఆఖరిగా, దవళమైన సింహాసన న్యాయపు తీర్పుకు తరువాత పాపులును వెనుకబడినవారును [పాతాళము, వెలుపటి చీకటి] అగ్నిగుండములో వేయబడుదురు.

3. అగాధమును గురించి వ్రాయుము.

తేజోనక్షత్రమును వేకువచుక్కయునగు పడిపోయిన లూసిఫర్ ను, పడిపోయిన అభిషేకము నొందిన కెరూబును, అపవాదియొక్క సర్వసైన్యమును ఇక్కడ యుండెదరు. అపవాది వెయ్యి సంవత్సరముల పరిపాలనయందు బంధింపబడి, ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఈ అగాధములో పడవేయబడును [ప్రక 20:2,3].

4. పాతాళమును [నరకము] గురించి వ్రాయుము.

[i] దుష్టులును, దేవుని మరచు పాపులందరును [కీర్త,9:17]. ప్రకటన 21:8 లో చెప్పబడిన గుంపువారు, ఈ పట్టికకు చెందినవారు.

[ii] లూకా 16:23,24 - లో చెప్పబడిన ధనవంతుడు జీవించిన విధముగా, ఈ లోక సుఖబోగములను అనుభవించుటకొరకు మాత్రమే జీవించినవారు.

5. పాపులును, వెనికబడినవారు మరణించినవెంటనే ఏమి సంభవించును ? వారు ఎప్పుడు అగ్నిగుండములో పడవేయబడుదురు ?

[i] పాపులును వెనుకబడినవారును మరణించిన వెంటనే వారు పాతాళము లేక వెలుపటి చీకటిలోనికి వెళ్లి వేధనను అనుభవించుచున్నారు.

[ii] దవళమైన సింహాసన న్యాయతీర్పునందు పాతాళము, వెలుపటి చీకటిలోని మృతులైన పాపులను, వెనుకబడినవారిని దవళమైన సింహాసనమునకు ముందు అప్పగించును [ప్రక 20:13].

[iii] వారు దవళమైన సింహాసన న్యాయతీర్పులో మనుష్యకుమారుని ఎడమవైపున నిలువబెట్టబడుదురు.వీరి పేరు జీవగ్రంధమందు వ్రాయబడ లేదు. వీరిని "మేకలు" అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది.

[iv] వీరందరు ప్రతివాని క్రియలనుబట్టి తీర్పు తీర్చబడి నిత్యాగ్నిలో పాలు పొందుదురు.

**III. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :**

1. నీతిమంతులయొక్క నిత్య నివాసస్థలములను గురించి వాక్యాధారముతో వ్రాయుము.

నీతిమంతులయొక్క నిత్య నివాసస్థలములు ::-

[i] క్రొత్తభూమి [ప్రక 21:24] [iii] నూతన యెరుషలేము [ప్రక 21:9,10]

[ii] క్రొత్త ఆకాశము [ప్రక 7:9-15; 11:18,19] [iv] సీయోను [ప్రక 14:1-5]

**క్రొత్తభూమి :** అన్ని కాల నియమములకును చెందినవారిలో రక్షింపబడినవారు ఇక్కడ యుండెదరు [ప్రక 21:24].

**క్రొత్త ఆకాశము :-** పాత నిబంధన పరిశుద్ధులును, సాదారణమైన హతసాక్షులును, శ్రమల కాలపు హతసాక్షులును ఇక్కడ యుండెదరు [ప్రక 7:9-15; 11:18,19].

**నూతన యెరుషలేము :-** పెండ్లికుమార్తె [ప్రక 21:9,10]. అనగా, గొర్రెపిల్లయొక్క జీవగ్రంథమందు పేరు వ్రాయబడి [ప్రక 21:27] క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతను పొంది [ఎఫేసీ 4:11-13], సింహాసనమునొద్దకు కొనిపోబడినవారు [ప్రక 12:1-5] ఇక్కడ యుండెదరు.

**సీయోను :-** నూతన యెరుషలేమందున్న ఉన్నతమైన స్థలము - దేవుడు నివాసముచేయు స్థలము [కీర్త 132:13,14]. పరలోకరాజ్యము నిమిత్తము తమ్మును తామే నపుంసకులనుగా చేసికొనిన ప్రతిష్టయు, త్యాగముగల, నమ్మకమైన దేవుని సేవకులకు చెందిన స్థలము ఇదియే [యెషయా 56:4,5; మత్త 19:12; ప్రక 14:1-5].

2. వెలుపటి చీకటి గురించి వాక్యాధారముతో వ్రాయుము.

**వెలుపటి చీకటి** [మరణము] :- ఇది, ఏడ్పును పండ్లుకొరుకుటయునుండు స్థలము. దిగువ చెప్పబడిన గుంపువారు దీనిలో పాలుపొందుదురు.

1. తమ ప్రధానత్వమును నిలుపుకొనని దేవదూతలు [యూదా 6.]..
2. యేసు సర్వశక్తిగల దేవుడని విశ్వసించని యూదులు [రాజ్య సంబంధులు లేక రాజ్య కుమారులు] [మత్త 8:12].
3. పెండ్లి వస్త్రమును ధరించుకొననివారు - తమ స్వనీతిచేతను నైతిక క్రియల చేతను దేవుని రాజ్యములోనికి ప్రవేశించుటకు ప్రయాసపడువారు. [మత్త 22:2,11-13].
4. దుష్టులైన దాసులు [మత్త 24:48-51].
5. తమ జీవితములోను సేవలోను వేషధారులైనవారు [మత్త 24:50].
6. తమ కివ్వబడిన తలాంతులను ఉపయోగించని. పనికిమాలిన సోమరులైన చెడ్డ

దాసులు [మత్త. 25:15,24-30].

7. ఒకసారి వెలిగింపబడి, తరువాత తప్పిపోయి వెనుకబడినవారు [హెబ్రీ 6:4-8]. వీరిని గురించి అపొ. యూదా, వీరు కలలు కనుచు, శరీరమును అపవిత్రపరచుకొనువారు, మహాత్ములను దూషించువారు, కయీను, బిలాము నడచిన త్రోవలలోనడిచి, కోరహు చేసినట్టు తిరస్కారము చేసినవారు, ప్రేమవిందులలో దొంగమెట్టలుగా ఉండి, నిర్భయముగా సుభోజనము చేయుచు, తమ్మునుతాము పోషించుకొనువారు, సణుగువారు, ఫిర్యాదుచేయు వారు, నింధించువారు తమ దురాశలచొప్పున నడుచువారు, డంబమైన మాటలు పలుకు వారు. లాభము నిమిత్తము మనుష్యులను కొనియాడువారు అని సూచించుచున్నాడు [యూదా 8-13,16]. పాపులును, వెనుకబడినవారును మరణించిన వెంటనే వారు పాతాళము లేక వెలుపటి చీకటిలోనికి వెళ్లి వేదనను అనుభవించుచున్నారు. దవళమైన సింహాసన న్యాయతీర్పుకు తరువాత వీరు అగ్నిగుండములో పడవేయబడుదురు.

## IV. <u>వివరముగాను తేటగాను వాక్యాధారముతో వ్రాయుము</u> :

1. అపవాదియు వాని దూతలును, వాని పిల్లలును నివాసము చేయుస్థలమును గురించి వివరించి వ్రాయుము.

**అగ్నిగుండము :-** ఇది, అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన స్థలము [మత్త. 25:41. I అగ్నిగుండము అగ్నిగంధకములతో మండు గుండమైయున్నది. ఇది రెండవ మరణమని పిలువబడుచున్నది [ప్రక 21;8]. అక్కడ వారి పురుగు చావదు, అగ్ని ఆరదు [మార్కు 9:43-48]. క్రీస్తువిరోధి, అబద్ధప్రవక్త, సాను అనువారు ఈ అగ్నిగుండములో పడవేయబడుదురు. వారు యుగయుగములు బాధింపబడుదురు. [ప్రక. 19:20; 20:10].
అగ్నిగుండములో పాలుపొందువారు,భూమియొక్క క్రింది భాగములైన [i] **అగాధము** [ii] **పాతాళము** [iii] **వెలుపటి చీకటి** అను మూడు స్థలములనుండి వచ్చెదరు.

[i] **అగాధము** [యెషయా 14:12-15; ప్రక 9:1-11; 20:1-3] **:-** తేజోనక్షత్రమును వేకువచుక్కయునగు పడిపోయిన లూసిఫర్ ను, పడిపోయిన అభిషేకము నొందిన కెరూబును, అపవాదియొక్క సర్వసైన్యమును ఇక్కడ యుండెదరు. అపవాది వెయ్యిసంవత్స

రముల పరిపాలనయందు బంధింపబడి, ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఈ అగాధములో పడవేయబడును [ప్రక 20:2,3].

[ii] **పాతాళము** [నరకము] :-

[a] దుష్టులును, దేవుని మరచు పాపులందరును [కీర్త,9:17]. ప్రకటన 21:8 లో చెప్పబడిన గుంపువారు, ఈ పట్టికకు చెందినవారు.

[b] లూకా 16:23,24 - లో చెప్పబడిన ధనవంతుడు జీవించిన విధముగా, ఈ లోక సుఖబోగము అనుభవించుటకొరకు మాత్రమే జీవించినవారు.

[iii] **వెలుపటి చీకటి** [మరణము] :- ఇది, ఏడ్పును పండ్లుకొరుకుటయునుండు స్థలము. దిగువ చెప్పబడిన గుంపువారు దీనిలో పాలుపొందుదురు.

1. తమ ప్రధానత్వమును నిలుపుకొనని దేవదూతలు [యూదా 6.]..
2. యేసు సర్వశక్తిగల దేవుడని విశ్వసించని యూదులు [రాజ్య సంబంధులు లేక రాజ్యకుమారులు] [మత్త8:12].
3. పెండ్లివస్త్రమును ధరించుకొననివారు - తమ స్వనీతిచేతను నైతిక క్రియల చేతను దేవుని రాజ్యములోనికి ప్రవేశించుటకు ప్రయాసపడువారు. [మత్త 22:2,11-13].
4. దుష్టులైన దాసులు [మత్త 24:48-51].
5. తమ జీవితములోను సేవలోను వేషధారులైనవారు [మత్త 24:50].
6. తమ కివ్వబడిన తలాంతులను ఉపయోగించని. పనికిమాలిన సోమరులైన చెడ్డ దాసులు [మత్త.25:15,24-30].
7. ఒకసారి వెలిగింపబడి, తరువాత తప్పిపోయి వెనుకబడినవారు

[హెబ్రీ 6:4-8]. వీరిని గురించి అపొ. యూదా, వీరు కలలు కనుచు, శరీరమును అపవిత్ర పరచుకొనువారు, మహాత్ములను దూషించువారు, కయీను, బిలాము నడచిన త్రోవలలో నడిచి, కోరహు చేసినట్టు తిరస్కారము చేసినవారు, ప్రేమవిందులలో దొంగమెట్టులుగా ఉండి, నిర్భయముగా సుభోజనము చేయుచు, తమ్మునుతాము పోషించుకొనువారు, సణుగువారు, ఫిర్యాదుచేయువారు, నింధించువారు తమ దురాశలచొప్పున నడుచువారు, డంబమైన మాటలు పలికువారు, లాభము నిమిత్తము మనుష్యులను కొనియాడువారు అని సూచించు చున్నాడు [యూదా 8-13,16] పాపులును, వెనుకబడినవారును మరణించిన వెంటనే వారు పాతాళము లేక వెలుపటి చీకటిలోనికి వెళ్లి వేదనను అనుభవించుచున్నారు.

దవళమైన సింహాసన న్యాయతీర్పుకు తరువాత వీరు అగ్నిగుండములో పడవేయబడుదురు.ఈ విధముగా :-

[i] క్రీస్తువిరోధియు అబద్ధప్రవక్తయు హెర్ మెగిద్దోను యుద్ధముయొక్కఅంతమందు [వెయ్యి సంవత్సరముల పరిపాలనకు ముందుగా] ప్రాణముతోనే అగ్నిగుండములో పడవేయబడుదురు.

[ii] అటుతరువాత జనములను మోసపరచిన అపవాది గోగు మాగోగు యుద్ధముయొక్క అంతమందు [దవళమైన సింహాసన న్యాయతీర్పుకు ముందుగా] అగ్నిగుండములో పడవేయబడును.

[iii] ఆఖరిగా, దవళమైన సింహాసన న్యాయపు తీర్పుకు తరువాత పాపులును పెనుకబడినవారును [పాతాళము, వెలుపటి చీకటి] అగ్నిగుండములో వేయబడుదురు.

- - - - -

Standard - 11 పాఠము - 12

# పాత నిబంధన సేవ

**I.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి కానానువరకు చేసిన ప్రయాణమును ఎన్ని భాగములుగా విభజింపవచ్చును ? అవి ఏవి ?

ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి కానానువరకు చేసిన ప్రయాణమును రెండు భాగములుగా విభజింపవచ్చును :-

[i] ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశమునుండి విడుదల చేయబడినది మొదలుకొని సీనాయి పర్వతము దిగువ చేసిన ప్రయాణము,

[ii] సీనాయి పర్వతము దిగువనుండి కానాను వరకు చేసిన ప్రయాణము.

[సిలబస్]

2. పాత నిబంధన సేవను చేయుటకు ఎన్ని గుంపుల జనులను దేవుడు నియమించెను ? వారెవరు ? వారిలో ముఖ్యుడు ఎవరు ?

పాత నిబంధన సేవను చేయుటకు మూడు గుంపుల జనులను దేవుడు నియమించెను. వారు [i] ప్రధానయాజకుడు [ii] యాజకులు [iii] లేవీయులు. ప్రధానయాజకుడు ముఖ్యుడుగా యుండెను.

3. మొదటి ప్రధానయాజకుడు ఎవరు ? యాజకులు ఎవరి కుటుంబమునకు చెందిన వారుగా యుండవలెను ?

మొదటి ప్రధానయాజకుడు - అహరోను. యాజకులు అహరోను కుటుంబమునకు చెందినవారుగా యుండవలెను.

4. ప్రధానయాజకుడైన అహరోను ఏ వంశమునకు, గోత్రమునకు చెందినవాడు ?

ప్రధానయాజకుడైన అహరోను కహాతు వంశమునకు లేవీగోత్రమునకు చెందినవాడు.

5. తమకు యాజక సేవ చేయుటకు దేవుడు ఎవరిని ఏర్పరచుకొనెను ?

లేవీగోత్రములోయున్న కహాతు వంశమునకు చెందిన అహరోనును అతని కుమారులను యాజకరూపమైన సేవ చేయుటకు దేవుడు ఏర్పరచుకొనెను[I దిన 6:1-3],

6. ప్రధానయాజకుడు ఎప్పుడు ? ఎవరికొరకు అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించును ?

ప్రధానయాజకుడు సంవత్సరమునకు ఒకసారి, ఏడవ నెల పదియవనాడు తన నిమిత్తమును, యాజకుల నిమిత్తమును, సమాజపు ప్రజలందరి నిమిత్తమును అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించి ప్రాయశ్చిత్తము చేయును. [లేవీయ 16: 29-34].

7. దేవుడు ఇశ్రాయేలీయుల తొలిచూలులందరిని తనకొరకని ఎప్పుడు ఏర్పరచుకొనెను ?

దేవుడు ఐగుప్తు దేశములో తొలిచూలులను సంహరించిన దినమున మనుష్యుల తొలిచూలులనేమి పశువుల తొలిచూలులనేమి తనకొరకు ఏర్పరచుకొనెను. [సంఖ్యా 3:13]

8. లేవీయుల స్వాస్థ్యము ఎవరు ?

1. దేవుడైన యెహోవాయే వారికి స్వాస్థ్యము. [ద్వితి 10:9]
2. ఇశ్రాయేలీయుల దశమ భాగములన్నియు వారికి ఇవ్వబడెను [సంఖ్యా 18:21].

9. దేవుడు లేవీయులను ఎవరికి మారుగా ఏర్పరచుకొనెను ? వారు ఎవరికి దానముగా అప్పగింపబడిరి ?

ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి మారుగా దేవుడు లేవీయులను ఏర్పరచుకొనెను [సంఖ్యా 3:45]. లేవీయులు, అహరోనుకును, అతని కుమారులకును దానముగా అప్పగింపబడిరి.

10. లేవీయులలోని మూడు జట్టులు ఏవి ?

లేవీయులలో, కహాతీయులు, గెర్షోనీయులు, మెరారీయులు అను మూడు జట్టులుగా యుండిరి.

11. ప్రత్యక్షపుగుడారములో కహాతీయులు మోయు సేవ ఏమి ? క్రొత్త నిబంధన సేవలో వీరు ఎవరికి సూచనగా యున్నారు ?

**కహాతీయులు** :. వీరు ప్రత్యక్షపుగుడారముయొక్క అతిపరిశుద్ధమైన ఉపకరణములను తమ భుజముల మీద మోయువారు [సంఖ్యా 4:1-4;7:9]. వీరు, క్రొత్త నిబంధన సేవలో తమ ప్రాణమును ధారవోయుచున్న **ఉపదేశకులకు** సూచనగా యున్నారు.

12. ప్రత్యక్షపుగుడారములో గెర్షోనీయులు మోయు సేవ ఏమి ? క్రొత్త నిబంధన సేవలో వీరు ఎవరికి సూచనగా యున్నారు ?

**గెర్షోనీయులు** : వీరు తెరలను, కప్పుతెరలను [పైకప్పులను], త్రాళ్లను మోయువారు [సంఖ్యా 4:24-26]. వీరు వాటిని నాలుగు [రెండు రెండు] ఎద్దుల చేత ఈడ్వబడిన రెండు గూడు బండ్లలో ఉంచి మోసిరి. వీరు, క్రొత్త నిబంధనలో, తమ ప్రార్థనలద్వారా సేవచేయు **ప్రవక్తలకు** సూచనగా యున్నారు.

13. ప్రత్యక్షపుగుడారములో మెరారీయులు మోయు సేవ ఏమి ? క్రొత్త నిబంధన సేవలో వీరు ఎవరికి సూచనగా యున్నారు ?

**మెరారీయులు** : వీరు ప్రత్యక్షపుగుడారముయొక్క పలకను, అడ్డకర్రలను, స్థంభములను, దిమ్మలను, మేకులను మోసికొని వెళ్లువారు [సంఖ్యా 4:31-33]. వీరు క్రొత్త నిబంధనలో **సువార్తికులకు** ఛాయగా ఉన్నారు.

14. అరణ్యమందు ఇశ్రాయేలీయులు ఒక స్థలమునుండి మరియొక స్థలమునకు వెళ్లునప్పుడు వారు నివాసముచేయు స్థలములో ప్రత్యక్షపుగుడారమును ఏ విధముగా నిలువబెట్టిరి ?

ఇశ్రాయేలీయుల ప్రయాణములో గెర్షోనీయులును, మెరారీయులును ముందుగా వెళ్లి ప్రత్యక్షపు గుడారమును నిలువబెట్టిరి. తరువాత కహాతీయులు తమ భుజములమీద దాని ఉపకరణములను మోసికొనివచ్చి వాటిని అహరోనుకు అప్పగించిరి. అహరోనును అతని కుమారులును తగిన విధముగా వాటిని నిలువబెట్టిరి.

15. ప్రధానయాజకుడు, యాజకులు, లేవీయులు వీరు ప్రత్యక్షపుగుడారములో ఏయే స్థలములందు సేవ చేసిరి ?

| | |
|---|---|
| లేవీయులు | - బయట ఆవరణములో |
| యాజకులు | - పరిశుద్ధస్థలములోను, ఆవరణములోను |

ప్రధానయాజకుడు - అతిపరిశుద్ధస్థలము, పరిశుద్ధస్థలము, బయటి ఆవరణము అను ఈ మూడు స్థలములలో సేవ చేసిరి.

## II. క్లుప్తముగా జవాబులు వ్రాయుము :

1. ఇశ్రాయేలీయుల ప్రయాణమందు నెరవేర్చబడిన రెండు విధములైన సేవలు ఏవి ?

ఇశ్రాయేలీయుల ప్రయాణమందు నెరవేర్చబడిన రెండు విధములైన సేవలు :-

1. ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాసత్వమునుండి విడుదలచేసి ఎర్ర సముద్రమును దాటించి, సీనాయి పర్వతము యొద్దకు తెచ్చిన సేవ [నిర్గమ 12:40,41; 19:1,2].

ఇది మోషేద్వారాను అహరోను ద్వారాను చేయబడిన విడుదల యొక్క సేవ.

2, జనులను కనానులోనికి నడిపించునట్లు దేవునిద్వారా ఏర్పరచబడిన ప్రత్యక్షపు గుడారములో నెరవేర్చబడిన అహరోను క్రమప్రకారముగా వచ్చిన సేవ [సంఖ్యా 10:11-13; యెహో 4:11] ఇది, ప్రతిష్టతతో చేయబడిన అభిషేకించబడిన సేవ యగును.

2. ప్రధానయాజకునియొక్క అర్హతలు ఏవి ?

1. ప్రధానయాజకుడు సున్నతిపొందిన ఇశ్రాయేలీయుడుగాను
2. కనాను దేశములో ఎటువంటి పాలైనను, స్వాస్థ్యమైననుమైననులేని లేవీయుడుగాను
3. అభిషేకింపబడినవాడుగాను
4. ప్రతిష్టింపబడినవాడుగాను [పరిశుద్ధపరచబడినవాడుగాను]
5. ప్రత్యేకింపబడినవాడుగాను ఉండెను [సంఖ్యా 18:20; లేవీయ 8:6-12; నిర్గమ 40:12-16].

3. ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి మారుగా దేవుడు ఎవరిని ఏర్పరచుకొనెను ? ఎందుకు ?

1. ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి మారుగా దేవుడు లేవీయులను ఏర్పరచుకొనెను.
2. ఇశ్రాయేలీయులు బంగారు దూడను చేసికొని, దానికి సాగిలపడి దేవునికి కోపము రేపిరి. అప్పుడు మోషే యెహోవా పక్షముననున్నవారందరు నాయొద్దకు రండి అనగా లేవీయులందరు యెహోవా పక్షమునకు వచ్చిరి.

3. వారు దేవునికొరకు వైరాగ్యముగా మోషేకు విధేయులై బంగారు దూడకు సాగిలపడిన పాపమునకు ప్రతివాడు తన సహోదరుని, తన చెలికానిని, తన పొరుగువానిని చంపిరి.

4. ఈ విధముగా వారు దేవుని నామము నిమిత్తము వైరాగ్యము చూపినందున ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి మారుగా దేవుడు ఎవరిని ఏర్పరచుకొనెను [నిర్గమ 32:29; సంఖ్యా 3:12].

4. సాధారణమైన ఇశ్రాయేలీయులకంటే లేవీయుడు దేవుని దృష్టియందు శ్రేష్ఠుడు అనుటను నిరూపించుము?

1. సాధారణమైన ఒక ఇశ్రాయేలీయుడు తన ప్రాయశ్చిత్తార్ధము అర తులము వెండి ఇయ్యవలసియుండెను.

2. . ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి బదులుగా లేవీయులు ప్రత్యేకింపబడిరి.

3. లేవీయులకంటే ఎక్కువగా యుండిన ఇశ్రాయేలీయుల తొలిచూలులు అయిదేసి తులముల
వేండిని విమోచన ధనముగా ఇవ్వవలసియుండెను [నిర్గమ 30:15; సంఖ్యా 3:46,47].

4. ఈ విధముగా లేవీయులను దేవుడు ఘనతలోను, భాధ్యతలోను ఒక ఉన్నతమైన స్థితికి హెచ్చించెను.

5. పాత నిబంధన సేవ ఏ విధముగా క్రొత్త నిబంధన సేవకు ఛాయగా ఉన్నది ?

పాత నిబంధన సేవ క్రొత్త నిబంధన సేవకు ఛాయగా దేవునివలన నియమింపబడెను [హెబ్రీ 10:1].

| **పాత నిబంధన సేవ** | **క్రొత్త నిబంధన సేవ** |
|---|---|
| 1. ప్రధానయాజకుడు మోషే | 1. క్రీస్తుకు ఛాయగాఉన్నాడు[హెబ్రీ 9:11;10:28,29] |
| 2. బలులును,మేకలయొక్కయు, ఎడ్ల యొక్కయు రక్త,ము | 2.యేసుక్రీస్తుయొక్క శరీరమునకును రక్తమునకును సూచనగా యున్నవి [హెబ్రీ 9:10-14]. |
| 3. భూసంబంధమైన ప్రత్యక్షపు గుడారము | 3. పరలోకమునకు ఛాయగా ఉన్నది [హెబ్రీ 8:1,2]. |
| 4. అన్నపానములు, ప్రక్షాలనములు, వస్త్రములు ఆచారములు | 4. క్రొత్త నిబంధనయొక్క నిజమైన సేవకు ఛాయగా ఉన్నది. |

అందువలననే, "ఈ యాజకులు పరలోక సంబంధమగు వస్తువుల చాయారూపకమైన గుడారమునందు సేవ చేయుదురు" అని హెబ్రీయులకు 8:5 - లో  మనము చదువుచున్నాము.

6. లేవీయులలోని మూడు జట్టులను గురించి వ్రాయుము ?

లేవీయులలో, **కహాతీయులు, గెర్షోనీయులు, మెరారీయులు** అను మూడు జట్టులుగా యుండిరి.

**కహాతీయులు** :. వీరు ప్రత్యక్షపుగుడారముయొక్క అతిపరిశుద్ధమైన ఉపకరణ ములను తమ భుజముల మీద మోయువారు [సంఖ్యా 4:1-4;7:9]. వీరు, క్రొత్త నిబంధన సేవలో తమ ప్రాణమును ధారపోయుచున్న **ఉపదేశకులకు** సూచనగా యున్నారు.

**గెర్షోనీయులు** : వీరు తెరలను, కప్పుతెరలను [పైకప్పులను], త్రాళ్లను మోయువారు [సంఖ్యా 4:24-26].  వీరు వాటిని నాలుగు [రెండు రెండు] ఎద్దుల చేత ఈడ్వబడిన రెండు గూడు బండ్లలో ఉంచి మోసిరి. వీరు, క్రొత్త నిబంధనలో, తమ ప్రార్ధనలద్వారా సేవచేయు **ప్రవక్తలకు** సూచనగా యున్నారు.

**మెరారీయులు** : వీరు ప్రత్యక్షపుగుడారముయొక్క పలకను, అడ్డకర్రలను, స్థంభములను, దిమ్మలను, మేకులను మోసికొని వెళ్లువారు [సంఖ్యా 4:31-33]. వీరు క్రొత్త నిబంధనలో **సువార్తికులకు** ఛాయగా ఉన్నారు.

ఇశ్రాయేలీయుల ప్రయాణములో గెర్షోనీయులును, మెరారీయులును ముందుగా వెళ్లి ప్రత్యక్షపుగుడారమును నిలువబెట్టిరి. తరువాత కహాతీయులు తమ భుజములమీద దాని ఉపకరణములను మోసికొనివచ్చి వాటిని అహరోనుకు అప్పగించిరి. అహరోనును అతని కుమారులును సేవాక్రమములకు తగిన విధముగా వాటిని నిలువబెట్టిరి.

## III. <u>వివరించి జవాబులు వ్రాయుము :</u>

1. ప్రధానయాజకుడు మరియు యజకులయొక్క సేవాధర్మములు వ్రాయుము ?

<u>ప్రధానయాజకుడు మరియు యజకులయొక్క సేవాధర్మములు :-</u>

1. ప్రత్యక్షపు గుడారమంతటిని కాపాడుచుండుట [సంఖ్యా 18:3-5]
2. జనులకొరకు బలులనర్పించుట [లేవీయ 7:8]
3. ధూపము వేయుట [నిర్గమ 30:7,8]
4. దీపములు వెలుగుచుండునట్లు చక్కపరచుట [నిర్గమ 27:20,21; లేవీయ  - 24:2-4]
5. అపవిత్రులైనవారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుట [లేవీయ 14:19,20]

6. ధర్మశాస్త్రమును నేర్పుట [ద్వితీ 33:8-10]
7. సన్నిధి భక్ష్యములను [రొట్టెలను] చక్కపరచుట [లేవీయ 24:5-9]
8. నిబంధన మందసమును మోయుట [యెహో 3:6]
9. పలు సందర్భములలోను బూరలు ఊదుట [సంఖ్యా 10:1-10

ప్రధానయాజకుడు సంవత్సరమునకు ఒకసారి, ఏడవ నెల పదియవనాడు తన నిమిత్తమును, యాజకుల నిమిత్తమును, సమాజపు ప్రజలందరి నిమిత్తమును అతిపరిశుద్ధస్థలములో ప్రవేశించి ప్రాయశ్చిత్తము చేయును. [లేవీయ 16: 29-34].

- - - - - -

Standard -11 పాఠము - 13

## క్రొత్త నిబంధన సేవ

**I. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. మహిమగల సేవను ఎవరు చేయగలరు ?

    దేవునిచేత పిలువబడి, అభిషేకించబడి, ప్రతిష్టింపబడి తమకు కలిగినదంతయు విడిచిపెట్టిన వారే ఈ మహిమగల సేవను చేయగలరు [లూకా 14:25,26,33; మార్కు 10:28,29].

2. ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాసత్వమునుండి విడుదలను తీసుకొని వచ్చినది ఏది ? ఇది క్రొత్త నిబంధనలో దేనికి ఛాయగా ఉన్నది ?

    మోషేయు అహరోనును ఐగుప్తులో చేసిన సూచకక్రియలతోమహత్కార్యములతోను కూడిన సేవ, ఇశ్రాయేలీయులకు వారి దాసత్వములోనుండి విడుదలను తీసుకొనివచ్చెను. ఇది, క్రొత్త నిబంధన సేవయొక్క మొదటి అంశమై విడుదలనిచ్చు సేవకు - నలిగినవారిని విడిపించుటయు, చెరలోనున్నవారికి అనగా పాపము, రోగము, సాతాను, మరణభయము మొదలైన దాసత్వములలోనుండు జనులకు విడుదల నిచ్చునట్టి సేవకు ఛాయగా ఉన్నది [లూకా 4:18; మార్కు 3:14,15]

3. ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రపు మార్గముగా నడిపింపబడి సీనాయి పర్వతము దిగువకు తీసుకొనిబడిరి అనునది క్రొత్త నిబంధనలో దేనిని చూపుచున్నది ?

    ఇది, ఆత్మలు తాము విడుదల చేయబడిన తరువాత, బాప్తీస్మము పొంది, పరిశుద్ధాత్మతో నింపబడి సంఘములో చేర్చబడుటను చూపుచున్నది [అపొ 2:41,47].

4. సీనాయి పర్వతము దిగువనుండి ఇశ్రాయేలీయులను కనానుకు నడిపించిన సేవ దేనికి ఛాయగా ఉన్నది ?

ఇది, క్రొత్త నిబంధన సేవయొక్క రెండవ అంశమైన మహిమగల సేవకు - అనగా పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన సంఘమును సంపూర్ణతకు నడిపించు సేవకు ఛాయగా ఉన్నది [II కొరింథీ 3:7,8; 4:1]

5. యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై మనము ఏమి చేయవలెను ?

యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై మనము సమస్తమును నష్టపరచుకొని, వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనవలెను [ఫిలిప్పీ 3:7-11].

6. సంఘమును సంపూర్ణతకు నడిపించుటకొరకు, సంఘమునకు క్రీస్తుయొక్క వరములుగానున్నవారు ఎవరు ?

పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్యధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తల నునుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకు లనుగాను నియమించెనని వ్రాయబడిన ప్రకారముగా, సంఘమును సంపూర్ణతకు నడిపించుటకొరకు, వారే సంఘమునకు క్రీస్తు అనుగ్రహించు వరములగుచున్నారు [ఎఫెసీ 4:7-13].

7. తండ్రియొక్క సంపూర్ణ చిత్తము నెరవేర్చుటకు యేసు ఏమి చేసెను ?

తండ్రియొక్క సంపూర్ణ చిత్తము నెరవేర్చుటకు యేసు పరలోకముయొక్క సమస్త మహిమను విడిచిపెట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని,తన్నుతానే రిక్తముగా చేసుకొనెను [ఫిలిప్పీ 2:5-8].

8. యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై మనము సమస్తమును నష్టపరచుకొంటిని అని సాక్ష్యము చెప్పిన పరిశుద్ధుడు ఎవరు ? ఈ జీవన వ్యాపారములలో చిక్కుకొనకుండ దేవుని సేవకులను కాపాడునది ఏది ?

   1. అపొస్తలుడైన పౌలు [ఫిలిప్పీ 3:7-11].
   2. ప్రతిష్టయొక్క జీవితము

9. పరలోకరాజ్య మర్మములన్నియు ఎవరికి బయలుపరచబడియున్నవి ? లోతైన సత్యములు ఎవరికి బయలు పరచబడియున్నవి ?

పరలోకరాజ్య మర్మములన్నియు ప్రతిష్ఠ చేయబడిన దేవుని సేవకులకు మాత్రమే బయలుపరచబడి యున్నవి [మత్తయి 13:10,11]. లోతైన సత్యములు క్రొత్త నిబంధన పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి యున్నవి [ఎఫెసీ 3:5,6].

**II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>**

1. పాత నిబంధన సేవ, క్రొత్తనిబంధనసేవకు దేనికి ఛాయగా ఉన్నది ? పోల్చి వ్రాయుము ?

| **పాత నిబంధన సేవ** | **క్రొత్త నిబంధన సేవ** |
|---|---|
| 1. మోషేయు అహరోనును ఐగుప్తు దేశములో చేసిన సూచకక్రియలతోను మహత్కార్యములతోను కూడిన సేవ. ఇశ్రాయేలీయులకు వారి దాసత్వ ములోనుండి విడుదలను తీసుకొనివచ్చెను | 1. విడుదలనిచ్చు సేవకు - నలిగిన వారిని విడిపిం చుటయు చెరలోనున్నవారికి అనగా పాపము, రోగము, సాతాను, మరణ భయము మొదలైన నిచ్చునట్టి సేవకు ఛాయగాఉన్నది [లూకా 4:18; మార్కు 3:14,15] |
| 2. ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రపు మార్గముగా నడిపింపబడి సీనాయి పర్వతము దిగువకుతీసుకొని రాబడిరి. | 2.ఆత్మలు తాము విడుదల చేయబడిన తరువాత బాప్తీస్మము పొంది, పరిశుద్ధాత్మతో నింపబడి, సంఘములో చేర్చబడుటను చూపుచున్నది. [అపొ 2:41,47]. |
| 3. సీనాయి పర్వతము దిగువనుండి ఇశ్రాయేలీయులను. కనానుకు నడిపించిన సేవ | 3.క్రొత్త నిబంధన సేవయొక్క రెండవ అంశమైన మహిమగల సేవకుఅనగాపరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందిన సంఘమును సంపూర్ణ తకు నడిపించు సేవకు ఛాయగా యున్నది [II కొరింథీ 3:7,8; 4:1]. |

**III. <u>వివరముగా జవాబులు వ్రాయుము :</u>**

1. క్రొత్తనిబంధన సేవకులకు ప్రతిష్ఠయొక్క జీవితము ఎందుకు మిక్కలి ఆవశ్యకతయై యున్నది ? వాక్యాధారముతో వ్రాయుము ?

1 యేసు తన శిష్యులతో, "తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని" చెప్పెను [యోహాను 20:21]. తండ్రియొక్క సంపూర్ణచిత్తము నెరవేర్చుటకు, యేసు పరలోకముయొక్క సమస్త మహిమలను విడిచిపెట్టి,

దాసుని రూపమును ధరించుకొని, తన్ను తాను రిక్తునిగా చేసికొనెను.[ఫిలిప్పీ 2:5-8]. తన సేవకులయొద్దనుండి దానినే ఆయన ఎదురుచూచుచున్నాడు.

2. ఈ ప్రతిష్ఠ ఈ జీవన వ్యాపారములో చిక్కుకొనకుండ ఒకనిని కాపాడి, తన సమస్త అవసరలకొరకును దేవుని మాత్రము ఆశ్రయించి, విశ్వాసము మూలముగా జీవించుటకు అతనికి సహాయము చేయుచున్నది [II తిమోతీ 2:4].

3. గొర్రెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడించుటకు ఇది అతనికి సహాయము చేయుచున్నది [ప్రక 14:4].

4. పరి. పౌలు, యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై, తాను సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నానని సాక్ష్యము చెప్పిన విధముగా, ఇట్టి అతిశ్రేష్టమైన జ్ఞానమును పొందుటకు ఈ ప్రతిష్ఠ ఒకనికి సహాయము చేయుచున్నది. [ఫిలి3:7-11].

5. పరలోకరాజ్య మర్మములన్నియు ప్రతిష్ఠ చేయబడిన దేవుని సేవకులకు మాత్రమే బయలుపరచబడియున్నవి [మత్త. 13:10.11]. పూర్వకాలమందు మనుష్యులకు తెలియపరచబడని లోతైన సత్యములు, ఇప్పుడు క్రొత్తనిబంధన పరిశుద్ధులగు అపొస్తులులకును ప్రవక్తలకును బయలుపరచబడియున్నవి. [ఎఫేసీ 3:5,6].

6. ఈ ప్రతిష్ఠద్వారా, దేవుని సేవకులు ఎట్టి షరతులేకుండ తమ్మును క్రీస్తుకు అప్ప గించుకొనుచున్నారు. అందువలన, పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు, ఆయన కొందరిని అపొస్తులులనుగాను, కొందరిని ప్రవక్తలులనుగాను, కొందరిని సువార్తికు లనుగాను ఉపదేశకులనుగాను నియమించెనని వ్రాయబడిన ప్రకారముగా, సంఘ మును సంపూర్ణతకు నడిపించుటకొరకు, వారే సంఘమునకు క్రీస్తు అనుగ్రహించు వరములగుచున్నారు [ఎఫెసీ 4:7-13]. అందువలన క్రొత్తనిబంధన సేవకులకు ప్రతిష్ఠయొక్క జీవితము  మిక్కలి ఆవశ్యకతయై యున్నది.

2. క్రొత్త నిబంధ దేవుని సేవకులకు ఇవ్వబడిన పలు విధములైన పేర్లను వాక్యాధారముతో వ్రాయుము.

క్రొత్త నిబంధన సేవకులు:

1. శిల్పకారులు  [I కొరింధీ 3:10]
2. క్రీస్తుకు రాయబారులు  [II కొరింధీ 5:20].
3. దేవుని మర్మముల విషయములో గృహనిర్వాహకులు [I కొరింధీ 4:1]

4. సంఘమునకు తల్లి, తండ్రి [I దెస్స 2:7,11,12]/
5. సంఘమునకు పైని నాయకులుగా ఉన్నవారు [హెబ్రీ 13:17]
6. లెక్క ఒప్పుచెప్పవలసినవారివలె సంఘములోనున్న ఆతమలు కాయువారు [హెబ్రీ13:17]
7, అధ్యక్షులు [అపొ 20:28]
8. కాపరులు [I పేతురు 5:1-4]
9. పెద్దలు [I పేతురు 5:1]
10. ద్రాక్షాతోట పనివారు [మత్త 20:1]
11. క్రొత్త నిబంధనకు పరిచారకులు [II కొరిధీ 3:6]
12. దేవుని జతపనివారు [I కొరింధీ 3:9]. అను పలు పేర్లుతో పిలువభడుచున్నది,

Standard - 11 పాఠము - 14

# మెల్కీసెదెకు క్రమము

**I. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. లేవీయుల యాజకత్వము దేనికొరకు స్థాపింపబడెను ?

మోషేయొక్క దినములలో, ఆ కాలమందున్న జనులయొద్దనుండి దేవుడు ఎదురుచూచిన పరిశుద్ధతకు వారిని నడిపించుటకొరకు లేవీయుల యాజకత్వము స్థాపింపబడెను. [సిలబస్]

2. లేవీయ యాజకత్వమువలన సాధ్యము కాలేనిది ఏది ?

లేవీయ యాజకత్వమువలన జనులయొక్క మనసాక్షిని స్వభావమును సంపూర్తిగా పరిశుద్ధపరచుటకును సంపూర్ణము చేయుటకును సాధ్యముకాలేదు. [సిలబస్]

3. పాత నిబంధనలోని 12 గోత్రములు, క్రొత్త నిబంధనలో ఎవరికి సూచించుచున్నది ?

పాత నిబంధనలోని 12 గోత్రములు, క్రొత్త నిబంధనలో హృదయములో సున్నతి యైన మారుమనస్సుయొక్కఅనుభవము పొంది దేవుని కుటుంభముతో చేర్చబడి రక్షించబడిన దేవుని జనులను సూచించుచున్నది. [సిలభస్]

4. పాత నిబంధన లేవీయులు క్రొత్త నిబంధనలో ఎవరిని సూచించుచున్నారు ?

పాత నిబంధన లేవీయులు భూసంబంధమైన కార్యములలో అనుబంధము లేని వారుగా విశ్వాసము మూలముగా జీవించుచు అపొస్తలులయొక్క [క్రొత్త నిబ<ధన యాజకులయొక్క] బోధయందును, సహవాసమందును ఎడతెగక యుండు విశ్వాసులను సూచించుచున్నారు.

5. పాత నిబంధన యాజకులు క్రొత్త నిబంధనలో ఎవరికి ఛాయగా ఉన్నారు ?

యాజకులు తమయొక్క శరీరసంబంధమైన సమస్త బంధుత్వములను ఉపేక్షించి, తమకు కలిగినదంతయు విడిచిపెట్టినవారైన అభిషేకింపబడి, ప్రతిష్ఠ చేయబడిన క్రొత్త నిబంధనయొక్క  దేవుని సేవకులకు ఛాయగా ఉన్నారు.

6. పాత నిబంధనలో ప్రధానయాజకుడు క్రొత్త నిబంధనలో ఎవరిని సూచించుచున్నాడు ?

ప్రధానయాజకుడు, యాజకరాజ్యమునకు ముఖ్యుడుగా ఉండుటవలన, క్రొత్త నిబంధన యాజకత్వములో ప్రధానత్వము పొందిన అపొస్తలుల ఉద్యోగమును సూచించుచున్నాడు. [హెబ్రీ 3:1;  I కొరింధీ 12:28]

7. "ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము నేను మీతోకూడ ఉన్నానని" యేసు చెప్పిన మాటకు అర్థమేమి ?

తొలకరి వర్షపు కాలములో జీవించిన అపొస్తలులను గురించి మాత్రము కాదు, కడవరి వర్షపు కాలములోనువారివలె లేచు త్యాగులైన, పరిశుద్ధుల గురించి యేసు ఇచ్చట చెప్పుచున్నారు.

8. సంఘము ఏ పునాదిమీద చక్కగా అమర్చబడి కట్టబడుచున్నది ?

అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాదిమీద సంఘము చక్కగా అమర్చబడి కట్టబడుచున్నది  [ఎఫెసి 2:22].

**II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. లేవీయుల యాజకత్వము, ఎందుకు మనిష్యులను సంపూర్ణపరచలేదు ? [లేక] లేవీయుల యాజకత్వమువలన జనులయొక్క మనసాక్షిని, స్వభావమును సంపూర్తిగా పరిశుద్ధ పరచుటకును సంపూర్ణము చేయుటకును ఎందుకు సాధ్యముకాలేదు ?

లేవీయుల యాజకత్వమువలన జనులయొక్క మనసాక్షిని, స్వభావమును సంపూర్తిగా పరిశుద్ధపరచుటకును సంపూర్ణముచేయుటకును ఎందుకు సాధ్యముకాలేదు. అందుకు గల కారణము లేవనగా :-

1. జంతువుల బలులు చాలినవిగాను, సంపూర్ణమైనవిగాను యుండలేదు. వాటి వలన పాపములను తీసివేయుట అసాధ్యము. [హెబ్రీ 10:1-4].
2. మోషేద్వారా ఇవ్వబడిన ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణసిద్ధి కలుగజేయలేదు [హెబ్రీ 7:11].
3. యాజకత్వమునకు, దానికి చెందిన హద్దులు ఉండెను. అది ఇతరులను సంపూర్ణతకు నడిపించలేనిదిగా యుండెను. [హెబ్రీ 7:18,19].
4. యాజకులు అర్పించిన బలులు వారియొక్క సొంత మస్సాక్షికే సంపూర్ణసిద్ధి కలుగజేయలేక పోయెను. [హెబ్రీ 9:9]

2. మెల్కీసెదకు ఎవరు ? "పరిశుద్ధాత్మయే - మెల్కొసెదకు" అనుట ఏవిధముగా తెలియబడుచున్నది?
   1. మెల్కీసెదకు నీతికి రాజు, షాలేము రాజు, సమాధానపు రాజు.
   2. తండ్రిలేనివాడు, తల్లిలేనివాడు, వంశావళి లేనివాడు
   3. వంశావళి లేనివాడుగా యుండుటవలన ఆయన ఆదాముగా ఉండుటకు వీలులేదు
   4. ఆయన జీవిత కాలమునకు ఆదియైనను జీవమునకు అంతమైనను లేనివాడునై యుండుటవలన, దేవుని దూతగా ఉండుటకు వీలులేదు. ఏలయనగా దేవదూతలకు "జీవితకాలమునకు" ఆది ఉన్నది.
   5. ఆయన దేవుని యాజకుడుగా ఉండుట వలన, ఆయన తండ్రియైన దేవుడై యుండజాలడు.
   6. ఆయన దేవుని కుమారిని పోలినవాడుగా యుండుటవలన ఆయన క్రీస్తుకూడ కాదు. కాబట్టి, ఆయన జీవిత కాలమునకు ఆదియైనను, జీవమునకు అంతమైనను లేనివాడునైయున్న పరిశుద్ధాత్మయేగాని మరి ఎవరును కాదు. ఇందును బట్టి "పరిశుద్ధాత్మయే - మెల్కీసెదకు" అనుట తెలియబడుచున్నది.

3. మెల్కీసెదకు క్రమమునకు చెందిన యాజకత్వము లేవీయుల యాజకత్వముకంటె ఎందుకు ఘనమైనది ?

అబ్రాహాము నలుగురు రాజులను ఓడించి తిరిగి వచ్చినప్పుడు, మెల్కీసెదకు అతనిని ఎదుర్కొనుటకు వచ్చి అతనికి రొట్టెను ద్రాక్షారసము ఇచ్చినది ఆదికాండము 14 - వ అధ్యాయములో మనము చదువుచున్నాము. అప్పుడు అబ్రాహాము ఆయనకు పదియవ వంతు [దశమభాగము] ఇచ్చెను. అప్పుడు లేవి అబ్రాహాము గర్భములో

ఉండుటవలన, అతడుకూడ ఆయనకు దశమాంశములను అనగా పదియవవంతు ఇచ్చెనని మనము చెప్పవచ్చును [హెబ్రీ 7:9,10]. కాబట్టి, మెల్కీసెదకు క్రమమునకు చెందిన యాజకత్వము, లేవీయుల యాజకత్వముకంటెను ఘనమైనది.

4. మెల్కీసెదకు క్రమమనగా యేమి ?

మెల్కీసెదకు, తండ్రిలేనివాడును, తల్లిలేనివాడును, వంశావళిలేనివాడును, జీవితకాలమునకు ఆదియైనను జీవమునకు అంతమైనను లేనివాడునైయుండి దేవుని కుమారుని పోలియుండి, నిరంతరము యాజకుడుగా యున్నాడు. ప్రభువైన యేసు శరీర సంబంధమైన సకల బంధుత్వములను ఉపేక్షించినవాడుగాను, తన తల్లిని, తన సహోద రులను అంగీకరించనివాడుగాను యుండెను [మత్త12:48]. క్రొత్త నిబంధన కాలములో భూమిమీద ప్రభువు నియమించిన యాజకత్వము, యాజకుడు, ప్రతిష్ట మూలముగా తండ్రియు తల్లియు వంశావళియు లేనివాడుగాయుండు ఒక క్రమము యగును అనునది ఇందునుండి మనకు అర్థమగుచున్నది.

## III. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :

1. అహరోను క్రమమును మెల్కీసెదకు క్రమమును పోల్చి వ్రాయుము.

| అహరోను క్రమము | మెల్కీసెదకు క్రమము |
|---|---|
| 1. అహరోను క్రమములో మొదటి ప్రధానయాజకుడు అహరోను | 1. మెల్కీసెదకు క్రమములో మొదటి ప్రధాన యాజకుడు క్రీస్తు. |
| 2. అహరోను క్రమములో, యాజకత్వము అహరోను యొక్క కుటుంబమునకు మాత్రము ఇవ్వబడెను. అది పుట్టుకతో కలిగినది. | 2. మెల్కీసెదకుయొక్క క్రమములో యాజకత్వము పుట్టుకతోకాదు, పిలుపువలన కలిగినది [హెబ్రీ 7:11]. |
| 3. అహరోను క్రమము ఎల్లప్పుడును నిలిచియుండలేదు యాజకులు మరణము పొందుటచేత అది మార్చబడెను. [హెబ్రీ 7:23]. | 3. మెల్కీసెదకు క్రమముచొప్పున యాజకుడైన క్రీస్తు మరణించినను పునరుత్థానుడై నిరంతరము యాజకుడు గా ఉన్నాడు . [హెబ్రీ7:24,25].గనుక ఈ క్రమమునక చెందిన సేవ నిత్యములోను కొనసాగును. |

| | |
|---|---|
| 4. అహరోను క్రమము ప్రమాణముతో ఇవ్వబడలేదు. | 4. క్రొత్త నిబంధన యాజకత్వము ప్రమాణ ముతో ఇవ్వబడెను. [హెబ్రీ 7:20-22; కీర్త 110:4] |
| 5. అహరోను క్రమము శరీరానుసారముగా నెరవేర్చ బడు ఆజ్ఞగల ధర్మశాస్త్రమునుబట్టి కలిగినదిగా . యుండెను. | 5. మెల్కీసెదకు క్రమము చొప్పున వచ్చిన నియమము నాశనములేని జీవమున కున్న శక్తిని బట్టి నియమింపబడి |
| 6. అహరోను క్రమములో, యాజకులు అభిషేకతైల ముతోఅభిషేకము చేయబడిరి. ఈ తైలము నిర్ణ యింపబడిన కొలత ప్రకారము కొన్ని సంభార ములతో [దినుసులతో] తయారుచేయబడవలసి యుండెను [నిర్గమ 30: 23-25, 30] | 6. మెల్కీసెదకు క్రమములో, "కొలతలే కుండ" అను గ్రహింపబడు పరిశుద్ధాత్మతో మనము అభిషే కించబడుచున్నాము [యోహాను 3:33,34] |
| 7. అహరోను క్రమము చొప్పున నియమింపబడిన యాజకత్వము ఏ మనుష్యునినైనను సంపూర్ణు . నిగా చేయలేదు ఎందుకనగా ఆ క్రమము చొప్పున నియమింపబడిన యాజకులు బలహీ. నతగల మనుష్యులైయున్నారు | 7. మెల్కీసెదకు క్రమము చొప్పుననియమింప బడిన యాజకత్వము మనుష్యుని పూర్ణు నిగా చేయుచున్నది. ఎందుకనగా యేసు బలహీనుడుకాడు ఆయన శోధింపబడి, పాపములేనివాడుగాఉండెను. . [హెబ్రీ7:27,28;4:15]. |
| 8. అహరోను క్రమము చొప్పున నియమింపబడిన యాజకత్వము హస్తకృతమైన గుడారములో చేయు సేవగా యుండెను | 8. మెల్కీసెదకు క్రమము చొప్పున గుడారములో బడిన యాజకత్వముమరి ఘనమైనదియు పరిపూర్ణమైనదుయునైన గుడారములో చేయు సేవగా యున్నది [హెబ్రీ 9:11,12]. |
| 9. అహరోను క్రమములో చావునకు లోనైనవారు పదియవ వంతులను పుచ్చుకొనిరి. | 9. మెల్కీసెదకు క్రమములో జీవించుచున్నా రను సాక్ష్యము పొందినవారు పదియవ వంతులను పుచ్చు కొనుచున్నారు. [హెబ్రీ 7:8]. |

- - - - - -

Standard - 11 పాఠము - 15

# విశ్వాస జీవితము

**I. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. యధార్థమైన దేవుని జనులు తమ శరీరమునకును, జీవమునకును అవసరమైన సమస్తమును ఏ విధముగా పొందవలెను ?

   యధార్థమైన దేవుని జనులు తమ శరీరమునకును, జీవమునకును అవసరమైన సమస్తమును విశ్వాసమువలన పొందవలెను. [సిలబస్].

2. ఒక్కొక్కరు ఏ స్థితికి తగినట్లుగా విశ్వాసమును అనుభవించగలరు ?

   ఒక్కొక్కరు తన ఆత్మీయ జీవితముయొక్క స్థితికి తగిన విధముగా విశ్వాసమును అనుభవించగలరు.

3. విశ్వాసము జీవితముచేసిన పాత నిబంధన పరిశుద్ధులలో నలుగురి పేర్లను వ్రాయుము ?

   నోవహు, అబ్రాహాము, యోసేబు, ఏలీయా

4. సంపూర్ణమైన విశ్వాస జీవితము చేయుటకు ఎవరు పిలువబడియున్నారు ?

   క్రొత్త నిబంధన పరిశుద్ధులు సంపూర్ణమైన విశ్వాస జీవితము చేయుటకు పిలువబడియున్నారు [సిలబస్].

5. దేవుడు ఎప్పుడు ఆత్మ ఫలమైన విశ్వాసమును తన పిల్లలకు ఇచ్చుచున్నాడు ?

   ఒక దేవుని బిడ్డ పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందునప్పుడు దేవుడు అతనికి ఆత్మ ఫలమైన విశ్వాసమును అనుగ్రహించుచున్నాడు [గలతీ 5:22].

6. దేవుడు దేవుని పిల్లలలోయుండు విశ్వాసముయొక్క వరమును ఎప్పుడు క్రియచేయునట్లు చేయుచున్నాడు ?

   దేవుడు ఎప్పుడైతే అసాధారణమైన ఒక కార్యమును ఒక దేవుని బిడ్డ మూలముగా జరిగించవలెనని కోరునో, అప్పుడెల్లను, ఆ నిర్ణయింపబడిన సమయములలో ఆయన అతనియందు ఈ విశ్వాసముయొక్క వరము క్రియచేయునట్లు చేయుచున్నాడు. [సిలబస్]

7. ప్రస్తుతము ఏ సంఘముయొక్క సేవకులు విశ్వాస జీవితముయొక్క క్రమమును అనుసరించుచున్నారు ? వారు తమకు కావలసినవన్నియు ఏ విధముగా పొందుచున్నారు ?

పెంతెకొస్తు మిషన్ లోనున్న దేవుని సేవకులు విశ్వాస జీవితముయొక్క క్రమమును అనుసరించుచున్నారు. వారు తమ అన్నపానములు, వస్త్రములు, విశ్వాస గృహములు, ప్రయాణ ఖర్చులు మరియు తమ జీవనమునకు కావలసిన వాటన్నిటిని విశ్వాసమువలన పొందుచున్నారు. [సిలబస్]

8. విశ్వాసముయొక్క మెట్లు ఎన్ని ? అవి ఏవి ?

విశ్వాసముయొక్క మెట్లు ఐదు. ఏవేవనగా :-

1. అల్పవిశ్వాసము  2. గొప్ప విశ్వాసము  3. ఆవగింజంత విశ్వాసము

4.. అతిపరిశుద్ధ విశ్వాసము  5. దేవుని కుమారునియొక్క విశ్వాసము

[సిలబస్]

9. గొప్ప విశ్వాసము అనగా ఏమి ?

గొప్ప విశ్వాసమనునది, గుర్తింపబడిన కొందరిలో సాధారణముగా ఎవరును వారియొద్దనుండి దానిని యెదురుచూడని కొన్ని నిర్ణయింపబడిన సందర్భములలో కనబడు విశ్వాసముయొక్క అసాధరణమైన పరిమాణమగును. [సిలబస్]

10. ఆవగింజంత విశ్వాసము అనునది దేనిని చూపుచున్నది ?

ఆవగింజ ఇతర విత్తనములలో యున్న విధముగా లోపల గాలి రంధ్రములు లేని సంపూర్ణమైన గింజయైయున్నది.. కాబట్టి, ఆవగింజంత విశ్వాసమనునది దృఢ విశ్వాసమును చూపుచున్నది. [సిలబస్].

11. దేవుని కుమారునియొక్క విశ్వాసము అనగా ఏమి ?

పాపియైన మనుష్యుని దేవుని పోలికగా రూపాంతరపరచుటకు దేవుని కుమారుడైన యేసు తన్నుతానే బలిగా అర్పించుకొనినప్పుడు ఆయనకున్నది ఈ విశ్వాసమే దేవుని కుమారుని విశ్వాసము. [సిలబస్]

12. విశ్వాసము దేనికి పోల్చబడియున్నది ? ఎందుకు ?

విశ్వాసము సువర్ణమునకు పోల్చబడియున్నది. సువర్ణము శుద్ధపరచబడి, పుటము వేయబడునట్లుగా, విశ్వాసము కూడ అగ్నిపరీక్షవలన అమూల్యమైనదగుచున్నది. [సిలబస్]

13. విశ్వాసము పలు విధములైన దశలు యున్నవి, అయినప్పటికిని, అది అమూల్యమైన విశ్వాసమగుటకు ఏమి చేయవలెను ?

విశ్వాసము పలు విధములైన దశలు యున్నవి, అయినప్పటికిని, అది అమూల్యమైన విశ్వాసమగుటకు శోధనద్వారా వెళ్లవలసియున్నది. [సిలబస్]

II. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. ప్రకృతి సంబంధమైన విశ్వాసమును గురించి వ్రాయుము.

**ప్రకృతి సంబంధమైన విశ్వాసము :-** ఇది ప్రతి మనుష్యునిలోను ఉండువిశ్వాసము. ఇది ప్రతి యొక్కరిలోను వెవ్వేరు పరిమాణములలో కనబడుచున్నది. అది లేకుండ మనుష్యుడు ఈ లోకములో జీవించలేడు. ఉదా :ఒక మనుష్యుడు తన కార్యాలయమునకు వెళ్లి క్షేమముగా తిరిగి వచ్చుదునను విశ్వాసము అతనికి ఉండవలెను. ప్రకృతి సంబంధి యైన మనుష్యునికి, ఈ లోకములో తాను దేనిని చేయవలెనని తీర్మానించుచున్నాడో దానిని చేసి నెరవేర్చుటకు ప్రకృతి సంబంధమైన విశ్వాసము ఉన్నది. ఈ విశ్వాసమునకు దానికి చెందిన హద్దులు ఉన్నవి. అయినప్పటికిని, మనుష్యుడు ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములను పొందుటకు ఈ విశ్వాసమును ఉపయోగించవలెనని దేవుడు ఎదురు చూచుచున్నాడు.

2. విశ్వాస జీవితము అనగా ఏమి ?

ప్రభువైన యేసు, ఈలోకములో తన సేవను సంపూర్ణము చేసి, తన సేవను తన శిష్యులు కొనసాగించవలెనని ఆజ్ఞాపించి పరలోకమునకు ఆరోహణమయ్యెను. ఆయన వారికి ఎటువంటి భూసంబంధమైన ఐశ్వర్యములను ఉంచి వెళ్లలేదు. యోహాను 14:1.27 - లో, వారికి ఆయన విశ్వాసము, శాంతి [సమాధానము] మొదలైన ఐశ్వర్యములను మాత్రమే అనుగ్రహించెను. పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము మూలముగా క్రొత్త నిబంధన సంఘము స్థాపింపబడిన తరువాత, క్రొత్త నిబంధన దేవుని సేవకులు [అది అపొస్తలుల కాలములో జీవించిన దేవుని సేవకులు] ఈ విశ్వాస జీవితములో ఎడతెగక

నిలిచియుండిరి. ఆ కాలమందు జీవించిన అపొస్తలులకు లేక శిశ్యులకు జీతముగాని, బత్తెముగాని ఇవ్వబడలేదు [I కొరిధీ 9:9,10]. సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు [I కొరింధీ 9:14; లూకా 10:7].

ఈ విధముగా దేవుని ప్రజలు తమ అన్నపానములు, వస్త్రములు, విశ్వాస గృహములు, ప్రయాణ ఖర్చులు మరియు తమ జీవనమునకు కావలసిన వాటినన్నిటిని విశ్వాసమువలన పొంది జీవించుటే విశ్వాస జీవితము అని పిలుచుచున్నాము.

3. అల్పవిశ్వాసముగల విశ్వాసులు ఎటువంటివారుగా ఉన్నారు ?

మొదటిగా, అల్పవిశ్వాసముగలవారు, తమ వ్యక్తిగతమైన అవసరతలను గురించి ఎల్లప్పుడును చింతించుచున్నారు [మత్త. 6:30,31].

రెండవదిగా. వారు శోధనలను, పరీక్షలను గురించి భయపడుచున్నారు. [మత్త 8:23-27].

మూడవదిగా, వారు తాము అంతమువరకు ఆయన అడుగుజాడల మార్గములో వెంబడింపగలమా అను సందేహము గలవారుగా యున్నారు. [మత్త 14:28-33]

నాలుగవదిగా, వారు హితబోధలను గ్రహింపలేకయు, దుర్బోధలను వివేచింపలేకయు ఉన్నారు [మత్త 16:8,12].

4. ఆవగింజంత విశ్వాసము ఎందుకు మనకు అవసరమై యున్నది ?

మొదటిగా, మనము సేవచేయుటకును, దయ్యములను వెళ్లగొట్టుటకును, ఇతరులను రక్షణలోనికి నడిపించుటకును ఈ విశ్వాసము మనకు అవసరమై యున్నది [మత్త 17:14-21]

రెండవదిగా, పరుల ఉపకారములను క్షమించి మరచిపోవుటకును, మన శత్రువులను ప్రేమించుటకును, మనలను హింసించువారిని ఆశీర్వధించుటకును, క్రిస్తు స్వభావములో ఎదుగుటకును ఇట్టి విశ్వాసమవసరమైయున్నది [లూకా 17:3-6;23:34]

5. అతిపరిశుద్ధమైన విశ్వాసము ఏ విధముగా మన ఆత్మీయ జీవితముయొక్క ఎదుగుదలకు సహాయము చేయుచున్నది ?

అతిపరిశుద్ధస్థలము, అనగా సీయోను, నూతన యెరుషలేములోనికి ప్రవేశించుటకు ఒకరికి అతిపరిశుద్ధమైన విశ్వాసము అవసరమై యున్నది.పాపములను, చెడు అలవాటు లను, చెడు తలంపులను జయించి, జయజీవితము చేయుటకు ఈ విశ్వాసము మనకు సహాయము చేయుచున్నది. ఇది మన మనస్సులో ఎటువంటి పోరాటమును లేకుండ మనము విశ్రాంతి పొందుటకు సహాయము చేయుచున్నది. మనము క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తె కాగలము అను నిరీక్షణను, ఆయన పరిశుద్ధుడైయున్న ప్రకారము మనముకూడా పరిశుద్ధులముగా యుండగలము. అను నిరీక్షణను ఇది మనకు అనుగ్రహించుచున్నది [యూదా 20,21; I పేతురు 1:14-16].

## III. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :

1. విశ్వాసమును ఎన్ని భాగములుగా విభజింపవచ్చును ? అవి ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము.

విశ్వాసమును మూడు పెద్ద భాగములుగా విభజింపవచ్చును :-

1. **ప్రకృతి సంబంధమైన విశ్వాసము** 2. **ఆత్మ ఫలమైన విశ్వాసము** 3. **విశ్వాసపు వరము**

1 **ప్రకృతి సంబంధమైన విశ్వాసము :-** ఇది ప్రతి మనుష్యునిలోను ఉండు విశ్వాసము. ఇది ప్రతి యొక్కరిలోను వెవ్వేరు పరిమాణములలో కనబడుచున్నది. అది లేకుండ మనుష్యుడు ఈ లోకములో జీవించలేడు. ఉదా : ఒక మనుష్యుడు తన కార్యాలయమునకు వెళ్లి క్షేమముగా తిరిగి వచ్చుదునను విశ్వాసము అతనికి ఉండవలెను. ప్రకృతి సంబంధియైన మనుష్యునికి, ఈ లోకములో తాను దేనిని చేయవలెనతీర్మానించుచున్నాడో దానిని చేసి నెరవేర్చుటకు ప్రకృతి సంబంధమైన విశ్వాసము ఉన్నది. ఈ విశ్వాసమునకు దానికి చెందిన హద్దులు ఉన్నవి. అయినప్పటికిని, మనుష్యుడు ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములను పొందుటకు ఈ విశ్వాసమును ఉపయోగించవలెనని దేవుడు ఎదురు చూచుచున్నాడు.

2. **ఆత్మ ఫలమైన విశ్వాసము** :- ఒక దేవుని బిడ్డ పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొందునప్పుడు, దేవుడు అతనికి ఆత్మఫలమైన విశ్వాసమును అనుగ్రహించుచున్నాడు [గలతీ 5:22]. విశ్వాసముయొక్క ఈ అంశము అతనిలో దేవునివలన నాటబడి, అతని ఆత్మీయ జీవితముయొక్క ఎదుగుదలకు సహాయము చేయుచున్నది.

3. **విశ్వాసపు వరము** :- దేవుడు ఎప్పుడైతే అసాధారణమైన ఒక కార్యమును ఒక దేవుని బిడ్డ మూలముగా జరిగించవలెనని కోరునో, అప్పుడెల్లను, ఆ నిర్ణయింపబడిన సమయములలో ఆయన అతనియందు ఈ విశ్వాసముయొక్క వరము క్రియచేయునట్లు చేయుచున్నాడు. ఆ మనుష్యునియొక్క ప్రకృతి సంబంధమైన విశ్వాసము చేత దేవుడు అట్టి అద్భుతములను, స్వస్థతలను జరిగించలేడు. ఈ విశ్వాసముతోనే, పేతురు కుంటివానితో "నడువుమని" చెప్పెను [అపొ 3:6-8].

2. విశ్వాసముయుక్క అంశములను వాక్యాధారముతో వ్రాయుము.

1. రక్షణకు హేతువైన విశ్వాసము [అపొ 16:31]
2. అనుదిన ఆవశ్యకతలకొరకైన విశ్వాసము [రోమా 1:17].
3. స్వస్థపరచు విశ్వాసము [యాకోబు 5:15].
4. మృతులను జీవింపజేయు విశ్వాసము [రోమా 4:17-19]

5. శోధనలు, పరీక్షలు, శ్రమలు, అపాయములు మొదలైనవాటిలోనుండి విడుదలనిచ్చు విశ్వాసము [హెబ్రీ 11:32-34].

6. భవిష్యత్ కాలపు సంభవములను ముందుగా తెలుసుకొను విశ్వాసము [హెబ్రీ 11:22].

7. జయజీవితము చేయుటకొరకు సహాయముచేయు విశ్వాసము [I యోహాను 5:4].

## IV. వివరముగాను తేటగాను వాక్యాధారముతో వ్రాయుము :

1. విశ్వాసముయొక్క పలు మెట్లను వాక్యాధారముతో వ్రాయుము.

:విశ్వాసముయొక్క పలు మెట్లు :

**అల్పవిశ్వాసము :** మొదటిగా, అల్పవిశ్వాసముగలవారు, తమ వ్యక్తిగతమైన అవసరతలను గురించి ఎల్లప్పుడును చింతించుచున్నారు [మత్త. 6:30,31].

రెండవదిగా. వారు శోధనలను, పరీక్షలను గురించి భయపడుచున్నారు. [మత్త 8:23-27].

మూడవదిగా, వారు తాము అంతమువరకు ఆయన అడుగుజాడల మార్గములో వెంబడింపగలమా అను సందేహము గలవారుగా యున్నారు. [మత్త 14:28-33]

నాలుగవదిగా, వారు హితబోధలను గ్రహింపలేకయు, దుర్బోధలను వివేచింపలేకయు ఉన్నారు [మత్త 16:8,12].

**గొప్ప విశ్వాసము :** గొప్ప విశ్వాసమనునది, గుర్తింపబడిన కొందరిలో సాధారణముగా ఎవరును వారియొద్దనుండి దానిని యెదురుచూడని కొన్ని నిర్ణయింపబడిన సందర్భములలో కనబడు విశ్వాసముయొక్క అసాధరణమైన పరిమాణమగును.

శతాధిపతి ఒక అన్యుడుగా ఉన్నప్పటికిని, తన దాసుడు స్వస్థపరచబడుటకు యేసు ఒక మాట మాత్రము సెలవిచ్చిన చాలును అనిచెప్పినది అతని గొప్ప విశ్వాసమును చూపుచున్నది [మత్త :10]. కనాను స్త్రీయందు ఈ గొప్ప విశ్వాసము ఉన్నందువలననే ఆమె కూడ తన కుమార్తె స్వస్థపరచబడుటకొరకు యేసును పట్టుదలతో తొందరపెట్టెను [మత్త 15:28].

**ఆవగింజంత విశ్వాసము** :. మొదటిగా, మనము సేవచేయుటకును, దయ్యములను వెళ్లగొట్టుటకును, ఇతరులను రక్షణలోనికి నడిపించుటకును ఈ విశ్వాసము మనకు అవసరమై యున్నది [మత్త 17:14-21]

రెండవదిగా, పరుల ఉపకారములను క్షమించి మరచిపోవుటకును, మన శత్రువులను ప్రేమించుటకును, మనలను హింసించువారిని ఆశీర్వధించుటకును, క్రీస్తు స్వభావములో ఎదుగుటకును ఇట్టి విశ్వాసమవసరమై యున్నది [లూకా 17:3-6;23:34]

**అతిపరిశుద్ధమైన విశ్వాసము :** అతిపరిశుద్ధస్థలము, అనగా సీయోను, నూతన యెరుషలే ములోనికి ప్రవేశించుటకు ఒకరికి అతిపరిశుద్ధమైన విశ్వాసము అవసరయున్నది. పాపములను, చెడు అలవాటులను, చెడు తలంపులను జయించి, జయజీవితము చేయుటకు ఈ విశ్వాసము మనకు సహాయము చేయుచున్నది. ఇది మన మనస్సులో ఎటువంటి పోరాటమును..లేకుండ మనము విశ్రాంతి పొందుటకు సహాయము చేయుచున్నది. మనము క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తె కాగలము అను నిరీక్షణను, ఆయన పరిశుద్ధుడైయున్న ప్రకారము మనముకూడా పరిశుద్ధులముగా యుండగలము. అను నిరీక్షణను ఇది మనకు అనుగ్రహించుచున్నది [యూదా 20,21; I పేతురు 1:14-16] .

**దేవుని కుమారునియొక్క విశ్వాసము** : పాపియైన మనుష్యుని దేవుని పోలికగా రూపాంతరపరచుటకు దేవుని కుమారుడైన యేసు తన్నుతానే బలిగా అర్పించుకొనినప్పుడు ఆయనకున్నది ఈ విశ్వాసమే. ఆయన, తనకొరకు ఒక పెండ్లికుమార్తెను లేక తనకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతకు ఎదిగిన సంపూర్ణపరచబడిన ఒక గుంపు పరిశుద్ధులను తాను రూపించగలను అని విశ్వసించెను. ఈ విశ్వాసముద్వారా మనమును, ఇతరులను క్రీస్తుయొక్క సంపూర్ణతకు ఎదిగి రూపాంతరము పొందగలమని మనము విశ్వసించుచున్నాము [కొలొస్స 1:28].

విశ్వాసము పలు విధములైన దశలు యున్నవి, అయినప్పటికిని, అది అమూల్యమైన విశ్వాసమగుటకు శోధనద్వారా వెళ్లవలసియున్నది. విశ్వాసము సువర్ణమునకు పోల్చబడియున్నది. సువర్ణము శుద్ధపరచబడి, పుటము వేయబడునట్లుగా, విశ్వాసము కూడ అగ్నిపరీక్షవలన అమూల్యమైనదగుచున్నది [I పేతురు 1:7].

Standard - 11 పాఠము - 16

## పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడుట

**I. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. పరిశుద్ధపరచబడుట అనగా ఏమి ?

   పరిశుద్ధపరచబడుట అనగా ప్రత్యేకింపబడుట అని అర్థము. [సిలబస్]

2. రక్తముచేత పరిశుద్ధపరచబడుట అనగా ఏమి ? అది మన జీవితములో ఎప్పుడు ప్రారంభమగుచున్నది?

పాపములోనుండియు, పాపులలోనుండియు ప్రత్యేకింపబడుట యనునది రక్తముచేత పరిశుద్ధపరచబడుటయగును. ఇది రక్షణలో ప్రారంభమగుచున్నది. [సిలబస్]

3. వాక్యముచేత పరిశుద్ధపరచబడుట అనగా ఏమి ? అది మన జీవితములో ఎప్పుడు ప్రారంభమగుచున్నది?

లోకములోనుండియు, లోకవస్తువులలోనుండియు ప్రత్యేకింపబడుట వాక్యముచేత పరిశుద్ధపరచబడుటయగును. ఇది నీటి బాప్తీస్మములోమనము దేవుని వాక్యమునకు విధేయులగునప్పుడు ప్రారంభమగుచున్నది..

4. పరిశుద్ధాత్మచేత పరిశుద్ధపరచబడుట అనగా ఏమి ? అది మన జీవితములో ఎప్పుడు ప్రారంభమగుచున్నది ?

మనము న స్వార్ధము [అహము] నుండి విడుదల పొందుటే పరిశుద్ధాత్మచేత పరిశుద్ధపరచబడుట యగును. ఇది, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మములో ప్రారంభమగుచున్నది. [సిలబస్]

5. ఆత్మ పేటియొక్క పీఠమై యున్నది ? అవి దేనివలన పరిశుద్ధపరచబడవలెను ?

అత్మ అనునది, తలంపు, తలంపులలోని ఊహ, ఉద్దేశము, పధకము, జ్ఞానము మొదలైన వాటియొక్క పీఠము. ఇవి పరిశుద్ధాత్మచేత పరిశుద్ధపరచబడవలెను.[సిలబస్]

6. అపొ. పౌలు ఫిలిప్పీయులకు వ్రాయునప్పుడు "క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము" అని ఎవరిని చెప్పుచున్నాడు ?

శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క ఆత్మవలన ఆరాధించుచు, "క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము" అని చెప్పుచున్నాడు.[ఫిలిప్పీ 3:3].

7. క్రీస్తు మనకు సర్వమును అందరిలో ఉన్నవాడై యుండుటకు మనమేమి చేయవలెను ?

[i] "శరీరమందు అతిశయించుట" [I కొరింధీ 1:27-29] అని పిలువబడుచున్న అహముయొక్క సమస్త అతిశయములను మనము విడిచిపెట్టవలెను.

[ii] తనను సృష్టించినవాని పోలికచొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనవలెను. [కొలొస్స 3:9,10].

8. "ఇకమీదట మేము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగము" అనునది దేనిని చూపుచున్నది ?

ఇది, మన మనస్సులో లేక మన ఆత్మలో శరీరరీతిగా ఎవనినైనను ఎరుగకుండ యుండుటను, అనగా కులము, రంగు, భాష, దేశము లేక ఒకరియొక్క బలహీనత మొదలైన వాటిప్రకారము ఎవరినైనను ఎరుగకుండయుండుటను చూపుచున్నది. [సిలబస్]

9. మనము ఎప్పుడు జీవములోను సమాధానములోను అభివృద్ధి పొందువారముగా యుండెదము ?

శరీరసంబంధమైన సమస్తమును మరియు అహమునకు సంబంధించిన సమస్తమును మనము పెంటతో సమానముగా ఎంచుకొనుటకు సిద్ధముగా యున్నాము. దీనిని ప్రతిదినము మన ఆత్మలో మనము అభ్యాసము చేయునప్పుడు మనము జీవములోను సమాధానములోను అభివృద్ధి పొందువారముగా యుండెదము [రోమా 8:6].

10. ఆత్మలో పరిశుద్ధపరచబడిట ఎవరికి భారముగా యుండదు ?

అహమును జయించునప్పుడు, ఎదురుచూడని కొన్ని శ్రమల మార్గముద్వారా వెళ్లవలసివచ్చును. అయితే తమ ఆత్మలో పరిశుద్ధపరచబడుటకు తమ్మును అప్పగించు కొనువారు శ్రమపడు మనస్సును ఆయుధముగా ధరించుకొనెదరు..వీరికి ఆత్మలో పరిశుద్ధపరచబడుట యనునది భారముగా యుండదు.

11. జీవము వేటియొక్క పీఠమై యున్నది ?

జీవము అనునది భావన, ప్రేమ, కోరిక, ఆశ, ఉద్రేకము, గ్రహింపు మొదలైన వాటియొక్క పీఠమైయున్నది.

12. జీవము దేనికొరకు సృష్టింపబడెను ? పరిశుద్ధపరచబడని జీవము వేటిచేత మర్రులుకొల్పబడుచున్నది ?

జీవము అనునది ప్రేమ, పరిశుద్ధమైన గ్రహింపులు, కోరికలు అనువాటి కొరకు సృష్టించబడెను. పరిశుద్ధపరచబడని జీవము, తన స్వకీయమైన దురాశచేత సులభముగా ఈడ్వబడి, అన్యప్రేమచేతను, లోకవస్తువులచేతను మరులకొల్పబడుచున్నది. [సిలబస్]

13. పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములో కుమ్మరింపబడినప్పుడు మన జీవములో ఏమి సంభవించుచున్నది ?

మన జీవము స్వార్థముతో కూడిన కోరికలు, శరీర సంబంధమైన ప్రేమ మొదలైనవాటినుండి పరిశుద్ధపరచబడుచున్నది.

14. అహామునకు లేక శరీరసంబంధమైన ప్రేమకు ఎప్పుడు మనలో స్థలము ఉండదు ?

పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడి, ఆయన ప్రేమయొక్క వెడల్పు, పొడుగు, లోతు, ఎత్తు వీటిలో మనము ఎదుగుటకు ప్రారంభించునప్పుడు [ఎఫేసీ 3:15-18], అహామునకు లేక శరీరసంబంధమైన ప్రేమకు  మనలో స్థలము ఉండదు.

15. పాత నిబంధనలో అర్పింపబడిన దహనబలి దేనికి ఛాయగా ఉన్నది ?

పాత నిబంధనలో అర్పింపబడిన దహనబలి, సజీవయాగముగా సమర్పించు కొనబడిన మన శరీరము, పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడినప్పుడు మనము పొందు అనుభవమునకు ఛాయగా ఉన్నది.[సిలబస్].

16. పరిశుద్ధాత్మకు మన శరీరముయొక్క ప్రతి అవయవమును ఎందుకు మనము సమర్పించుకొనవలెను?

పాపము, రోగము. శాపము, మరణము మొదలైనవి మన శరీరమును ఏలకుండ యుండుటకు పరిశుద్ధాత్మకు మన శరీరముయొక్క ప్రతి అవయవమును మనము సమర్పించుకొనవలెను.[సిలబస్].

17. పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడుటద్వారా మనము ఏ విధముగా సంపూర్ణులమగుటకు సాగిపోగలవారమగుచున్నాము ?

పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడుటద్వారా ప్రాచీన పురుషుని మనము వదలుకొని నీతియు యధార్ధమైన భక్తియుగలవారమై, దేవుని పోలికగా సృష్టించబడిన నవీనపురుషుని ధరించుకొనుచున్నాము [ఎఫేసీ 4:22-24]. అటుతరువాత, మనము మహిమనుండి అధిక మహిమను పొందుచు క్రీస్తుయొక్క పోలికగా మార్చబడి సంపూర్ణులమగుటకు సాగిపోగలవారమగుచున్నాము. [II కొరింథీ 3:18].

18. మనము ప్రభువైన యేసుక్రీస్తుయొక్క రాకడకొరకు కాపాడబడుటకు ఏమి చేయవలెను ?

యేసుక్రీస్తుయొక్క రక్తమువలనను, దేవుని వాక్యమువలనను, పరిశుద్ధాత్మ వలనను మన ఆత్మ, జీవము, శరీరము సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి ప్రభువైన యేసుక్రీస్తుయొక్క రాకడకొరకు కాపాడబడవలెను.[Iదెస్స 5:23].

## II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. మన జీవము లేక ప్రాణము పరిశుద్ధపరచబడుటను గురించి వ్రాయుము.

జీవము అనునది భావన, ప్రేమ, కోరిక, ఆశ, ఉద్రేకము, గ్రహింపు మొదలైన వాటి యొక్క పీఠము. ప్రేమ, పరిశుద్ధమైన గ్రహింపులు, కోరికలు అనువాటి కొరకు సృష్టించ

బడెను. పరిశుద్ధపరచబడని జీవము, తన స్వకీయమైన దురాశచేత సులభముగా ఈడ్వబడి, అన్యప్రేమచేతను, లోకవస్తు వులచేతను మరులకొల్పబడుచున్నది. పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములో కుమ్మరింపబడి [రోమా 5:5], మన జీవము స్వార్థముతో కూడిన కోరికలు, శరీర సంబంధమైన ప్రేమ మొదలైనవాటినుండి పరిశుద్ధపరచబడుచున్నది. అపొ. పౌలు ఎఫేసీయులకు వ్రాయునప్పుడు జ్ఞానమునకు మించిన ప్రేమను గురించి చెప్పు చున్నాడు [ఎఫేసీ 3:19]. పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడి, ఆయన ప్రేమయొక్క వెడల్పు, పొడుగు, లోతు, ఎత్తు వీటిలో మనము ఎదుగుటకు ప్రారంభించునప్పుడు [ఎఫేసీ
3:15-18], అహమునకు లేక శరీరసంబంధమైన ప్రేమకు మనలో స్థలము ఉండదు. మన జీవము సంపూర్ణముగా దేవుని ప్రేమకొరకు అప్పగింపబడియుండుటవలన పూర్ణహృదయ ముతోను, పూర్ణాత్మతోను పూర్ణబలముతోను ప్రభువును మనము ప్రేమించి సంపూర్ణముగా పరిశుద్ధపరచబడుటను పొందగలము.

## III. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> : .

1. మన ఆత్మ పరిశుద్ధాత్మచేత పరిశుద్ధపరచబడుటను గురించి వ్రాయుము.

ఆత్మ అనునది, తలంపు, తలంపులలోని ఊహ, ఉద్దేశము, పధకము, జ్ఞానము మొదలైనవాటియొక్క పీఠము. ఇవి పరిశుద్ధాత్మచేత పరిశుద్ధపరచబడవలెను అపొ. పౌలు ఫిలిప్పీయులకు వ్రాయునప్పుడు శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క ఆత్మ వలన ఆరాధించుచు"క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించు వారము" అని చెప్పుచున్నాడు [ఫిలిప్పీ 3:3]. ఈ వేద భాగములో చెప్పబడి యున్న "శరీరము" అనునది, మనుష్యునిలోయున్న "అహము" అగును. పరిశుద్ధాత్మవలన మనము మన ఆత్మలో పరిశుద్ధపరచబడునప్పుడు, "శరీరము అతిశయించుట" [I కొరింథీ 1:27-29] అని పిలువబడుచున్న అహముయొక్క సమస్త అతిశయములను మనము విడిచిపెట్టి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొని [కొలొస్స 3:9,10], క్రీస్తుయేసు నందు అతిశయపడుచున్నాము. క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు [కొలొ 3:11]. అపొ. పౌలు "ఇకమీదట మేము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగము" [II కొరింథీ 5:16] అని చెప్పుచున్నాడు.

ఇది, మన మనస్సులో లేక మన ఆత్మలో శరీరరీతిగా ఎవనినైనను ఎరుగకుండ యుండుటను, అనగా కులము, రంగు, భాష, దేశము లేక ఒకరియొక్క బలహీనతమొదలైన వాటిప్రకారము ఎవరినైనను ఎరుగకుండ యుండుటను చూపుచున్నది. ఇది మన మనస్సులో లేక ఆత్మలో మనము పరిశుద్ధపరచబడుటయగును. మన ఆత్మలో మనము పరిశుద్ధపరచబడునప్పుడు, దేవుని మహిమను గూర్చిన జ్ఞానముయొక్క వెలుగు మన హృదయములలో ప్రకాశించుచున్నది [II కొరింథీ 4:5,6]. ఇది యేసుక్రీసును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానమైయున్నది. ఇందునిమిత్తము, శరీరసంబంధమైన సమస్తమును మరియు అహమునకు సంబంధించిన సమస్తమును మనము పెంటతో సమానముగా ఎంచుకొనుటకు సిద్ధముగా యున్నాము. దీనిని ప్రతిదినము మన ఆత్మలో మనము అభ్యాసము చేయునప్పుడు మనము జీవములోను సమాధానములోను అభివృద్ధి పొందు వారముగా యుండెదము [రోమా 8:6]. ఈ విధముగా మనము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగకయుండి అహమును జయించునప్పుడు, ఎదురుచూడని కొన్ని శ్రమమార్గముద్వారా వెళ్లవలసివచ్చును. అయితే తమ ఆత్మలో పరిశుద్ధపరచబడుటకు తమ్మును అప్పగించు కొనువారు శ్రమపడు మనస్సును ఆయుధముగా ధరించుకొనెదరు..వీరికి ఆత్మలో పరిశుద్ధ పరచబడుట యనునది భారముగా యుండదు.

2. మన శరీరము పరిశుద్ధాత్మ చేత పరిశుద్ధపరచబడుటను గురించి వివరముగా వ్రాయుము.

పాత నిబంధనలో అర్పింపబడిన దహనబలి, సజీవయాగముగా సమర్పించుకొనబడిన మన శరీరము, పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడినప్పుడు మనము పొందు అనుభవమునకు ఛాయగా ఉన్నది, దహనబలిలో, దేవునియొక్క సన్నిధిలోనుండి బయలు దేరిన అగ్ని, బలియంతటిని కాల్చివేసి బూడిదగా చేసెను. ఆ విధముగనే మన నాలుకమీద అగ్నివలె కనబడు [అగ్నిజ్వాలలవంటి నాలుకలు] పరిశుద్ధాత్మయొక్క అగ్ని, మన శరీరము యొక్క ప్రతి అవయవమును మనము అప్పగించుకొనునప్పుడు, మన శరీరమంతటిని పరిశుద్ధపరచుటకు శక్తివంతమైనదిగా యున్నది. ఈ అగ్ని సమస్త శరీరసంబంధమైన స్వభా వములను, శరీరేచ్ఛలను దహించి, ఏ నరుడును సాధుచేయనేరనిదియు, మన సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయగలుగనదియునైన నాలుకను కూడ పరిశుద్ధ పరచగలదిగాయున్నది [యాకోబు 3:6-8; రోమా 12:1; 15:15,16].

మన శరీరము సంపూర్ణ పరిశుద్ధతను పొందుటకు, ఆత్మచేత శారీరక్రియలను మనము చంపవలెను. ఆ విధముగా చేసినయెడల మనము జీవించెదము [రోమా 8:13]. పాపము, రోగము. శాపము, మరణము మొదలైనవి మన శరీరమును ఏలకుండ యుండుటకు పరిశుద్ధాత్మకు మన శరీరముయొక్క ప్రతి అవయవమును మనము సమర్పించుకొనవలెను. మనము ఈ విధముగా చేసిన యెడల, చావినకు లోనైన మన శరీరముయొక్క అవయవములను ఆయన ఆత్మ జీవింపజేయును. మన బల హీనతయందు దేవుని శక్తి పరిపూర్ణమగును.

పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడుటద్వారా ప్రాచీన పురుషుని మనము వదలుకొని నీతియు యథార్థమైన భక్తియుగలవారమై, దేవుని పోలికగా సృష్టించబడిన నవీనపురుషుని ధరించుకొనుచున్నాము [ఎఫేసీ 4:22-24]. అటుతరువాత, మనము మహిమనుండి అధిక మహిమను పొందుచు క్రీస్తుయొక్క పోలికగా మార్చబడి సంపూర్ణుల మగుటకు సాగిపోగలవారమగుచున్నాము. [II కొరింథీ 3:18].

**IV. <u>వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము</u> :**

1. పరిశుద్ధాత్మవలన మన ఆత్మ, జీవము, శరీరము పరిశుద్దపరచబడుటను గురించి వివరముగాను తేటగాను వ్రాయుము.

**మన ఆత్మ పరిశుద్ధపరచబడుట :**

అత్మ అనునది, తలంపు, తలంపులలోని ఊహ, ఉద్దేశము, పథకము, జ్ఞానము మొదలైనవాటియొక్క పీఠము. ఇవి పరిశుద్ధాత్మచేత పరిశుద్ధపరచబడవలెను అపొ. పౌలు ఫిలిప్పీయులకు వ్రాయునప్పుడు శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క ఆత్మ వలన ఆరాధించుచు"క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించు వారము" అని చెప్పుచున్నాడు [ఫిలిప్పీ 3:3]. ఈ వేద భాగములో చెప్పబడియున్న "శరీరము" అనునది, మనుష్యునిలోయున్న "అహము" అగును. పరిశుద్ధాత్మవలన మనము మన ఆత్మలో పరిశుద్ధపరచబడునప్పుడు, "శరీరము అతిశయించుట" [I కొరిందీ 1:27-29] అని పిలువబడుచున్న అహముయొక్క సమస్త అతిశయములను మనము విడిచిపెట్టి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొని [కొలొస్స 3:9,10], క్రీస్తుయేసునందు అతిశయపడుచున్నాము. క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు [కొలొస్స 3:11].

అపొ. పౌలు "ఇకమీదట మేము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగము" [II కొరింథీ 5:16] అని చెప్పుచున్నాడు.ఇది, మన మనస్సులో లేక మన ఆత్మలో శరీరరీతిగా ఎవనినైనను ఎరుగకుండయుండుటను, అనగా కులము, రంగు, భాష, దేశము లేక ఒకరియొక్క బలహీనత మొదలైన వాటిప్రకారము ఎవరినైనను ఎరుగకుండ యుండుటను చూపుచున్నది. ఇది మన మనస్సులో లేక ఆత్మలో మనము పరిశు ద్ధ పరచబడుట యగును. మన ఆత్మలో మనము పరిశుద్ధపరచబడునప్పుడు, దేవుని మహిమను గూర్చిన  జ్ఞానముయొక్క వెలుగు మన హృదయములలో ప్రకాశించుచున్నది [II కొరింథీ 4:5,6]. ఇది యేసుక్రీసును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానమైయున్నది. ఇందునిమిత్తము, శరీరసంబంధమైన సమస్తమును మరియు అహమునకు సంబంధించిన సమస్తమును మనము పెంటతో సమానముగా ఎంచుకొనుటకు సిద్దముగా యున్నాము. దీనిని ప్రతి దినము మన ఆత్మలో మనము అభ్యాసము చేయునప్పుడు మనము జీవములోను సమాధానములోను అభివృద్ధి పొందువారముగా యుండెదము [రోమా 8:6].

ఈ విధముగా మనము శరీరరీతిగా ఎవనినైనను ఎరుగకయుండి అహమును జయించునప్పుడు, ఎదురుచూడని కొన్ని శ్రమల మార్గముద్వారా వెళ్లవలసివచ్చును. అయితే తమ ఆత్మలో పరిశుద్ధపరచబడుటకు తమ్మును అప్పగించుకొనువారు శ్రమపడు మనస్సును ఆయుధముగా ధరించుకొనెదరు..వీరికి ఆత్మలో పరిశుద్ధపరచబడుట యనునది భారముగా యుండదు.

**మన జీవము లేక ప్రాణము పరిశుద్ధపరచబడుట** :

జీవము అనునది భావన, ప్రేమ, కోరిక, ఆశ, ఉద్రేకము, గ్రహింపు మొదలైన వాటియొక్క పీఠము. ప్రేమ, పరిశుద్ధమైన గ్రహింపులు, కోరికలు అనువాటి కొరకు సృష్టించ బడెను. పరిశుద్ధపరచబడని జీవము, తన స్వకీయమైన దురాశచేత సులభముగా ఈడ్వబడి, అన్యప్రేమచేతను, లోకవస్తువులచేతను మరులకొల్పబడుచున్నది. పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములో కుమ్మరింపబడి [రోమా 5:5], మన జీవము స్వార్థముతో కూడిన కోరికలు, శరీర సంబంధమైన ప్రేమ మొదలైనవాటినుండి పరిశుద్ధపరచబడుచున్నది. అపొ. పౌలు ఎఫేసీయులకు వ్రాయునప్పుడు జ్ఞానమునకు మించిన ప్రేమను గురించి చెప్పు చున్నాడు [ఎఫేసీ 3:19]. పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడి, ఆయన ప్రేమయొక్క వెడల్పు, పొడుగు, లోతు, ఎత్తు వీటిలో మనము ఎదుగుటకు ప్రారంభించునప్పుడు [ఎఫేసీ

3:15-18], అహమునకు లేక శరీరసంబంధమైన ప్రేమకు  మనలో స్థలము ఉండదు. మన జీవము సంపూర్ణముగా దేవుని ప్రేమకొరకు అప్పగింపబడియుండుటవలన పూర్ణహృదయ ముతోను, పూర్ణాత్మతోను పూర్ణబలముతోను ప్రభువును మనము ప్రేమించి సంపూర్ణముగా పరిశుద్ధపరచబడుటను పొందగలము.

**మన శరీరము పరిశుద్ధపరచబడుట** :

పాత నిబంధనలో అర్పింపబడిన దహనబలి, సజీవయాగముగా సమర్పించుకొన బడిన మన శరీరము, పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడినప్పుడు మనము పొందు అనుభవమునకు ఛాయగా ఉన్నది, దహనబలిలో, దేవునియొక్క సన్నిధిలోనుండి బయలు దేరిన అగ్ని, బలియంతటిని కాల్చివేసి బూడిదగా చేసెను. ఆ విధముగనే మన నాలుకమీద అగ్నివలె కనబడు [అగ్నిజ్వాలలవంటి నాలుకలు] పరిశుద్ధాత్మయొక్క అగ్ని, మన శరీరము యొక్క ప్రతి అవయవమును మనము అప్పగించుకొనునప్పుడు, మన శరీరమంతటిని పరిశుద్ధపరచుటకు శక్తివంతమైనదిగా యున్నది. ఈ అగ్ని సమస్త శరీరసంబంధమైన స్వభావములను, శరీరేచ్ఛలను దహించి, ఏ నరుడును సాధుచేయసేరనిదియు, మన సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయగలుగనదియునైన నాలుకను కూడ పరిశుద్ధ పరచగలదిగాయున్నది [యాకోబు 3:6-8; రోమా 12:1; 15:15,16].

మన శరీరము సంపూర్ణ పరిశుద్ధతను పొందుటకు, ఆత్మచేత శారీరక్రియలను మనము చంపవలెను. ఆ విధముగా చేసినయెడల మనము జీవించెదము [రోమా 8:13]. పాపము, రోగము. శాపము, మరణము మొదలైనవి మన శరీరమును ఏలకుండ యుండుటకు పరిశుద్ధాత్మకు మన శరీరముయొక్క ప్రతి అవయవమును మనము సమర్పించుకొనవలెను. మనము ఈ విధముగా చేసిన యెడల, చావినకు లోనైన మన శరీరముయొక్క అవయవములను ఆయన ఆత్మ జీవింపజేయును. మన బల హీనత యందు దేవుని శక్తి పరిపూర్ణమగును.

పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడుటద్వారా ప్రాచీన పురుషుని మనము వదలుకొని నీతియు యధార్థమైన భక్తియుగలవారమై, దేవుని పోలికగా సృష్టించబడిన నవీనపురుషుని ధరించుకొనుచున్నాము [ఎఫేసీ 4:22-24]. అటుతరువాత, మనము మహిమనుండి అధిక మహిమను పొందుచు క్రీస్తుయొక్క పోలికగా మార్చబడి సంపూర్ణులమగుటకు సాగిపోగలవారమగుచున్నాము.[II కొరింధీ 3:18].

- - - - -

Standard - 11 పాఠము - 17.

# జయజీవితము

**I. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. క్రైస్తవ జీవితముయొక్క గురి ఏది ? దేవుడు ఎందుకు పడిపోయిన మనుష్యునిలో ఎడతెగక క్రియచేయుచున్నాడు ?

సంపూర్ణమైన జయజీవితమే క్రైస్తవ జీవితముయొక్క గురిగా యున్నది.పడిపోయిన మనుష్యుడు తనతో నిత్యములో పరిపాలనచేయుటకు యోగ్యుడుగా కనబడవలెనని అతనికి మరల జయజీవితము ఇవ్వవలెనని నేడును దేవుడు ఎడతెగక క్రియచేయు చున్నారు. [సిలబస్]

2. జయజీవితము అనగా ఏమి ?

జయజీవితము అనునది ఒకరు తన ఆత్మీయ జీవితమునకును, పరిచర్యకును విరోధముగా పాపము, సాతాను, లోకము అనువాటిద్వారా వచ్చు శోధనలను, పరీక్షలను జయించి, వాటన్నిటిలోనుండి జయము పొందినవారుగా వెలుపలికి వచ్చుటయగును. [సిలబస్]

3. ప్రభువైన యేసు ఏ విధముగా ఎప్పుడు శోధించబడెను ?

యేసు సమస్త విషయములలోను అనగా తలంపు, మాట, చిత్తము, క్రియ మొదలగువాటిలో శోధింపబడి, పరీక్షింపబడి, పరిశోధింపబడిరి. ఆయన వాటన్నిటిని జయించిరి [హెబ్రీ 4:15].

యేసు తన పరిచర్యయొక్క ప్రారంభమునుండి సిలువమీద మరణించువరకు శోధింపబడెను. అయినప్పటికిని ఈ శోధనలన్నిటిని ఆయన జయించెను [ప్రక 3:21].

4. మనము ఎందుకు శోధింపబడవలెను? శోధనలలోమనకు సహాయము చేయువారు ఎవరు ?

మనము జయించినవారమని ఋజువుపరచబడుటకు మన జీవితముయొక్క ప్రతి అంశములోను మనము శోధింపబడవలెను, మనము నానావిధములైన శోధనలద్వారా

వెళ్లునప్పుడు, వాటిని మనము జయించునట్లు మనకు సహాయము చేయుటకు యేసు మనతో కూడ ఉన్నాడు. [హెబ్రీ 2:18].

5. ఇశ్రాయేలీయులు కనాను దేశమును స్వాధీనపరచుకొనుటకు ముందు వారు యుద్ధముచేసి జయించవలసియున్న 7 జనములను 31 రాజులును దేనికి ఛాయగా యున్నవి ?

మనము మన పరమ స్వాస్థ్యమును స్వాధీనపరచుకొనుటకు జయించవలసిన శోధనలకు ఛాయగా ఉన్నవి .

6. మనకు వచ్చు శోధనలును, పరీక్షలును ముఖ్యముగా ఏ మూడు కారణములు మూలముగా వచ్చుచున్నవి ?

1. పాపము 2. సాతాను 3. లోకము

7. పాపస్వభావములోనుండి మనము విడుదల చేయబడుటకు ఏమి చేయబడవలెను ?

బాప్తీస్మములో మనము యేసుయొక్క మరణములో ఐక్యముగలవారమై యుండవలెను [రోమా6:4,5].

8. నిజమైన జయజీవితము ఎక్కడ ప్రారంభమగుచున్నది ? జయజీవితము చేయుటకు మనము ఎవరిచేత నడిపింపబడవలెను ?

పాపమునకు లేక పాపస్వభావమునకు శరీరమందు శిక్ష విధింపబడి [రోమా 6::6,7,12,14; 8:3,4] అది మొదలుకొని నిజమైన జయజీవితము ప్రారంభమగుచున్నది. జయజీవితము చేయుటకు మనము పరిశుద్ధాత్మచేత నడిపింపబడవలెను [రోమా 8:14].

9. సాతానుయొక్క మరొకపేర్లు ఏవి ?

1. **నేరము మోపువాడు** 2. **శోధకుడు** 3.**మరణముయొక్క బలముగలవాడు** 4.**నరహంతకుడు**

10. వేటి మూలముగా మనము సాతానును జయించగలము ?

[a]. **గొర్రెపిల్ల రక్తమువలన** [b]. **మనమిచ్చు సాక్ష్యమునుబట్టి** [c]. **మరణమువరకు మన ప్రాణములను ప్రేమించకయుండుటనుబట్టి**

11. నేరముమోపు సాతానుతో ఎప్పుడు మనము ధైర్యముగా సవాలు చేయగలము ?

మనము విరిగి నలిగిన హృదయముతో మన తప్పిదములకొరకు నిజముగా పశ్చాత్తాపపడునప్పుడు, యేసు రక్తము మనకొరకు విజ్ఞాపనచేసి, మనలను క్షమించి, పవిత్రపరచి, నీతిమంతులనుగా తీర్చుచున్నది. అప్పుడు మనము అపవాధితో ధైర్యముగా సవాలు చేయకలము [రోమా 8:33].

12. మనమిచ్చు సాక్ష్యమునుబట్టి శోధకుడైన సాతానును ఏవిధముగా జయించగలము ?

దేవుని వాక్యమును మన అనుభవముగా చేసుకొని, సాతానును ఎదిరించుటకు, దానిని ఆత్మ ఖడ్గముగా ఉపయోగించుటకు మనము నేర్చుకొనునప్పుడు శోధకుడైన సాతానును మనము జయించగలము [I యోహా. 2:14-16].

13. మరణముయొక్క బలముగలవాడైన సాతానును మనము ఏవిధముగా జయించగలము ?

మరణమువరకు మన ప్రాణములను ప్రేమించక, వాటిని పోగొట్టుకొనుటకు సిగ్గముగాయుండి, మనము మనయందు నమ్మికయుంచక, మృతులను జీవింపజేయు దేవునియందును, తన మరణముద్వారా సాతానును నశింపజేసినవాడును, మనకు జీవమును, సమృద్ధియైన జీవమును ఇచ్చుటకు [యోహా 10:10], యుగయుగములు సజీవుడైయున్న యేసుయందును మన నమ్మిక యుంచినయెడల, మనము మరణముయొక్క బలముగలవాడైన సాతానును జయించగలము.

14. మనము ఎప్పుడు దేవుని పిల్లలమగుచున్నాము ? మనము ఎప్పుడు విశ్వాసమువలన దేవుని కుమారులమగుచున్నాము ?

మనము రక్షించబడి, పాపక్షమాపణను పొందునప్పుడు దేవుని పిల్లలమగు చున్నాము [యోహా 1:12]. బాప్తిస్మములో యేసుక్రీస్తుని ధరించుకొని విశ్వాసమువలన దేవుని కుమారులమగుచున్నాము [గలతీ 3:26,27].

15. లౌకికఆత్మయొక్క మరొకపేరేమి ? అది జనులలోజరిగించు చెడ్డ అలవాటులు ఏవి ?

లౌకిక ఆత్మ లేక లౌకికము అని పిలువబడుచున్నది. ఈ ఆత్మయే ఇతరులను చూచి వారు  చేయు విధముగానే కార్యములను చేయునట్లుగాను అనగా అనుకరణ [imitate] చేయునట్లుగాను, చెడుఅలవాటులు, పారంపర్యాచారములు, లోకసంబంధమైన మూలపాఠములు, ఈ లోకపు నటనలు మొదలైనవాటిని వెంబడించునట్లుగాచేయుచున్నది.

16. మనము ఏ విధముగా లౌకికఆత్మనుండి విడుదల చేయబడుచున్నాము ?

మనము ప్రభువుతోను, పరిశుద్ధులతోను సహవాసము కలిగియుండుటకు పిలువబడియున్నాము. మనము దేవుని ప్రేమలో ఈ విధముగా ఎదుగునప్పుడు ఆయన ప్రేమయొక్క అగ్ని మనలోనున్న లౌకికము యొక్క సమస్త జాడలను దహించి, లౌకికాత్మ నుండి మనలను సంపూర్ణముగా విడుదల చేయుచున్నది.

17. మన జీవితమిలో జయజీవితము చేయుటకు. అవసరమైనవి ఏవి ?

1. యేసుయొక్క రక్తము        6. ప్రార్థనా జీవితము

2. దేవుని వాక్యము
3. విశ్వాసము
4. దేవుని ప్రేమ
5. పరిశుద్ధాత్మ శక్తి
7. క్రీస్తినందు మరుగైయుండుట.
8. శ్రమపడు తలంపును ఆయుధముగా ధరించుకొనుట
9. దేవుని చిత్తము చేయుట [సిలబస్]

**II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. మనము పాపమును ఏ విధముగా జయించవచ్చును ?

ప్రతి పాపమునకు వెనుక క్రియచేయుచున్న ఒక అపవిత్రాత్మ యున్నది. ఆ ఆత్మ మనలను దాసత్వమునకు లోనుచేయుచున్నది [యోహా 8:24]. మనము మన పాపములను ఒప్పుకొనునప్పుడు, యేసు తన రక్తము వలన మనలను పవిత్రపరచి విమోచించి, మనలను స్వతంత్రులనుగా చేయుచున్నాడు [యోహా 8:36]. ఇంకను పాప స్వభావములోనుండి మనము విడుదల చేయబడుటకు బాప్తీస్మములో మనము యేసుయొక్క మరణముతో ఐక్యతగలవారమై యుండవలెను [రోమా 6:4,5]. ఇక్కడ [బాప్తీస్మములో] పాపమునకు లేక పాపస్వభావమునకు శరీరమందు శిక్ష విధింపబడి [రోమా 6::6,7,12,14; 8:3,4]. అది మొదలుకొని నిజమైన జయజీవితము ప్రారంభమగు చున్నది. అటుతరువాత మన మనస్సులో పాపమును ఎదిరించుటకును, నీతిని నేర్చుట కును లేక మన శరీరములో దేవుని చిత్తము చేయుటకును [హెబ్రీ 12:4]; రోమా 6:16], మనలను మనము పాపము విషయమై మృతులముగాను, దేవుని విషయమై సజీవులము గాను యెంచుకొని, మన అవయములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుకొన వలెను [రోమా 6:11,13]. అట్టి జీవితము చేయుటకు, మనము పరిశుద్ధాత్మచేత నడిపింపబడవలెను [రోమా 8:14].

2. మనము జయజీవితము చేయుటవలన దొరకు ఆశీర్వాదములు ఏవి ?

(1). మనము జయజీవితము చేయునప్పుడు క్రీస్తుయొక్క మంచి సైనికులమగు చున్నాము.

(2). పరలోక స్వాస్థ్యములును, ప్రతిఫలములును, దేవుని సింహాసనమును,సమస్త జనములను ఇనుప దండముతో ఏలుబడిచేయు హక్కును జయొంచినవారికి మాత్రమే అనుగ్రహించబడును [వాగ్దానము చేయబడి యున్నవి] [ప్రక 2:7.11,17, 26-28; 3:5,12,21].

(3). మనము యేసుక్రీస్తునందు ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగుటకు

సహాయము

చేయుచున్నది, .

(4). జయజీవితము మనలను విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడుటకు చెయుచున్నది.

(5). జయజీవితము నిత్యజీవమును చేపట్టుటకు సహాయము చేయుచున్నది.

(6). యేసు వచ్చునప్పుడు ఒక రెప్పపాటున రూపాంతరము పొందుటకు సిద్ధముగా యుండుట కొరకును జయజీవితము మనకు సహాయము చేయుచున్నది.

**III. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :**

1. సాతానును ఏలాగు జయించగలము ? వివరించుము.

{a] **గొర్రెపిల్ల రక్తము :-** గొర్రెపిల్ల రక్తమునుబట్టి మనము, "సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాదిని జయించుచున్నాము [ప్రక 12:10,11]. మనము విరిగి నలిగిన హృదయముతో మన తప్పిదములకొరకు నిజము పశ్చాత్తాపపడునప్పుడు, యేసు రక్తము మనకొరకు విజ్ఞాపనచేసి, మనలను క్షమించి, పవిత్రపరచి, నీతి మంతులనుగా తీర్చుచున్నది. అప్పుడు మనము అపవాధితో ధైర్యముగా సవాలు చేయగలము [రోమా 8:33].

[b] **మనమిచ్చు సాక్ష్యమునుబట్టి :-** దేవుని వాక్యమును మన అనుభవముగా చేసుకొని, సాతానును ఎధిరించుటకు, దానిని ఆత్మ ఖడ్గముగా ఉపయోగించుటకు మనము నేర్చుకొనునప్పుడు శోధకుడైన సాతానును మనము జయించగలము [I యోహా. 2:14-16].

[c] **మరణమువరకు మన పాణములను ప్రేమించక ఉండుటనుబట్టి :=** మరణమువరకు మన ప్రాణములను ప్రేమించక, వాటిని పోగొట్టుకొనుటకు సిగ్గముగాయుండి, మనము మనయందు నమ్మికయుంచక, మృతులను జీవింపజేయు దేవుని యందును, తన మరణముద్వారా సాతానును నశింపజేసినవాడును, మనకు జీవమును, సమృద్ధియైన జీవమును ఇచ్చుటకు [యోహా 10:10], యుగయుగ ములు సజీవుడైయున్న యేసుయందును మన నమ్మిక యుంచినయెడల, మనము మరణముయొక్క బలముగలవాడైన సాతానును జయించగలము.యేసు, "తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును; ఈ లోకములో తన ప్రాణ

మును ద్వేషించువాడు నిత్యజీవముకొరకు  దానిని కాపాడుకొనునని" చెప్పెను [యోహాను 12:25].

సాతానును ఎదిరించిటకొరకు, ప్రతి విషయములలోనుదేవునికి లోబడియుండు జీవితము [యాకో 4:7], ఉపవాసము మరియు ప్రార్ధన జీవితము [మత్త 17:21], విశ్వాసమందు స్థిరత్వము [I పేతురు 5:9]., చివరిగా యేసునామ మందున్న శక్తిలో విశ్వాసము [మార్కు 16:17] మనకు అవసరమైయున్నది.

2. మనము లోకమును ఏ విధముగా జయించగలము ?

లోకములో కులము, రంగు, దేశము, భాష మొదలగు అన్ని విధములైన భేదము లను మనము చూచుచున్నాము. మనము రక్షించబడి, పాపక్షమాపణను పొందునప్పుడు దేవుని పిల్లలమగుచున్నాము [యోహా 1:12].. అప్పుడు ఈ భేదములు మనయొద్దనుండి తొలగిపోవుటకు ఆరంభించుచున్నవి [రోమా 2:28,29]. బాప్తీస్మములో మనము యేసు క్రీస్తుని ధరించుకొని విశ్వాసమువలన దేవుని కుమారులమగుచున్నాము [గలతీ 3:26,27]. అప్పుడు ఇటువంటి భేదములు ఇంకను తొలగింపబడుచున్నవి. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మములో ఈ భేదములు తొలగింపబడి మనమందరము ఒక్క శరీరముగా, అనగా క్రీస్తుయొక్క శరీరముగా మార్చబడుచున్నాము.[I కొరింథీ 12:13]. క్రీస్తే మనకు సర్వమును  అందరిలో ఉన్నవాడునై  యున్నాడు [కొలొస్స 3:11].

..

లౌకికఆత్మ లేక లౌకికము అని పిలువబడుచున్నది. ఈ ఆత్మయే ఇతరులను చూచి వారు చేయు విధముగానే కార్యములను చేయునట్లుగాను అనగా అనుకరణ [imitate] చేయునట్లుగాను, చెడుఅలవాటులు, పారంపర్యాచారములు, లోకసంబంధమైన మూలపాఠములు, ఈ లోకపు నటనలు మొదలైనవాటిని వెంబడించునట్లుగాచేయుచున్నది. యేసు ప్రస్తుతదుష్టకాలములోనుండి [దుష్టప్రపంచములోనుండి] మనలను విమోచించుటకు మరణంచెను [గలతీ 1:4].  "యీ లోకస్నేహము దేవునితో వైరమని" వ్రాయబడియున్నది [యాకోబు 4:4]. మనము ప్రభువుతోను, పరిశుద్ధులతోను సహవాసము కలిగియుండుటకు పిలువబడియున్నాము. మనము దేవుని ప్రేమలో ఈ విధముగా ఎదుగునప్పుడు ఆయన ప్రేమయొక్క అగ్ని మనలోనున్న లౌకికముయొక్క సమస్త జాడలను దహించి, లౌకికాత్మ

నుండి మనలను సంపూర్ణముగా విడుదల చేయుచున్నది.

IV. **<u>వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము</u> :**

1. జయజీవితము అనగా ఏమి ? సాతానును లోకమును ఏ విధముగా జయించగలము అనునది వివరముగాను తేటగాను వ్రాయుము.

జయజీవితము అనునది ఒకరు తన ఆత్మీయ జీవితమునకును, పరిచర్యకును విరోధముగా పాపము, సాతాను, లోకము అనువాటిద్వారా వచ్చు శోధనలను, పరీక్షలను జయించి, వాటన్నిటిలోనుండి జయము పొందినవారుగా వెలుపలికి వచ్చుటయగును.

**<u>సాతానును జయించుట</u> :**

{a] **గొర్రెపిల్ల రక్తము :-** గొర్రెపిల్ల రక్తమునుబట్టి మనము, "సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాదిని జయించుచున్నాము [ప్రక 12:10,11]. మనము విరిగి నలిగిన హృదయముతో మన తప్పిదములకొరకు నిజముగపశ్చాత్తాపపడునప్పుడు, యేసు రక్తము మనకొరకు విజ్ఞాపనచేసి, మనలను క్షమించి, పవిత్రపరచి, నీతి మంతులనుగా తీర్చుచున్నది. అప్పుడు మనము అపవాధితో ధైర్యముగా సవాలు చేయగలము [రోమా 8:33].

[b] **మనమిచ్చు సాక్ష్యమునుబట్టి :-** . దేవుని వాక్యమును మన అనుభవముగా చేసుకొని, సాతానును ఎధిరించుటకు, దానిని ఆత్మ ఖడ్గముగా ఉపయోగించుటకు మనము నేర్చుకొనునప్పుడు శోధకుడైన సాతానును మనము జయించగలము [I యోహా. 2:14-16].

[c] **మరణమువరకు మన పాణములను ప్రేమించక ఉండుటనుబట్టి :=** మరణమువరకు మన ప్రాణములను ప్రేమించక, వాటిని పోగొట్టుకొనుటకు సిగ్గముగాయుండి,మనము మనయందు నమ్మికయుంచక, మృతులను జీవింపజేయు దేవునియందును, తన మరణము ద్వారా సాతానును నశింపజేసినవాడును, మనకు జీవమును, సమృద్ధియైన జీవమును ఇచ్చుటకు [యోహా 10:10], యుగయుగములు సజీవుడైయున్న యేసు యందును మన నమ్మిక యుంచినయెడల, మనము మరణముయొక్క బలముగలవాడైన సాతానును జయించగలము. యేసు, "తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టు కొనును; ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవమముకొరకు దానిని కాపాడుకొనునని" చెప్పెను [యోహాను 12:25].

సాతానును ఎదిరించిటకొరకు, ప్రతి విషయములలోను దేవునికి లోబడియుండు జీవితము [యాకో 4:7], ఉపవాసము మరియు ప్రార్ధన జీవితము [మత్త 17:21], విశ్వాసమందు స్థిరత్వము [I పేతురు 5:9]., చివరిగా యేసునామమందున్న శక్తిలో విశ్వాసము [మార్కు 16:17] మనకు అవసరమైయున్నది.

**లోకమును జయించుట :**

లోకములో కులము, రంగు, దేశము, భాష మొదలగు అన్ని విధములైన భేదములను మనము చూచుచున్నాము. మనము రక్షించబడి, పాపక్షమాపణను పొందు నప్పుడు దేవుని పిల్లలమగుచున్నాము [యోహా 1:12].. అప్పుడు ఈ భేదములు మన యొద్దనుండి తొలగిపోవుటకు ఆరంభించుచున్నవి [రోమా 2:28,29]. బాప్తీస్మములో మనము యేసుక్రీస్తుని ధరించుకొని విశ్వాసమువలన దేవుని కుమారులమగుచున్నాము [గలతీ 3:26,27]. అప్పుడు ఇటువంటి భేదములు ఇంకను తొలగింపబడుచున్నవి. పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మములో ఈ భేదములు తొలగింపబడి మనమందరము ఒక్క శరీరముగా, అనగా క్రీస్తుయొక్క శరీరముగా మార్చబడుచున్నాము. [I కొరింధీ 12:13]. క్రీస్తే మనకు సర్వమును  అందరిలో ఉన్నవాడునై  యున్నాడు [కొలొస్స 3:11].

లౌకికఆత్మ లేక లౌకికము అని పిలువబడుచున్నది. ఈ ఆత్మయే ఇతరులను చూచి వారు చేయు విధముగానే కార్యములను చేయునట్లుగాను అనగా అనుకరణ [imitate] చేయునట్లుగాను, చెడుఅలవాటులు, పారంపర్యాచారములు, లోకసంబంధమైన మూలపాఠములు, ఈ లోకపు నటనలు మొదలైనవాటిని వెంబడించునట్లుగాచేయుచున్నది. యేసు ప్రస్తుతదుష్టకాలములోనుండి [దుష్టప్రపంచములోనుండి] మనలను విమోచించుటకు మరణంచెను [గలతీ 1:4].  "యీ లోకస్నేహము దేవునితో వైరమని" వ్రాయబడియున్నది [యాకోబు 4:4]. మనము ప్రభువుతోను, పరిశుద్ధులతోను సహవాసము కలిగియుండుటకు పిలువబడియున్నాము. మనము దేవుని ప్రేమలో ఈ విధముగా ఎదుగునప్పుడు ఆయన ప్రేమయొక్క అగ్ని మనలోనున్న లౌకికముయొక్క సమస్త జాడలను దహించి, లౌకికాత్మ నుండి మనలను సంపూర్ణముగా విడుదల చేయుచున్నది.

\- - - - - -

# నూతన యెరుషలేము [భాగము I]

I. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. నూతన యెరుషలేము ఎవరికి నివాసస్థలముగా యున్నది ?

   నూతన యెరుషలేము, సంపూర్ణపరచబడిన క్రొత్త నిబంధణ సంఘము లేక క్రీస్తు పెండ్లి కుమార్తెయొక్క నిత్యనివాసస్థలముగా యున్నది [ప్రక 21:2].

2. యేసు తనయొక్క పెండ్లికుమార్తె కొరకు సిద్ధపరచిన స్థలము, పరలోకములో మన కొరకు ఉంచబడిన నిరీక్షణ ఏది ? వాక్యాధారమిమ్ము ?

   నూతన యెరుషలేము, యేసు తనయొక్క పెండ్లికుమార్తె కొరకు సిద్ధపరచిన స్థలము [యోహా14:2,3], ఇది పరలోకమందుమనకొరకు ఉంచబడిన నిరీక్షణ యగును [కొలొస్స 1:3,4].

3. పాత నిబంధన ప్రత్యక్షపు గుడారములో యున్న మూడు స్థలములు ఏవి ? అందులో నూతన యెరుషలేముకు చాయగా ఉన్నది ఏది ?

   **బయటి ఆవరణము, పరిశుద్ధస్థలము, అతిపరిశుద్ధస్థలము.**

   అతిపరిశుద్ధస్థలము, నూతన యెరుషలేముకు ఛాయగా ఉన్నది.

4. యేసు సిలువమీద మరణించినప్పుడు, దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను అనునది దేనిని చూపుచున్నది ? మనము ఎప్పుడు ఆత్మీయ రీతిగా అతిపరిశుద్ధస్థలములోనికి ప్రవేశించెదము?

   ఇది, ఇప్పుడు ఆత్మీయరీతిగా మనకు పరలోకమందున్న అతిపరిశుద్ధస్థలములోనికి ప్రవేశించు ధన్యతను దొరికియున్నదనుటను చూపుచున్నది. [హెబ్రీ 10:19,20]. మనము పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందునప్పుడు ఆత్మీయ రీతిగా అతిపరిశుద్ధస్థలములోనికి ప్రవేశించుచున్నాము [ఎఫేసీ 2:18].

5. పరిశుద్ధాత్మ పొందినవారు నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనవలెనినిన యెడల ఏమి చేయవలెను ?

   క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారగుటకు ఎదుగవలెను [ఎఫే 4:11,12].

6. పరిశుద్ధాత్మను పొందినవారి పేర్లు వ్రాయబడిన గ్రంధము పేరేమి ?

   గొర్రెపిల్లయొక్క జీవగ్రంధము [ప్రక 21:27]

7. దేవుడు వేటిచేత నూతన యెరుషలేమును సిద్ధపరచుచున్నాడు ?

పరిశుద్ధులయొక్క పరిశుద్ధపరచబడిన స్వభావములతోను, పరిశోధింపబడిన విశ్వాసముతోను దేవుడు నూతన యెరుషలేమును సిద్ధపరచుచున్నాడు.

8. పట్టణము శుద్ధసువర్ణముగా ఉన్నది, అమూల్యమైన రాళ్లును ఆత్మీయ రీతిగా దేనిని బయలుపరచుచున్నది ?

పట్టణము శుద్ధసువర్ణముగా ఉన్నది [ప్రక 21:18] అనగా - పరిశుద్ధులయొక్క పరిశోధింపబడినదియు అమూల్యమైనదియునైన విశ్వాసమును, పునాదులలోయున్న అమూల్యమైన రాళ్లు -
ఆత్మీయ రీతిగా రూపింపబడిన వారియొక్క దైవీక స్వభావమును బయలుపరచుచున్నవి.

9. నూతన యెరుషలేముయొక్క రూపము ఏమి ? నూతన యెరుషలేముయొక్క మూలరాయి ఎచ్చట ఉంచబడియున్నది ?

నూతన యెరుషలేకు ఘనచదురముగల పట్టణము. దాని మూలరాయసీయోనులో ఉంచబడియున్నది. [ఎఫేసీ 2:19,20; యెషయా 28:16; I పేతురు 2:6].

10. నూతన యెరుషలేముయొక్క మరొక పేర్లు వ్రాయుము ?

[i] పరిశుద్ధ పట్టణము [ప్రక 21:2]

[ii] భర్తకొరకు అలంకరించబడిన పెండ్లికుమార్తె [ప్రక 21:2]

[iii] గొర్రెపిల్లయొక్క భార్య [ప్రక 21:9]

11. నూతన యెరుషలేము పట్టణములోని ఒక్కొక్క దిక్కున అమర్చబడిన గుమ్మములుఎన్ని ?

తూర్పు వైపున మూడు గుమ్మములు, ఉత్తరపు వైపున మూడు గుమ్మములు, దక్షిణపు వైపున మూడు గుమ్మములు, పశ్చిమవైపున మూడు గుమ్మములు. [ప్రక 21:13],

12. పట్టణముపు ప్రాకారమునకు ఎన్ని పునాదులుండెను ? దానిమీద ఎవరి పేర్లు కనబడుచున్నవి ?

పండ్రెండు [12] పునాదులు.

పండ్రెండు [12] అపొస్తలుల పండ్రెండు [12] పేర్లు కనబడుచున్నవి. [ప్రక 21:14].

13. నూతన యెరుషలేము పట్టణముయొక్క నిర్మానము ఎంత ? దాని కొలతలు ఎంత ?

నూతన యెరుషలేము పట్టణము ఘనచదరము [చచ్చవుకమైనది] గలది. దాని పొడుగు దాని వెడల్పుతో సమానము  దాని కొలత యేడువందల యేబది కోసులు. [ప్రక 21:16]

14. నూతన యెరుషలేము పట్టణముయొక్క ప్రాకారము కొలతలు ఎంత ?

అది మనుష్యుని కొలత చొప్పున నూట నలువది నాలుగు మూరలు. ఆ కొలత దేవదూత కొలతయే.[ప్రక 21:17].

15. పట్టణముయొక్క ప్రాకారము ఏ రాయి చేత కట్టబడెను ?

సూర్యకాంతపు రాయిచేత కట్టబడెను. [ప్రక 21:19]

16. పట్టణముయొక్క ప్రాకారము పునాదులు దేనిచేత అలంకరించబడెను ?

పట్టణముయొక్క ప్రాకారము పునాదులు అమూల్యమైన నానా విధ రత్నములతో అలంకరింపబడెను.

17. పండ్రెండు పునాది రాళ్ల పేర్లు వ్రాయుము ?

మొదటి పునాది సూర్యకాంతపురాయి, రెండవది నీలము, మూడవది యమునారాయి, నాలుగవది పచ్చ, అయిదవది వైదూర్యము, ఆరవది కెంపు, ఏడవది సువర్ణరత్నము. ఎనిమిదవది గోమేధికము, తొమ్మిదవది పుష్పరాగము, పదియవది సువర్ణల సునీయము, పదకొండవది పద్మరాగము, పండ్రెందవది సుగంధము. [ప్రక 21:19.20].

18. శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్పటికము పోలియున్నది ఏది ?

పట్టణపు రాజవీది [ప్రక 21:21]

19. నూతన యెరుషలేము పట్టణమందు ముత్యములుగా ఉన్నవి ఏవి ?

పండ్రెండు గుమ్మములు పండ్రెండు ముత్యములు. ఒక్కొక్క గుమ్మము ఒక్కొక్క ముత్యముతో కట్టబడి యున్నది. [ప్రక 21:21]

20. నూతన యెరుషలేము గుమ్మములు ఏమాత్రము మూయబడవు, ఎందుకు ?

అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రము వేయబడవు [ప్రక 21:25].

21. దేవునియొక్కయు, గొర్రెపిల్లయొక్కయు. సిహాసనమునొద్దనుండి ప్రవహించు నది ఎటువంటిదిగా యుండెను ?

అది స్పటికమువలె మెరయునట్టి జీవజలముల నది [ప్రక 22:1]

22. పట్టణపు రాజవీది మధ్యను ప్రవహించు నదియొక్క ఈవలను ఆవలను ఉన్న వృక్షము పేరేమి ? అది ఎన్ని విధములైన ఫలములను ఇచ్చును ?

జీవవృక్షము. అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. [ప్రక 22:2]

23. జీవవృక్షము ఫలించు కాలము ఏది ?

అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. [ప్రక 22:2]

24. జీవవృక్షపు ఆకులు దేనికి ఉపయోగించుదురు ?

జీవవృక్షపు ఆకులు జనములను స్వస్థపరచుటకై ఉపయోగించుదురు. [ప్రక 22:2]

25. నూతన యెరుషలేము పట్టణముయొక్క వెలుగు [ప్రకాశము] పేటివలె యుండెను ?

దాని వెలుగు ధగ ధగ మెరయు సూర్యకాంతమువంటి అమూల్యరత్నమును పోలియున్నది.[ప్రక21:11]

26. నూతన యెరుషలేము పట్టణమును ప్రకాశింప జేయునది ఏది ? దాని దీపము ఎవరు ?

దేవునియొక్క మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొర్రెపిల్లయే దానికి దీపము. [ప్రక 21:23]

27. నూతన యెరుషలేము పట్టణముయొక్క వెలుగునందు సంచరించువారు ఎవరు ? ఆ పట్టణములోనికి మహిమను తీసుకొనువచ్చువారు ఎవరు ?

రక్షించిచబడిన జనములు దాని వెలుగునందు సంచరించుదురు. భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసుకొనివత్తురు, [ప్రక 22:24],

## II. వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము :

**1.** నూతన యెరుషలేమును గురించి సహజమైన వర్ణనతో వివరించి వ్రాయుము.

### 1. పట్టణముయొక్క వెలుగు దాని మహిమయు :

i. పట్టణముయొక్క వెలుగు ధగ ధగ మెరయు సూర్యకాంతమువంట అమూల్య రత్నమును పోలియున్నది.[ప్రక 21:11]

ii. ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు. దేవునియొక్క మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొర్రెపిల్లయే దానికి దీపము. [ప్రక 21:23].

iii. రక్షించిచబడిన జనములు దాని వెలుగునందు సంచరించుదురు. భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసుకొనివత్తురు, [ప్రక 22:24],

iv. రాత్రి యిక నెన్నడును ఉండదు. దీపకాంతియైనను, సూర్యకాంతియైనను వారికక్కరలేదు. దేవుడైన ప్రభుపే వారిమీద ప్రకాశించును. వారు యుగయుగములు రాజ్యము చేయుదురు [ప్రక 22:5].

2. **పట్టణముయొక్క అలంకారము**

యోహాను అయిన నేను, నూతనమైన యెరుషలేము అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింపబడినపెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని [ప్రక 21:2].

3. **పట్టణముయొక్క మరొక పేర్లు**

i. పరిశుద్ధపట్టణము [ప్రక 21:2]

ii. తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి యున్నది [ప్రక 21:2].

iii. గొర్రెపిల్లయొక్క భార్యయైన పెండ్లికుమార్తె [ప్రక 21:9].

4. **పట్టణముయొక్క ప్రాకారములు**

i. ఆ పట్టణమునకు ఎత్తయిన ప్రాకారము ఉండెను [ప్రక 21:12]

ii. పట్టణముయొక్క ప్రాకారమునకు పండ్రెండు [12] పునాదులు ఉండెను. ఆ పునాదులపైన. పండ్రెండు [12] అపొస్తలుల పేర్లు కనబడుచున్నవి. [ప్రక 21:14].

iii. ఆ పట్టణమును దాని గుమ్మములను ప్రాకారమును కొలుచుటకై నాతో మాటలాడువాడు వాని యొద్ద బంగారు కొల కర్ర ఉండెను [ప్రక 21:15].

iv. అతడు ప్రాకారమును కొలవగా అది మనుష్యుని కొలత చొప్పున నూట నలువది నాలుగు మూరలు. ఆ కొలత దేవదూత కొలతయే. [ప్రక 21:17].

v. పట్టణము ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను [ప్రక 21:18]

5. **పట్టణముయొక్క రాజవీది**

పట్టణపు రాజవీది శుద్ధ స్వర్ణమయమై స్వచ్ఛమైన స్పటికమును పోలియున్నది [ప్రక 21:21].

6. **పట్టణముయొక్క గుమ్మములు**

i. పట్టణమునకు తూర్పు వైపున మూడు గుమ్మములు, ఉత్తరపు వైపున మూడు గుమ్మములు, దక్షినపు వైపున మూడు గుమ్మములు, పశ్చిమవైపున మూడుగుమ్మములు ఉండెను [ప్రక 21:13],

ii. పండ్రెండు గుమ్మములు పండ్రెండు ముత్యములు. ఒక్కొక్క గుమ్మము ఒక్కొక్క ముత్యముతో కట్టబడి యున్నది. [ప్రక 21:21]

iii. అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రము వేయబడవు [ప్రక 21:25].

**7. <u>పట్టణముయొక్క కొలతలు</u>**

i. నూతన యెరుషలేము పట్టణము ఘనచదరము [చచ్చవుకమైనది]గలది. దాని పొడుగు దాని వెడల్పుతో సమానము దాని కొలత యేడువందల యేబది కోసులు. [ప్రక 21:16]

ii. అది మనుష్యుని కొలత చొప్పున నూట నలువది నాలుగు మూరలు. ఆ కొలత దేవదూత కొలతయే. [ప్రక 21:17].

**8. <u>పట్టణముయొక్క పునాదులు</u>**

i. పట్టణముయొక్క ప్రాకారము పండ్రెండు [12] పునాదులు గలది. ఆ పునాదుల పైన గొర్రెపిల్లయొక్క పండ్రెండు[12] అపొస్తలుల పండ్రెండు [12] పేర్లు కనబడుచున్నవి. [ప్రక 21:14].

ii. పట్టణముయొక్క ప్రాకారము పునాదులు అమూల్యమైన నానా విధ రత్నములతో అలంకరింపబడెను. మొదటి పునాది సూర్యకాంతపురాయి, రెండవది నీలము, మూడవది యమునారాయి,. నాలుగవది పచ్చ, అయిదవది వైడూర్యము, ఆరవది కెంపు, ఏడవది సువర్ణరత్నము, ఎనిమిదవది గోమేధికము, తొమ్మిదవది పుష్పరాగము, పదియవది సువర్ణల సునీయము, పదకొండవది పద్మరాగము, పండ్రెండవది సుగంధము. [ప్రక 21:19.20]

**9. <u>పట్టణముయొక్క జీవజలముల నది</u>**

i. మరియు, స్పటికమువలె మెరయునట్టి జీవజలముల నది దేవునియొక్కయు గొర్రెపిల్లయొక్కయు సింహాసనము నొద్దనుండి ఆ పట్టణపు రాజవీధి మధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. [ప్రక 22:1].

ii. ఆ నదియొక్క ఈవలను ఆవలను జీవవృక్షముండెను. అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును జీవవృక్షపు ఆకులు జనములను స్వస్థపరచుటకై ఉపయోగించుదురు. [ప్రక 22:2]

**10. <u>దేవునియొక్క సింహాసనము</u>**

దేవునియొక్కయు గొర్రెపిల్లయొక్కయు సింహాసనము దానిలో ఉండును, [ప్రక 22:3]

\- - - - - -

Standard - 11 పాఠము - 19

# నూతన యెరుషలేము [భాగము II]

**I. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. నిత్యములో ఎవరు క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె యగుదురు ?

    రక్షించబడి, ముంచడము బాప్తీస్మము తీసుకొని, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొంది, క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతకు ఎదిగినవారు మాత్రమే నిత్యములో క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె యగుదురు.

2. నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారు వేటియందు ఎడతెగక యుండవలెను ?

    అపొస్తులుల బోధయందును సహవాసమందును ఎడతెగక యుండవలెను.

[సిలబస్]

3. నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారు ఎవరెవరికి విధేయులు కావలెను ?

    దేవుని ఆత్మకును, దేవుని వాక్యమునకును, తమ ఆత్మలను కాయుచున్న దేవుని సేవకులకును విధేయులు కావలెను [రోమా 8:14; అపొ 20:32; హెబ్రీ 13:17].

4. క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెగా తమ్మును సిద్ధపరచుకొనువారికి అవసరమైనవి ఏవి ?

    [లేక]

    నూతన యెరుషలేమునకు ఎత్తయిన గొప్ప ప్రాకారము దేనిని చూపుచున్నది ?

    ప్రత్యేకపరచబడిన జీవితమును, ప్రార్ధనా జీవితము అవసరము [యెషయా 62:6].

    [సిలబస్]

5. నూతన యెరుషలేము "పరిశుద్ధ పట్టణము" అని ఎందుకు పిలువబడుచున్నది ?

    నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారు ఆత్మ, జీవము, శరీరము సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి యుండవలెను. అందువలననే ఇది పరిశుద్ధ పట్టణమని పిలువబడుచున్నది.

6. నూతన యెరుషలేములో "నిషిద్ధమైనదేదైనను,. . . . . . జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశించడు" దీనియొక్క భావమేమి ?

మనము సమస్త అపవిత్రతనుండి ప్రత్యేకింపబడినవారముగాను [II కొరింధీ 7:1] దేవునికొరకు ప్రతిష్టచేయబడిన వారముగాను యుండవలెననునది దీని భావము.

7. వేటికి విరోధముగా మనకు యుద్ధము ఉన్నది ? వాటిని జయించువారు దేనిని స్వతంత్రించుకొందురు ?

పాపము, రోగము, సాతాను, మరణము వీతికి మనకు యుద్ధము ఉన్నది. వీటన్నిటిని జయించువారు నూతన యెరుషలేములో దేవుని సింహాసనమును స్వతంత్రించుకొందురు [ప్రక 3:21].

8. క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె సంపూర్ణత పొందవలసిన స్వభావములు ఏవి ?

విశ్వాసము, ప్రేమ, పరిశుద్ధత, దేవుని చిత్తము చేయుట అను నాలుగు స్వభావములలోను పరిపూర్ణమైనదిగా యుండవలెను [యాకోబు 2:22; యోహాను 4:17,18; II కొరింధీ 7:1; కొలొస్స 4:12].

9. నూతన యెరుషలేము "చచ్చవుకమైనదని" ఎందుకు చెప్పబడియున్నది ?

క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె విశ్వాసము, ప్రేమ, పరిశుద్ధత, దేవుని చిత్తము చేయుట అను నాలుగు స్వభావములలోను పరిపూర్ణమైనదిగా యుండవలెను [యాకోబు 2:22; యోహాను 4:17,18; II కొరింధీ 7:1; కొలొస్స 4:12] అందుచేత, .నూతన యెరుషలేము "చచ్చవుకమైనదని" చెప్పబడియున్నది.

10. "కొనిపోబడుట" అనగా ఏమి ?

క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె ఆయన యొక్క రహస్య రాకడలో కొనిపోబడుచున్నది, ఇది, "కొనిపోబడుట" అని పిలువబడుచున్నది. [రొులబస్]

11. క్రీస్తుయొక్క సంఘము ఆయన రెండవ రాకడకొరకు ఏవిధముగా ఆకాంక్షతో కనిపెట్టుకొనియుండవలెను ?

ఒక పెండ్లికుమార్తె తన పెండ్లికుమారుని కొరకు ఆకాంక్షతో కనిపెట్టుకొనుయుండు విధముగా, క్రీస్తుయొక్క సంఘము దేవుని ప్రేమతో నింపబడి, తన పెండ్లికుమారుడైన ప్రభువైన యేసుయొక్క రహస్య రాకడ కొరకు ఆకాంక్షతో కనిపెట్టుకొనియుండవలెను.

## II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము :</u>

1. నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారు ఎందుకు అపొస్తలుల బోధయందును, సహవాసమందును ఎడతెగక యుండవలెను ?

పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందిన సంఘములన్నియు క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తెను సిద్ధపరచలేవు. ఎఫేసీయులకు 2:20 లో చెప్పబడిన విధముగా, మనము అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాదిమీద కట్టబడవలెను. ఈ ఉద్యోగులు సంఘము యొక్క సంపూర్ణతకొరకు అనుగ్రహింపబడిన క్రీస్తుయొక్క వరములుగాయున్నారు [ఎఫేసీ 4:11-13]. తమ్మును అపొస్తులని పిలుచుకొనుచున్న వారందరును అపొస్తలులు కారు. పిలువబడి, ఏర్పరచబడిన, ప్రతిష్టగల దేవుని సేవకులు మాత్రమే పునాది కాగలరు [లూకా 14:25; 26,33]. నూతన యెరుషలేముయొక్క పండ్రెండు పునాది రాళ్లమీద అపొస్తలుల పేర్లు వ్రాయబడి యున్నవి, కాబట్టి, నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారు అపొస్తలుల బోధయందును, సహవాసమందును ఎడతెగక యుండవలెను.

2. నూతన యెరుషలేమును స్వతంత్రించుకొను క్రీస్తుయొక్క పెండ్లకుమార్తెకు ఇవ్వబడిన అనేకమైన పేర్లు ఏవి ?

1. సంపూర్ణ పురుషుడు [ఎఫేసీ 4:11,12]
2. మగశిశువు [ప్రక 12:5]
3. గొర్రెపిల్లయొక్క భార్య [ప్రక 21:9]
4. దేవుని నివాసస్థలము [ఎఫేసీ 2:22]
5. పవిత్రురాలైన కన్యక [II కొరింథీ 11:2]
6. మహిమగల సంఘము [ఎఫే 5:25-27]
7. దేవుని వారసులు [రోమా 8:17]
8. విలువైన భూఫలము [యాకోబు 5:7]
9. దేవిని రాజ్యము [యోహాను 3:5]
10. పరిశుద్ధమైన దేవాలయము [ఎఫే 2:21]

**III. <u>వివరముగాను తేటగాను జవాబులు వ్రాయుము :</u>**

1. నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారికి ఉండవలసిన అర్హతలను వివరముగాను తేటగాను వ్రాయుము.

   1. రక్షించబడి, ముంచడము బాప్తీస్మము తీసుకొని, పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము పొంది, క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతకు ఎదిగినవారు మాత్రమే నిత్యములో క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె యగుదురు.
   2. పరిశుద్ధాత్మ బాప్తీమము పొందునప్పుడు, అనేకులమైన మనము క్రీస్తుయొక్క ఒక్క శరీరముయొక్కఅవయవములగుచున్నాము [I కొరిథీ 12:13]. అటుతరువాత మనము వ్యక్తిగతముగా మాత్రమేగాక, మొత్తముగాను సంపూర్ణపరచబడవలెను [ఎఫేసీ 4:15,16; 2:19-22].

3. పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందిన సంఘములన్నియు క్రీస్తుయొక్క పెండ్లి కుమార్తెను సిద్ధపరచలేవు. ఎఫేసీయులకు 2:20 లో చెప్పబడిన విధముగా, మనము అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాదిమీద కట్టబడవలెను. ఈ ఉద్యోగులు సంఘముయొక్క సంపూర్ణతకొరకు అనుగ్రహింపబడిన క్రీస్తుయొక్క వరములుగాయున్నారు [ఎఫేసీ 4:11-13]. తమ్మును అపొస్తులని పిలుచుకొను చున్న వారందరును అపొస్తలులు కారు. పిలువబడి, ఏర్పరచబడిన, ప్రతిష్టగల దేవుని సేవకులు మాత్రమే పునాది కాగలరు [లూకా 14:25; 26,33]. నూతన యెరుషలేముయొక్క పండ్రెండు పునాది రాళ్లమీద అపొస్తలుల పేర్లు వ్రాయబడి యున్నవి, కాబట్టి, నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారు అపొస్తలుల బోధయందును, సహవాసమందును ఎడతెగక యుండవలెను. వారు దేవుని ఆత్మకును, దేవుని వాక్యమునకును, తమ ఆత్మలను కాయుచున్న దేవుని సేవకులకును విధేయులు కావలెను [రోమా 8:14; అపొ 20:32; హెబ్రీ 13:17].

4. [చక్కగా అమర్చబడి] బాగుగా కట్టబడిన పట్టణమువలె యెరుషలేము కట్టబడి యున్నదని మనము చదువుచున్నాము [కీర్త 122:3]. ఇదియే ఎఫేసీయులకు 2:21,22 - లోను, 4:16 - లోను చెప్పబడియున్నది. మనము మూలరాయియైన యేసుమీదను, పునాదియైన అపొస్తలులు ప్రవక్తలమీదను కట్టబడినవారమై, చక్కగా అమర్చబడియున్నాము.

5. మరియు, క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెగా తమ్మును సిద్దపరచుకొనువారికి ప్రత్యేక పరచబడిన జీవితమును, ప్రార్ధనా జీవితము అవసరము. నూతన యెరుషలేము నకు ఎత్తయిన గొప్ప ప్రాకారము ఉన్నది. ఈ ఎత్తయిన గొప్ప ప్రాకారము మనము నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనవలెననినయెడల, మనకుండవలసిన ప్రత్యేకపరచబడిన జీవితమును ప్రార్ధనా జీవితమును చూపుచున్నది [యెష 62:6].

6. క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె సంపూర్ణముగా కృపచేతనే సిద్ధపరచబడు చున్నది. ప్రకటన 12:1 లో తన పాదముల క్రింద చంద్రుడు గల స్త్రీ, సంఘమును చూపుచున్నది. ఈ "సత్యకృపలో నిలకడగా ఉండుడి" అని I పేతురు 5:12 - లో చదువుచున్నట్లుగా చంద్రుడు కృపను చూపుచున్నాడు.

7. నూతన యెరుషలేమును స్వతంత్రించుకొనువారు ఆత్మ, జీవము, శరీరము సంపూర్ణముగా పరిశుద్ధపరచబడి యుండవలెను [I దెస్స 5:23]. అందువలననే ఇది పరిశుద్ధ పట్టణమని పిలువబడుటతో పాటు, "నిషిద్ధమైనదేదైనను,. . . . . . జరిగించువాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశించడు" [ప్రక 21:2,27]అనియు చెప్పబడియున్నది. మనము సమస్త అపవిత్రతనుండి ప్రత్యేకింపబడినవారము గాను, సమస్త కల్మషమునుండి పవిత్రపరచబడినవారముగాను [II కొరింథీ 7:1] దేవునికొరకు ప్రతిష్టచేయబడిన వారముగాను యుండవలెననునది దీనియొక్క భావము.

8. ప్రతిఫలములన్నియు జయించువారికే చెందినవని ప్రకకటన 2, 3 అధ్యాయ ములలో మనము చదువుచున్నాము. పాపము, రోగము, సాతాను, మరణము వీతికి మనకు యుద్ధము ఉన్నది. వీటన్నిటిని జయించువారు నూతన యెరుష లేములో దేవుని సింహాసనమును స్వతంత్రించుకొందురు [ప్రక 3:21]. జయించు సంఘము మాత్రమే క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె యగును [ప్రక 12:5].

9. సంఘము క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెగా మారుటకై క్రీస్తుయొక్క స్వభావ ములో సంపూర్ణత పొందియుండవలెను [ఎఫేసీ 4:11,12]. ఆమె విశ్వాసము, ప్రేమ, పరిశుద్ధత, దేవుని చిత్తము చేయుట అను నాలుగు స్వభావ ములలోను పరిపూర్ణ మైనదిగా యుండవలెను [యాకోబు 2:22; యోహాను 4:17,18; II కొరింథీ 7:1; కొలొస్స 4:12]. అందువలననే. నూతన యెరుషలేము "చచ్చవుకమైనదని" చెప్పబడియున్నది. క్రీస్తుయొక్క స్వభావమును ధరించుకొనుటకు, క్రీస్తుయొక్క పెండ్లికుమార్తెయు ఆయనవలే అనేకమైన శ్రమల మార్గములద్వారా వెళ్లి సంపూర్ణతను పొందవలెను [హెబ్రీ 2:10].

10 క్రీస్తుయొక్క పెండ్లికుమార్తె ఆయన యొక్క రహస్య రాకడలో కొనిపోబడుచున్నది, ఇది, "కొనిపోబడుట" [Rapture] అని పిలువబడుచున్నది. ఇందులో క్రీస్తునందుండి మరణించిన సంపూర్ణులైన పరిశుద్ధులు మొదట లేతురు. ఆయన రాకడకొరకు సిద్ధముగాయుండు, సజీవులై నిలిచియుండు పరిశుద్ధులు ఒక రెప్పపాటున రూపాంతరము పొంది, కొనిపోబడుదురు [I దెస్స 4:15-17; I కొరింథీ 15:51,52]. ప్రభువు తన కొరకు ఆకాంక్షతో కనిపెట్టుకొనియుండువారి కొరకు ప్రత్యక్షమగును. ఒక పెండ్లికుమార్తె తన పెండ్లికుమారుని కొరకు ఆకాంక్షతో

కనిపెట్టుకొనుయుండు విధముగా, క్రీస్తుయొక్క సంఘము దేవుని ప్రేమతో నింపబడి, తన పెండ్లికుమారు డైన ప్రభువైన యేసుయొక్క రహస్య రాకడ కొరకు ఆకాంక్షతో కనిపెట్టు
కొనియుండవలెను.

- - - - - -

Standard - 11 పాఠము - 20

## సీయోను

**I. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. పాత నిబంధనలో యెరుషలేము పట్టణముయొక్క ఒక భాగముగా ఉన్నది ఏది ? అది ఏ విధముగా పిలువబడెను ?

   పాత నిబంధనలో, "సీయోను" యెరుషలేము పట్టణముయొక్క ఒక భాగముగా ఉండెను. అది, "దావీదు పురము" అని పిలువబడెను [II సమూ 5:6,7].

2. సీయోను ఎవరియొక్క ప్రతిఫలము స్వాస్థ్యమునైయున్నది ?

   సీయోను అనునది, ప్రతిష్ఠింపబడినవారును సంపూర్ణులునునైన దేవుని సేవకులయొక్క ప్రతిఫలమును స్వాస్థ్యమునైయున్నది [ప్రక 14:1-5; 21:14; ఎఫేసీ 2:20].

3. పాత నిబంధనలో, దేవుడు అతిపరిశుద్ధస్థలములో ఎచ్చట నివాసము చేసెను ? ఆ స్థలము దేనికి ఛాయగా ఉన్నది ?

   దేవుడు అతిపరిశుద్ధస్థలములో శాసనములుగల మందసముమీదనుండు కరుణాపీఠముమీద గల రెండు కెరూబుల మధ్య నివాసము చేసెను [నిర్గమ 25:22]. కరుణాపీఠముమీద, రెండు కెరూబుల మధ్యనున్న ఈ స్థలము సీయోనుకు ఛాయగా ఉన్నది.

4. సీయోనులోనుండి బయలుదేరుచున్నవి ఏవి ?

   [i] సకల ఆశీర్వాదములును సీయోనులోనుండి బయలుదేరుచున్నవి [కీర్త 65:1].

   [ii] సీయోనులోనుండి ధర్మశాస్త్రము బయలువెళ్లుచున్నది [యెషయా 2:3; మీకా 4:2].

   [iii] న్యాయమును నీతియు సీయోనులోనుండి బయలుదేరుచున్నవి [యెషయా 33:5].

   [iv] సీయోనులోనుండి శక్తి బయలుదేరుచున్నది [యోవేలు 3:16; మీకా 4:13; కీర్త 110:2].

5. సీయోనును స్వతంత్రించుకొనువారియొక్క నొసళ్లయందుండు పేర్లు ఏవి ? వారు ఎవరికి ముందుగా క్రొత్త కీర్తన పాడుదురు ?

[i] సీయోనును స్వతంత్రించుకొనువారియొక్క నొసళ్లయందు తండ్రి నామమును కుమారుని నామమును [మూలభాష ననుసరించి] లిఖింపబడియుండును.

[ii] వీరు సింహాసనము ఎదుటను, నాలుగు జీవుల ఎదుటను, పెద్దల యెదుటను, మరి ఎవరును నేర్చుకొనజాలని ఒక క్రొత్త కీర్తన పాడుదురు.

**II. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. సీయోనును గురించి క్లుప్తముగా వ్రాయుము.

పాత నిబంధనలో, "సీయోను" యెరుషలేము పట్టణముయొక్క ఒక భాగముగా ఉండెను. అది, "దావీదు పురము" అని పిలువబడెను [II సమూ 5:6,7]. సీయోను అను పదము ఇశ్రాయేలీయుల సమాజమునకు కూడా ఉపయోగింపబడెను [యెషయా 1:8, 49:14]. క్రొత్త నిబంధన సీయోనును గురించి యెషయా 28:16 - లో మనము చదువు చున్నాము. ఇది, పరమ సీయోనును సూచించుచున్నది యనుటను I పేతురు 2:6 బయలుపరచుచున్నది. ప్రభువైన యేసుక్రీస్తు మృతులలోనుండి పునరుద్ధానుడై, ఆకాశ మండలములన్నిటికంటే మరి పైకి ఆరోహణమై, సీయోనులో మూలరాయి ఆయెను అని మనము చదువుచున్నాము [ఎఫేసీ 4:8-10; యెషయా 28:16; మత్త 21:42; ఎఫేసీ 2:20; I పేతురు 2:4-7]. సీయోను పరలోకమునందు ఉన్నతమైన స్థలము.

సీయోను అనునది, ప్రతిష్టింపబడినవారును సంపూర్ణులునునైన దేవుని సేవకులయొక్క ప్రతిఫలమును స్వాస్థ్యమునైయున్నది [ప్రక 14:1-5; 21:14; ఎఫేసీ 2:20].

2. ప్రకటన గ్రంథము 14:1-5 - లో గుర్తించబడిన వాటియొక్క ఆధారముతో సీయోనును స్వతంత్రించుకొనువారియొక్క అర్హతలు ఏవి ?

[i] సీయోనును స్వతంత్రించుకొనువారియొక్క నొసళ్లయందు తండ్రి నామమును కుమారుని నామమును [మూలభాష ననుసరించి] లిఖింపబడియుండును.

[ii] వీరు సింహాసనము ఎదుటను, నాలుగు జీవుల ఎదుటను, పెద్దల యెదుటను, మరి ఎవరును నేర్చుకొనజాలని ఒక క్రొత్త కీర్తన పాడుదురు.

[iii] వీరు భూలోకమునుండి కొనబడినవారు.

[iv] వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులుకానివారు.

[v] వీరు స్త్రీ సాంగత్యము ఎరుగనివారు [కన్యకలు].

[vi] వీరు గొర్రెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడించువారు.

[vii] వీరు మనుష్యులలోనుండి కొనబడినవారు.

[viii] వీరు దేవుని కొరకును, గొర్రెపిల్లకొరకును ప్రధమఫలమైనవారు.

[ix] వీరినోట ఏ అబద్ధమును [కపటము] కనబడలేదు.

[x] వీరు దేవుని సింహాసనము ఎదుట అనింద్యులు.

వీరి సంఖ్య 1,44,000. వీరు సీయోను పర్వతముమీద గొర్రెపిల్లతో పాటు నిలువబడుదురు.

**III. <u>వివరముగా జవాబులు వ్రాయుము</u> :**

1. సీయోనుయొక్క శ్రేష్టతలను వ్రాయుము.

[i] దేవుడు సీయోనులో నివసించుచున్నాడు [కీర్త 9:11; 132:13,14].

[ii] యెహోవా సీయోనును ఏర్పరచుకొనియున్నాడు. తనకు నివాస స్థలముగా దానిని కోరుకొనియున్నాడు [కీర్త 132:13].

[iii] సీయోను "పరిపూర్ణ సౌందర్యము" గలది. ఇక్కడనుండియే దేవుడు ప్రాకాశించుచున్నాడు [కీర్త 50:2]

[iv] దేవుడు సీయోనులోనుండి పరిపాలన చేయుచున్నాడు [కీర్త 146:10].

[v] సీయోను సమస్త సంతోషమునకు ఉత్పత్తి స్థానమైయున్నది [కీర్త 48:2].

[vi] స్తుతులన్నియు సీయోనులోయున్న దేవునియొద్దకు వెళ్లి చేరుచున్నవి. [కీర్త 65:1].

[vii] సకల ఆశీర్వాదములును సీయోనులోనుండి బయలుదేరుచున్నవి [కీర్త 65:1].

[viii] సీయోనులోనుండి ధర్మశాస్త్రము బయలువెళ్లుచున్నది [యెషయా 2:3; మీకా 4:2]. సీయోనులోనుండి బయలువెళ్లు ధర్మశాస్త్రము రెండు విధములుగా బయలుపడుచున్నది :-

[a] కీర్తనగా [జీవితము] [b] మహిమగా [వెలుగు]

[ix] న్యాయమును నీతియు సీయోనులోనుండి బయలుదేరుచున్నవి [యెషయా 33:5].

[x] సీయోనులోనుండి శక్తి బయలుదేరుచున్నది [యోవేలు 3:16; మీకా 4:13; కీర్త 110:2].

**IV. <u>వివరనుగాను తేటగాను జవాబులు వ్రాయుము</u> :**

1. సీయోనుయొక్క శ్రేష్టతను గురించియు, దానిని స్వతంత్రించుకొనివారియొక్క అర్హతలను గురించియు వ్రాయుము.

**<u>సీయోనుయొక్క శ్రేష్టత</u>**

.[i] దేవుడు సీయోనులో నివసించుచున్నాడు [కీర్త 9:11; 132:13,14].

[ii] యెహోవా సీయోనును ఏర్పరచుకొనియున్నాడు. తనకు నివాస స్థలముగా దానిని కోరుకొనియున్నాడు [కీర్త 132:13].

[iii] సీయోను "పరిపూర్ణ సౌందర్యము" గలది. ఇక్కడనుండియే దేవుడు ప్రాకాశించుచున్నాడు [కీర్త 50:2]

[iv] దేవుడు సీయోనులోనుండి పరిపాలన చేయుచున్నాడు [కీర్త 146:10].

[v] సీయోను సమస్త సంతోషమునకు ఉత్పత్తి స్థానమైయున్నది [కీర్త 48:2].

[vi] స్తుతులన్నియు సీయోనులోయున్న దేవునియొద్దకు వెళ్లి చేరుచున్నవి. [కీర్త 65:1].

[vii] సకల ఆశీర్వాదములును సీయోనులోనుండి బయలుదేరుచున్నవి [కీర్త 65:1].

[viii] సీయోనులోనుండి ధర్మశాస్త్రము బయలువెళ్లుచున్నది [యెషయా 2:3; మీకా 4:2]. సీయోనులోనుండి బయలువెళ్లు ధర్మశాస్త్రము రెండు విధములుగా బయలుపడుచున్నది :-

[a] కీర్తనగా [జీవితము] [b] మహిమగా [వెలుగు]

[ix] న్యాయమును నీతియు సీయోనులోనుండి బయలుదేరుచున్నవి [యెషయా 33:5].

[x] సీయోనులోనుండి శక్తి బయలుదేరుచున్నది [యోవేలు 3:16; మీకా 4:13; కీర్త 110:2].

**<u>సీయోనును స్వతంత్రించుకొనువారియొక్క అర్హతలు</u>**

[i] సీయోనును స్వతంత్రించుకొనువారియొక్క నొసళ్లయందు తండ్రి నామమును కుమారుని నామమును [మూలభాష ననుసరించి] లిఖింపబడియుండును.

[ii] వీరు సింహాసనము ఎదుటను, నాలుగు జీవుల ఎదుటను, పెద్దల యెదుటను, మరి ఎవరును నేర్చుకొనజాలని ఒక క్రొత్త కీర్తన పాడుదురు.

[iii] వీరు భూలోకమునుండి కొనబడినవారు.

[iv] వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులుకానివారు.

[v] వీరు స్త్రీ సాంగత్యము ఎరుగనివారు [కన్యకలు].

[vi] వీరు గొర్రెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల  ఆయనను వెంబడించువారు.

[vii] వీరు మనుష్యులలోనుండి కొనబడినవారు.

[viii] వీరు దేవుని కొరకును, గొర్రెపిల్లకొరకును ప్రధమఫలమైనవారు.

[ix] వీరినోట ఏ అబద్ధమును [కపటము] కనబడలేదు.

[x] వీరు దేవుని సింహాసనము ఎదుట అనింద్యులు.

వీరి సంఖ్య 1,44,000. వీరు సీయోను పర్వతముమీద గొర్రెపిల్లతో పాటు నిలువబడుదురు.

- - - - - -